

కన్నా శంకర్రావు

2లో..

APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | గురువారం | 20 నవంబర్ 2025 | సంపుటి : 17 | సంచిక : 79 | పేజీలు : 12 | వెల : 5/-



## హిందూ మహిళలు మేల్కోవాలి

- ఆస్తులుంటే వీలునామా రాయండి
- సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

దేశంలో హిందూ మహిళల ఆస్తులపై గత కొన్నేళ్లుగా వివాదాలు చోటుచేసుకుంటున్న వేళ సుప్రీంకోర్టు కీలక సూచన చేసింది. హిందూ మహిళ ఆస్తి కోసం పుట్టింటివారు, అత్తింటి వారు కోర్టు మెట్లు ఎక్కుతున్న ఘటనలు అనేకం జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు తాజాగా కీలక వ్యాఖ్యలు చేసింది. మహిళలు తమ మరణానంతరం ఆస్తిపై వివాదం లేకుండా ఉండాలంటే.. వారు బతికి ఉండగానే ఆస్తి ఎవరికి చెందాలనే విషయంలో స్పష్టంగా వీలునామా రాయాలని సూచించింది. మహిళకు పిల్లలు లేకపోతే ప్రస్తుత హిందూ వారసత్వ చట్టం ప్రకారం ఆమె ఆస్తి మొదటగా భర్త కుటుంబానికి వెళ్లే అవకాశం ఉంటుందని కోర్టు గుర్తుచేసింది. కానీ చాలా సందర్భాల్లో ఆస్తి విషయమై మహిళ పుట్టింటి వాళ్లకు, అత్తింటి వారికి మధ్య వివాదాలు చెలరేగుతున్నాయని పేర్కొంది. వివాహానంతరం మహిళ గోత్రం మారుతుందన్న సంప్రదాయ అంశాన్ని కూడా కోర్టు ప్రస్తావిస్తూ..

మిగతా 2వ పేజీలో..



## జూబ్లీహిల్స్‌లో దొంగ ఓట్లతో గెలుపు

- ఎలా గెలిచారో రేవంత్‌కు తెలియదా
- బీఆర్ఎస్‌కు భయపడి అజారుద్దీన్‌కు మంత్రి పదవి
- జూబ్లీహిల్స్ నాయకులతో వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**హైదరాబాద్- నీలగిరివార్త :**

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎలా గెలిచిందో రేవంత్‌రెడ్డి అంతరాత్మకు తెలుసునని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. కర్నాటక నుంచి మనుషులను తీసుకువచ్చి దొంగ ఓట్లు వేయించారన్నారు. షేక్‌పేట, ఎర్రగడ్డలో రిగ్గింగ్‌కు పాల్పడ్డారన్నారు. రాయించి, వేయించుకున్న ఓట్లతో జూబ్లీహిల్స్‌లో గెలిచారన్నారు. తెలంగాణ భవన్‌లో బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, ఇన్‌చార్జీలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రులు హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు, మాగంటి సునీత హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, కార్యకర్తల కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలకు సంబంధించి చర్చించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మాగంటి సునీతకు బీఆర్ఎస్ అండగా నిలిచిందన్నారు. సునీతాగోపీనాథ్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యుల్లా పని

మిగతా 2వ పేజీలో..

# ఇందిరాగాంధీ ఓ రోల్‌మోడల్



## ఆమె స్ఫూర్తితో ముందుకు సాగుతున్నాం

- ఇందిరకు ఘనంగా నివాళి అర్పించిన సిఎం రేవంత్ రెడ్డి
- జయంతి వేడుకల సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ

**హైదరాబాద్- నీలగిరివార్త :**

పరిపాలనలో ఇందిరా గాంధీ ఒక రోల్ మోడల్ అని సిఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. బలహీన వర్గాలకు ఇందిరమ్మ పాలన సువర్ణ అధ్యాయమని సీఎం రేవంత్ చెప్పారు. భూ సంస్కరణలతో పేదలకు భూ పంపిణీ చేశారని గుర్తు చేశారు. పాకిస్తాన్‌ను విడగొట్టి బంగ్లాదేశ్‌ను ఏర్పాటు చేశారని, ప్రపంచ దేశాల బెదిరింపులకు ఇందిరమ్మ భయపడలేదని సీఎం రేవంత్ తెలిపారు. మాజీ ప్రధాని, దివంగత ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా.. నెక్లెస్ రోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరా గాంధీ స్ఫూర్తితో రాష్ట్రంలో ప్రజా పాలన చేస్తున్నామని, మహిళలకు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం ఇస్తున్నామని సీఎం చెప్పారు. వెయ్యి ఆర్టీసీ బస్సులకు మహిళలను ఓనర్లను చేశామని గుర్తుచేశారు. ఇందిరాగాంధీ పాలన దేశానికి దిక్సూచి అని సీఎం రేవంత్ కొనియాడారు. వైఎస్ఆర్ హయంలో 25 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టించారని, డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని చెప్పి బీఆర్ఎస్ మోసం చేసిందని సీఎం విమర్శించారు. రాష్ట్రంలో 4 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నామని, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మహిళలను భాగస్వాములను చేస్తున్నామని చెప్పారు. 65 లక్షల చీరలను గ్రామీణ ప్రాంతాల ప్రజలకు పంపిణీ చేస్తామని, డిసెంబర్ 9 వరకూ ఇంటింటికీ చీరల పంపిణీ కొనసాగిస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కోటి మంది మహిళలకు కోటి

మిగతా 2వ పేజీలో..





## అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు

- ఆయన భౌతికంగా లేకున్నా మనతోనే ఉన్నారు
- ఆయన అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచాయి
- సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో ప్రధాని మోడీ

**పుట్టపర్తి- నీలగిరివార్త :**

సత్యసాయి జయంత్యుత్సవాల్లో పాల్గొనడం తన అదృష్టమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పుట్టపర్తిలో నిర్వహించిన సత్యసాయి శత జయంత్యుత్సవాలకు ఆయన హాజరై మాట్లాడారు. విశ్వప్రేమకు ప్రతిరూపంగా సత్యసాయి జీవించారు. భౌతికంగా బాబా లేకున్నా... ఆయన ప్రేమ మనతోనే ఉంది. సత్యసాయి బోధనల ప్రభావం దేశమంతా కనిపిస్తోంది. కోట్ల మంది ఆయన భక్తులు మానవ సేవ చేస్తున్నారు. సత్యసాయి ప్రేమ సూత్రాలు ఎందరినో ఆలోచింపజేశాయన్నారు. బాబా బోధనలు లక్షల మందికి

మిగతా 2వ పేజీలో..

## పంచాయితీ ఎన్నికలపై కసరత్తు

- నేటినుంచి 23 వరకు ఓటర్ల జాబితా సవరణలు
- ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఆదేశాలు జారీ



**హైదరాబాద్- నీలగిరివార్త :**

తెలంగాణలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఇటీవల కేబినేట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు ప్రారంభించింది. డిసెబర్‌లో ఎన్నికల నిర్వహణ ఉంటుందని ప్రభుత్వం వెల్లడించింది. ఈ క్రమంలో కసరత్తు మొదలంయ్యింది. ఇందులో భాగంగా పంచాయతీల్లో ఓటరు జాబితా మరోసారి సవరణకు ఎస్ఈసీ షెడ్యూలు ప్రకటించింది. రాష్ట్రంలో డిసెంబరు రెండో

మిగతా 2వ పేజీలో..





## సింగరేణి భవన్ వద్ద కవిత ఆందోళన

**అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**హైదరాబాద్- నీలగిరివార్త :**

నాంపల్లిలోని సింగరేణి భవన్ వద్ద ఆందోళనకు దిగిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాల్ని పునరుద్ధరించాలని కోరుతూ తెలంగాణ జాగృతి, హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో సింగరేణి భవన్ ముట్టడికి యత్నించారు. సింగరేణి సమస్యలను

మిగతా 2వ పేజీలో..

## హిడ్మాను పట్టుకుని కాల్చారు

- మావోలు పోలీసుల ముందు లొంగిపోవాలి
- మాజీ మావోయిస్ట్ జంపన్న కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్- నీలగిరివార్త :**

పోలీస్ ఎన్‌కౌంటర్లో నిన్న మృతి చెందిన మావోయిస్ట్ నేత హిడ్మాను పోలీసులు పట్టుకొని చంపేశారని మావోయిస్టు మాజీ కేంద్ర కమిటీ సభ్యుడు జంపన్న ఆరోపించారు. ఈ అంశంపై జంపన్న మాటాడుతూ.. ఎన్‌కౌంటర్ తీరు పూర్తిగా పట్టుకుని కాల్చినట్లుగానే ఉందన్నారు. తాజా పరిణామాల నేపథ్యంలో మావోయిస్టులు అడవుల్లో ఉండి ప్రాణాలు కోల్పోకండని జంపన్న మావోలకు హితవు పలికారు. 'పోలీసులు ముందు లొంగిపోవడం అవమానకరం

మిగతా 2వ పేజీలో..

### మారేడిమిల్లిలో మరో భారీ ఎన్‌కౌంటర్

- ఏడుగురు మావోయిస్టు కీలక నేతలు హతం
- టెక్ శంకర్,నంబాల ఉన్నట్లు సమాచారం

**విశాఖపట్టణం - నీలగిరివార్త :**

మారేడిమిల్లిలో బుధవారం జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టు కీలక నేతలు హతమయ్యారు. వీరంతా

మిగతా 2వ పేజీలో..



## వైసీపీ హయాంలో ఆర్థిక విధ్వంసం

- గాడిన పెట్టి ముందుకెళ్తున్నాం
- సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లతో సాగుతున్నాం
- రైతులు సేంద్రియ వ్యవసాయంతో సాగాలి
- పంటలను విదేశాలకు ఎగుమతి చేసే దశ రావాలి
- అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

**కడప- నీలగిరివార్త :**

వైసీపీ హయాంలో ఆర్థిక విధ్వసం జరిగిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరో మారు పునరుద్ఘాటించారు. తాము

మిగతా 2వ పేజీలో..

## వచ్చే దసరా నాటికి ఉప్పల్ కారిడార్

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి**



**హైదరాబాద్- నీలగిరివార్త :**

ఉప్పల్ - నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులు 2026 దసరా నాటికి కచ్చితంగా పూర్తిచేస్తామని రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. అందుకు అనుగుణంగా ఆర్అండ్‌బీ, నిర్మాణ సంస్థను మంత్రి ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న గతుకుల రోడ్డు మార్గంలో వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఇటీవల అధికారులతో సమీక్ష నిర్వహించి మంత్రి.. వెంటనే బీటీ రోడ్డు పనులు చేపట్టాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు ఉప్పల్ - వరంగల్ మార్గంలో అధికారులు ఇప్పటికే బీటీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఉప్పల్ - వరంగల్ మార్గంలో ప్రయాణించే వారికి, మేడారం వెళ్లే భక్తులకు ఇబ్బందులు

మిగతా 2వ పేజీలో..



## ఐ బొమ్మ రవికి పోలీస్ కస్టడీ

**ఐదురోజుల కస్టడీకి కోర్టు అనుమతి**

**హైదరాబాద్ - నీలగిరివార్త :**

పైరసీ సైట్ 'ఐబొమ్మ' నిర్వాహకుడు ఇమంది రవి అరెస్టైన తరవాత పోలీసులు కస్టడీ కోరారు. ఈ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రధాన నిందితుడు రవి

మిగతా 2వ పేజీలో..

## పార్టీలో ఉంటూనే సొంతవారిపై పోస్టులు

- ఇలాంటి వారిని ఉపేక్షించేది లేదు
- కార్యకర్తలకు బిజెపి చీఫ్ రామ్ హెచ్చరిక



**హైదరాబాద్- నీలగిరివార్త :**

పార్టీ కార్యకర్తలకు తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు వార్నింగ్ ఇచ్చారు. పార్టీ కార్యకర్తలు ఎవరైనా సరే ఇష్టమొచ్చినట్లు కామెంట్ చేస్తే సస్పెండ్ చేస్తాం అని హెచ్చరించారు. టైమ్ కూడా ఇవ్వం అని, అవసరం అయితే జైలుకు పంపిస్తాం అని కార్యకర్తలతో అన్నారు. కొందరు తాము బీజేపీ అంటూనే.. బీజేపీ నేతల మీదనే పోస్టింగ్‌లు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యక్తిత్వంను అస్సలు చంపుకోవద్దని సోషల్ మీడియా, యూట్యూబ్ వారికి రామచందర్ రావు విజ్ఞప్తి చేశారు. బీజేపీ సోషల్ మీడియా, లీగల్ సెల్ సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడారు. 'పార్టీ కార్యకర్తలు ఎవరైనా ఇష్టమొచ్చినట్లు కామెంట్ చేస్తే సస్పెండ్ చేస్తాం, టైమ్ కూడా ఇవ్వం. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఫేక్ అకౌంట్స్ ద్వారా బీజేపీపై పోస్టులు పెడుతున్నాయి. పార్టీ నేతలు ఒక మంత్రి దగ్గరకు వెళితే.. పిర్యాదు చేసేందుకు వెళ్లారని రాశారు. ఆ పేపర్ మీద రూ.5 కోట్ల పరువు నష్టం దావా వేశాం. మేము బీజేపీ అంటూనే.. బీజేపీ నేతల మీదనే పోస్టింగ్‌లు పెడుతున్నారు. కేసులు పెట్టి జైలుకు పంపిస్తాం. ఇప్పటికే కేసులు పెట్టాం. పార్టీ మీద ఎవరు పోస్టులు చేసినా కౌంటర్ ఇవ్వండి. బీజేపీ చిల్లర రాజకీయాలకు భయపడదు. దమ్ముంటే ముందుకు వచ్చి మాట్లాడండి' అని రామచందర్ రావు అన్నారు. 'డబ్బులిస్తే ఏది

మిగతా 2వ పేజీలో..

నీలగిరి వార్త

గురువారం
20- 11- 2025

# పిఎం కిసాన్ నిధులు విడుదల



**చెన్నై:** రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం- కిసాన్ నిధులు విడుదలయ్యాయి. ఈ పథకం కింద 21వ విడత నిధులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తమిళనాడులోని కోయంబత్తూరులో నిర్వహించిన ఓ కార్యక్రమంలో విడుదల చేశారు. దేశవ్యాప్తంగా తొమ్మిది కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.18వేల కోట్లకు పైగా నిధులు జమకానున్నాయి. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం 2019 ఫిబ్రవరి 24న ప్రారంభమైంది. పీఎం కిసాన్ పథకం కింద దేశవ్యాప్తంగా కోట్లాది రైతు కుటుంబాలకు లబ్ది చేకూరుతోంది. ఇప్పటి వరకు 20 విడతల్లో రూ.3.70 లక్షల కోట్లకు పైగా నేరుగా వారి ఖాతాల్లో జమ చేశారు. భూమి వివరాలు ఖఓ-ఐఎ÷ూంఔ పోర్టల్‌లో నమోదై ఉండి, బ్యాంకు ఖాతా ఆధార్‌తో లింక్ అయి ఉన్న రైతులకు పథకం ప్రయోజనాలు అందుతున్నాయి.

# పార్టీలో ఉంటూనే సొంతవారిపై పోస్టులు

మొదటిపేజీ తరువాయి..

పడితే అది రాస్తున్నారు, మాట్లాడుతున్నారు. ఎవరిని ఉపేక్షించేది లేదు. యూట్యూబ్‌లో మాట్లాడుతున్నారు. ఒకరు దుబాయ్, మరొకరు అమెరికాలో ఉండి తిడుతున్నారు. మీరు ఇండియాకు రండి మీ సంగతి చెబుతాం. పార్టీ కార్యకర్తలను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారు. పార్టీ నేతలు ఎవరిని ప్రోత్సహించినా, వాటిని ఫార్వర్డ్ చేసినా సిరియస్ యాక్షన్ ఉంటుంది. నా మీద కూడా ఫేక్ వార్తలు వస్తాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలకు వార్నింగ్ ఇస్తున్నా, మా మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేయకండి. సోషల్ మీడియా, యూట్యూబ్ వారికి విజ్ఞప్తి చేస్తున్నాం.. మీ వ్యక్తిత్వంను చంపుకోవద్దని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు కోరారు.

# వైసీపీ హయాంలో ఆర్థిక విధ్వంసం

మొదటిపేజీ తరువాయి..

తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితులు చక్కదిద్దుతున్నామని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేస్తున్నామని, సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందని చంద్రబాబు చెప్పారు. సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో ముందుకు తీసుకుని వెళుతున్నామని అన్నారు. కడప జిల్లాలో అన్నదాత సుఖీభవ నిధుల విడుదల కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. తాను కూడా రైతు బిడ్డనే అని చెప్పిన చంద్రబాబు, తనకు రైతుల సమస్యలు బాగా తెలుసని చెప్పారు. రైతులను ఆదుకునేందుకు రాష్ట్రంలో అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు. కడపజిల్లా పెండ్లిమర్రిలో ఈ సాయంత్రం నిర్వహించిన రచ్చబండ లో పాల్గొన్న సీఎం చంద్రబాబు.. పీఎం కిసాన్ – అన్నదాత సుఖీభవ నిధులు రైతులకు విడుదల చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు పలు అంశాలు వెల్లడించారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ హామీలు ఇచ్చి అమలు చేశామని చంద్రబాబు అన్నారు. సూపర్‌సిక్స్ సాధ్యమేనా అని ప్రశ్నించారు.. సూపర్‌సిక్స్ హామీలను సూపర్‌హిట్ చేశాం అన్నారు. రెండో విడత పీఎం కిసాన్ – అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేశాం అన్నారు. రాష్ట్రంలో 47 లక్షల మంది రైతులకు రూ.3,200 కోట్లు జమ చేసినట్లు వెల్లడించారు. ఒక్కో రైతు ఖాతాలో రూ.7 వేలు చొప్పున జమ చేశామని అన్నారు. 2024 జనవరి 19న 'రా కదిలి రా' కార్యక్రమం కోసం కమలాపురం వచ్చాను.. నాడు ఏ ఉత్సాహంతో ఉన్నారో.. ఇప్పుడూ అదే ఉత్సాహంతో ఉన్నారు.కడపలో నిర్వహించిన మహానాడును విజయవంతం చేశారు.మహానాడు ద్వారా కడప గడ్డపై టీడీపీ సత్తా ఏంటో నిరూపించారు.

# ఐ బొమ్మ రవికి పోలీస్ కస్టడీ

మొదటిపేజీ తరువాయి..

కస్టడీకి అనుమతిస్తూ హైదరాబాద్ నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఐదు రోజుల కస్టడీకి అనుమతిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. రేపటి నుంచి ఐబొమ్మ రవిని కస్టడీలోకి తీసుకుని పోలీసులు ప్రశ్నించనున్నారు. పైరసీ మాఫియాకు సంబంధించిన వివరాలు రాబట్టే పనిలో పోలీసులు ఉన్నారు.వారం రోజుల పాటు ఇమంది రవిని కస్టడీకి ఇవ్వాలని నాంపల్లి కోర్టులో సైబర్ క్రైమ్ పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. ఇరు పక్షాల వాదనలు విన్న జడ్జి.. రవిని ఐదు రోజుల పాటు పోలీసు కస్టడీకి అనుమతించారు. కస్టడీ విచారణలో మరిన్ని కీలక అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ కేసుపై ఈడీ దృష్టి సారించింది.

# కస్బా శంకర్రావు

## పటాన్‌చెరువు ప్రత్యక్ష రాజకీయాల్లోకి సీనియర్ జర్నలిస్టు



- నియోజకవర్గ ప్రజలకు సుపరిచితుడిగా శంకర్రావు
- ప్రజలతో సత్సంబంధాలు, స్నేహభావం కల్గిన వ్యక్తి
- మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తున్నామన్న కొత్తకాపు రమాసంజీవరెడ్డి
- ఆనందంగా ఆహ్వానిస్తున్నామన్న అడ్వకేట్స్ కిషన్, వేణుమాధవ్

**(ప్రత్యేకప్రతినిధి - నీలగిరివార్త)**

పటాన్ చెరువు నియోజకవర్గ పారిశ్రామిక ప్రాంత ప్రజానీకానికి సీనియర్ జర్నలిస్టుగా సుపరిచితుడు, మియాపూర్ నుంచి పటాన్ చెరువు మెట్రో రైలు సాధించిన అంశంలో క్రియాశీలక పాత్ర పోషించిన మెట్రో సాధన సమితి కన్వీనర్, 300 కోట్ల సీఎస్ఆర్ నిధుల ప్రజల నూతన దవాఖానకు డాక్టర్ కిషన్ రావు పేరు పెట్టాలని ప్రభుత్వ పెద్దలకు, సీఎం రేవంత్ రెడ్డికి విన్నపాలు ఇస్తూ, వ్యాసాలు రాస్తూ ప్రజలలో గుర్తింపు ఉన్న జర్నలిస్టు, మేధావుల ఫోరం కన్వీనర్ కస్బాశంకర్రావు ప్రత్యక్ష రాజకీయాలలోకి వస్తున్నట్లు తెలుస్తోంది. పటాన చెరువు నియోజకవర్గ ప్రజల అవసరాలపై, స్థానిక సమస్యల పై సంపూర్తి అవగాహన ఉన్న సీనియర్ జర్నలిస్ట్ కస్బా శంకర్రావు ప్రత్యక్ష రాజకీయాలలోకి ప్రవేశిస్తున్నందుకు మనసు పూర్తిగా స్వాగతిస్తున్నామని హైకోర్టు న్యాయవాదులు, మేధావుల ఫోరం సభ్యులు కిషన్ మామిళ్ళ, వేణుమాధవ్ లు అభిప్రాయపడ్డారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఏ పట్టభద్రుడైన విద్యావేత్త కస్బా అని ఓయూ ఆర్ట్స్ కాలేజీలో ఇద్దరం సహచరమిత్రులమని కిషన్ మామిళ్ల అన్నారు. విద్యార్థి దశ నుండే ప్రజా సమస్యలపై పోరాడే తత్వం ఉన్న వ్యక్తి కస్బా అని అన్నారు.పటాన్ చెరువు పారిశ్రామిక ప్రాంతంలో విద్యాధికుడు అయిన కస్బా ప్రత్యక్ష రాజకీయాలలోకి వచ్చి ప్రజా సేవలో భాగం పంచుకోవడానికి వస్తున్న కస్బాశంకర్రావును ప్రజలు స్వాగతించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని హైకోర్టు న్యాయవాదులు కిషన్ మామిళ్ల, వేణుమాధవ్ లు అన్నారు. సీనియర్ జర్నలిస్ట్ కస్బా శంకర్రావు ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తున్న విశయం తమతో చర్చించినట్లు ఆయన రాజకీయాల్లోకి రావడంవల్ల పటాన్ చెరువు నియోజకవర్గ రాజకీయ ముఖచిత్రమే మారిపోనున్నదని తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగ సంఘాల ఉపాధ్యక్షుడు గుండం మోహన్ రెడ్డి అన్నారు. సీనియర్ జర్నలిస్టు ప్రజాసమస్యలపై వెంటనే స్పందించే స్వభావంగల ఎంఎ పట్టభద్రుడు తాజా రాజకీయ నేపథ్యంలో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తున్నందుకు సంతోషాన్ని వ్యక్తం చేసిన తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్రఉపాధ్యక్షుడు,సుదీర్ఘకాలం శాంతినగర్, శ్రీనగర్ కాలనీల సొసైటీ అధ్యక్షుడిగా ఉండి, జంట కాలనీల అభివృద్ధికి కృషి చేసిన మాజీ జిల్లా ఫైర్ అధికారి బాసిరెడ్డి నరసింహారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రజలందరితో సత్సంబంధాలు కలిగి ఉండి, స్నేహభావంతో మెదిలే సౌమ్యుడు, ఎంతటి వారినైనా







సూటిగా ప్రశ్నించే తత్వం ఉన్న జర్నలిస్టు కస్బా శంకర్రావు ప్రత్యక్ష రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్నందుకు మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నామని విమర్శక మేధావి ఉప్పరి రవి అన్నారు. శంకర్రావు రాజకీయాల్లోకి వచ్చి తాజాగా జరగబోయే ఎన్నికల్లో పాల్గొని, ఎన్నికలలో చక్రం తిప్పే సత్తా ఉన్న జర్నలిస్టు, ఉస్మానియా యూనివర్సిటీ లో నా సహచరుడు కస్బా రావడాన్ని తమ సంఘం మనస్ఫూర్తిగా స్వాగతం పలుకుతున్నదని ముత్తంగి ఎంకామ్ పట్టభద్రుడు గద్ద యాదయ్య అన్నారు.ఎంతోకాలంగా జర్నలిస్టుగా ఉంటూ, మియాపూర్ నుంచి పటాన్ చెరువు వరకు మెట్రో రైలు పొడిగించాలని చేసిన పోరాటంలో తన వంతు పాత్ర నిర్వహించిన కస్బా, ప్రజా సమస్యల పై స్పందిస్తూ ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి, అధికారుల దృష్టికి వ్యాసాలు రాస్తూ ప్రజలలో గుర్తింపు ఉన్న మిత్రుడు కస్బా శంకర్రావు రాజకీయాలలోకి వచ్చి ప్రజాసేవ చేయాలని అనుకోవడం హర్షించదగ్గ పరిణామం అని మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షుడు పట్లోళ్ల హనుమంత్ రెడ్డి అన్నారు. ఎప్పటికప్పుడు తాజా రాజకీయ పరిస్థితులను అంచనా వేస్తూ, కార్మికుల సమస్యలపై అవగాహన ఉండి, స్థానిక సమస్యలపై పట్టు ఉన్న పాత్రికేయుడు, పట్టభద్రుడు ప్రస్తుత రాజకీయ పరిస్థితుల దృష్ట్యా ప్రత్యక్షరాజకీయాల్లో భాగస్వామ్యం కావడానికి వస్తున్న కస్బాశంకర్రావు ను మనస్ఫూర్తిగా ఆశీర్వదించి, ఆహ్వానిస్తున్నామని గురు స్వామి, మాజీ ఎంపీపీ,అనార్తుల స్నేహహస్తం కొత్తకాపు రమాసంజీవరెడ్డి అన్నారు. ప్రత్యక్ష రాజకీయాల్లోకి కస్బా శంకర్రావు రావాలని, ప్రాంత ప్రజల సమస్యలపై పట్టున్న జర్నలిస్టు కస్బా తమ సహచర కావడం అదృష్టంగా భావిస్తున్నానని, పటాన్ చెరువు వరకు మెట్రో రైలు సాధనలో సుదీర్ఘకాలం పోరాటం చేసిన మిత్రుడని, పారిశ్రామిక ప్రాంతాలలోని రసాయన పరిశ్రమలు వెదజల్లే కాలుష్యంపై పాత్రికేయుడు గా ఉంటూ, పోరాటం చేసిన వ్యక్తి కస్బా అని స్థానికులతో మంచి సత్సంబంధాలు కలిగి ఉన్న, ముక్కు సూటి వ్యక్తి కస్బా శంకర్రావు అని సీనియర్ జర్నలిస్ట్ లక్ష్మీనారాయణ అన్నారు. శాసన సభ్యత్వాలకు అర్హత వేటును ఎదుర్కొంటున్న పది మంది శాసనసభ్యులలో పటాన్ చెరువు శాసనసభ్యుడు గూడెం మహిపాల్ రెడ్డి ఉండడం, సుప్రీంకోర్టు ధర్మాసనం తెలంగాణ స్పీకర్ ను నూతన సంవత్సరాల వేడుకలు ఇంట్లో చేసుకుంటారా? లేదు జైల్లోనా? అనే అర్థం వచ్చేటట్టు సుప్రీంకోర్టు ధర్మాసనం తెలంగాణ స్పీకర్ గడ్డంప్రసాద్ ను మందలించడంపై పటాన్ చెరువు నియోజకవర్గప్రజల్లో చర్చనీయాంశం ఐన సందర్భం నేపథ్యంలో ప్రత్యక్ష రాజకీయాల్లో సీనియర్ జర్నలిస్టు కస్బాశంకర్రావు రాజకీయ ఆరంగేట్రం చేయడం పై నాయకులు పటాన్ చెరువు నియోజకవర్గ ప్రజలు చర్చించుకొంటున్నట్లు తెలుస్తోంది.

# ఇందిరాగాంధీ ఓ రోల్‌మోడల్

మొదటిపేజీ తరువాయి..

చీరలు పంపిణీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మార్చి ఫస్ట్ నుంచి 8 వరకూ రెండో విడతలో చీరల పంపిణీ ఉంటుందని, రెండో విడతలో 35 లక్షల చీరలను పట్టణాల్లో పంపిణీ చేస్తామని సీఎం రేవంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ చీరల పంపిణీని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. పలువురు మహిళలకు చీరలను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, కొండా సురేఖ, సీతక్క పాల్గొన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయనున్నారు. నేటి నుంచి తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం డిసెంబరు 9 నాటికి గ్రామీణ ప్రాంతాల్లో చీరల పంపిణీ ప్రక్రియను పూర్తి చేయనున్నారు. రెండో దశలో మార్చి 1 నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో అందజేయనున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా చీరల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పంపిణీని మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించాలని చెప్పారు. ఇందుకు నియోజకవర్గానికో ప్రత్యేక అధికారిని నియమించనున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. మహిళలకు చీరలు పంపిణీ చేసి.. వారి వివరాలు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా భవిష్యత్తులో సంక్షేమ పథకాలు వర్తిస్తాయని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల మంది మహిళలకు, మున్సిపాలిటీల్లో 35 లక్షల మంది మహిళలకు చీరల పంపిణీ చేస్తామని వివరించారు.

# జూబ్లీహిల్స్‌లో దొంగ ఓట్లతో గెలుపు

మొదటిపేజీ తరువాయి..




చేశారన్నారు. వచ్చే కార్పొరేటర్ ఎన్నికల్లో కార్యకర్తల గెలుపు కోసం కాలికి బలపం కట్టుకొని తిరుగుతామన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడ్డాయని ఆరోపించారు.విషాదంలో ఉన్న హరీశ్‌రావు అంకితభావంతో పని చేశారని, స్థానిక ఎన్నికలే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గెలుపు కోసం అందరి కృషి చేద్దామన్నారు. ఎవరికీ ఎలాంటి ఇబ్బంది ఉన్నా పూర్తి అండగా ఉంటామన్నారు. ఎవరికి సమస్య వచ్చినా తెలంగాణ భవన్‌కు రావొచ్చునన్నారు. డిసెంబర్ లోగా సర్పంచ్, జిల్లా పరిషత్ ఎన్నికలు పూర్తయ్యే అవకాశం ఉందని, స్థానిక ఎన్నికలు పూర్తి కాగానే బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు చేపడుతామన్నారు. బూత్‌ల వారీగా పటిష్టంగా పార్టీ కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. జూబ్లీహిల్స్‌లో 407 బూతుల్లో ఒక్కో బూత్‌కు 10 మంది చొప్పున పార్టీని పటిష్టం చేసు కోవాలన్నారు. ఎక్కడ పోగొట్టుకున్నామో అక్కడే వెతుక్కోవాలని.. ప్రజా సమస్యలపై పోరాటం ఇప్పటి నుంచే మొదలు పెట్టాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. జీహెచ్ఎంసీ ఎన్నికలకు ఇప్పటి నుంచే గ్రౌండ్ వర్క్ చేయాలన్నారు. హరీశ్‌రావు మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో అధికార పార్టీకి అనుకూలంగా ఉంటుందన్నారు.

# మారేడిమిల్లిలో మరో భారీ ఎన్‌కౌంటర్

మొదటిపేజీ తరువాయి..

హిడ్మా ఎన్‌కౌంటర్‌లో తప్పించుకున్న వారేనని పోలీసులు అనుమానిస్తున్నారు. సౌత్ జోనల్ కమిటీ సభ్యుడు, ఆంధ్రా ఒరిస్సా బోర్డర్ ఇన్చార్జి జోగారావు అలియాస్ టెక్ శంకర్ ఎన్‌కౌంటర్‌లో చనిపోయారు. అలాగే పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు నంబాల కేశవరావు ప్రొటెక్షన్ టీం కమాండర్, డివిజనల్ కమిటీ సభ్యురాలు జ్యోతి కూడా ఎన్‌కౌంటర్‌లో మృతి చెందారు. మావోయిస్టు పార్టీ కమ్యూనికేషన్ టీం ఛీఫ్, సౌత్ జోనల్ కమిటీ మెంబర్ సురేష్ అలియాస్ రమేష్, ఏరియా కమిటీ సభ్యులు జాగరగొండ ఏరియా మిలిషియా కమాండర్ లోకేష్ అలియాస్ గణెళిష్ కూడా హతమయ్యారు. వీరితో పాటు జాగరగొండ డిప్యూటీ కమాండర్, ఏరియా కమిటీ సభ్యుడు శ్రీను అలియాస్ వాసు.. జాగరగొండ డివిజనల్ కమిటీ, ఏరియా కమిటీ సభ్యురాలు అనిత, ఇదే కమిటీలో సభ్యురాలు షమ్మి ఎన్‌కౌంటర్‌లో మరణించారు. మొత్తం ఏడుగురు



మావోయిస్టులు మరణించినట్టు అధికారులు ధృవీకరించారు. వీరి తలలపై లక్షల రివార్డు ఉందని స్పెషల్ ఇంటలిజెన్స్ బ్యూరో చెబుతోంది. మారేడుమిల్లిలో ఎన్‌కౌంటర్, ఏపీలోని ఐదు జిల్లాల్లో పట్టుబడిన మావోయిస్టులకు సంబంధించిన వివరాలను అడిషనల్ డీజీ మహేష్ చంద్ర లడ్డా మీడియాకు వివరించారు. మారేడుమిల్లిలో ఎన్‌కౌంటర్, ఏపీలో ఐదు జిల్లాలో పట్టుబడిన మావోయిస్టులకు సంబంధించిన వివరాలను అడిషనల్ డీజీ మహేష్ చంద్ర లడ్డా మీడియాకు వివరించారు.

# హిడ్మాను పట్టుకుని కాల్చారు

మొదటిపేజీ తరువాయి..

ఏమి కాదు.. ప్రజల్లో ఉండి ప్రజలకోసం పోరాటం చేయొచ్చని,ప్రాణాలతో ఉండడం చాలా ముఖ్యం అన్నారు. మావోయిస్టు పార్టీలో కేంద్ర కమిటీలో తాను 17 ఏళ్ళ పాటు పని చేశానని, మావోయిస్టు పార్టీ ఇప్పుడు పూర్తిగా క్షీణించిందని ఆయన అన్నారు. భద్రత దళాలకు ఇన్‌ఫార్మార్ వ్యవస్థ గతం కంటే భారీగా పెరిగిందని, మరో వైపు మావోయిస్టులకంటే పోలీసులకు టెక్నాలజీ, అత్యాధునిక ఆయుధాలు ఉన్నాయని జంపన్న చెప్పారు.

# వచ్చే దసరా నాటికి ఉప్పల్ కారిడార్

మొదటిపేజీ తరువాయి..

లేకుండా రోడ్డు నిర్మాణం చేస్తున్నామన్నారు. మొత్తం 5.5 కి.మీ గాను 1.5కి.మీ రోడ్డు నిర్మాణం పూర్తయిందన్నారు. మేడారం జాతర ప్రారంభమయ్యే నాటికి బీటీ రోడ్డు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు. ఇచ్చిన మాట ప్రకారం, రాజకీయాలకు అతీతంగా 2026 దసరా నాటికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉప్పల్ – నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ ప్రారంభిస్తామని పునరుద్ఘాటించారు.

# అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు

మొదటిపేజీ తరువాయి..

మార్గం చూపాయి. 'అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు'.. ఇదే ఆయన నినాదం. చాలా మంది జీవితాలను సత్యసాయి సమూలంగా మార్చేశారు. లక్షల మందిని సేవామార్గంలో నడిపించారు. ప్రజల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. తాగునీరు, వైద్యం, విద్య వంటి రంగాల్లో విశిష్ట సేవలు అందించారు. పుట్టపర్తి పవిత్ర భూమిలో ఏదో మహత్తు ఉంది. సత్యసాయి సంస్థలన్నీ ఇలాగే ప్రేమను పంచుతూ వర్ధిల్లాలని మోదీ అన్నారు. అంతకు ముందు సత్యసాయి జీవితం, బోధనలు, సేవల స్మారకార్థంగా రూపొందించిన రూ.100 నాణెం, 4



తపాలా బిళ్లలను ప్రధాని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్, క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్,నటి ఐశ్వర్యారాయ్ తదితరులు పాల్గొన్నారు. పుట్టపర్తికి రావడం ఎంతో సంతోషంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

# హిందూ మహిళలు మేల్కోవాలి

మొదటిపేజీ తరువాయి..

వివాహం తర్వాత మహిళపై ప్రధాన బాధ్యత భర్త కుటుంబానిదే అవుతుందని పేర్కొంది. కానీ పిల్లలు లేని మహిళల ఆస్తుల విషయంలో, విడాకులు తీసుకోకుండా భర్తకు దూరంగా ఉంటున్న మహిళల ఆస్తుల విషయంలో వివాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ కారణంగా వారసత్వ హక్కుల్లో తలెత్తే సమస్యలు పరిష్కరించేందుకు ప్రీలిటిగేషన్ మిడియేషన్ (మధ్యవర్తిత్వం) తప్పనిసరి చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

# పంచాయితీ ఎన్నికలపై కసరత్తు

మొదటిపేజీ తరువాయి..

వారంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు షెడ్యూలు వెలువడే అవకాశం ఉంది. అదే నెలాఖరులోపు పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పూర్తిచేసే వీలుంది. డిసెంబరు 1 నుంచి 9 వరకు ప్రజాపాలన వారోత్సవాల తర్వాత పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు మంత్రిమండలి నిర్ణయం నేపథ్యంలో ఈ ప్రక్రియపై రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ, రాష్ట్ర ఎన్నికల సంఘం దృష్టి సారించాయి. గురువారం 20వ తేదీ నుంచి ఈనెల 23 వరకు గ్రామాల్లో ఓటర్ల జాబితాలను సవరించాలని నిర్ణయించింది. 20న ఓటర్ల దరఖాస్తులు, అభ్యంతరాల స్వీకరణ, తప్పుల సవరణ, 21న ఓటర్ల దరఖాస్తులు, అభ్యంతరాల పరిష్కారం, 23న తుది ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల ప్రచురణ ఉంటుందని ఎన్నికల సంఘం ఉత్తర్వుల్లో పేర్కొంది.

# సింగరేణి భవన్ వద్ద కవిత ఆందోళన

మొదటిపేజీ తరువాయి..

పరిష్కరించలేని అసమర్థ ప్రభుత్వమని దుయ్యబట్టారు. కార్మికుల కోసం మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈక్రమంలో.. కవితతో పాటు హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, అధ్యక్షుడు తిప్పారపు సారయ్య సహా పలువురు నాయకులను నాంపల్లి పోలీసులు అదుపులోకి తీసుకుని ఠాణాకు తరలించారు. సింగరేణి భవన్‌ను కవిత ముట్టడిస్తుందన్న సమాచారంతో పోలీసుల భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
గురువారం
20.11.2025

# ఘనంగా ఇందిరా గాంధీ 108వ జయంతి వేడుకలు

### మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో పుష్పాంజలి

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 19:**

మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ 108వ జయంతి సందర్భంగా ఎల్కతుర్తి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ఆమె చేపట్టిన ప్రజాహిత కార్యక్రమాలు దేశ అభివృద్ధికి పునాదిగా నిలిచాయని అన్నారు. పేదరిక నిర్మూలన లక్ష్యంగా "పేదరికం తొలగాలి" అనే పిలుపుతో దేశవ్యాప్తంగా సామాజిక న్యాయానికి మార్గదర్శకత్వం వహించిన నాయకత్వాన్ని స్మరించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు సుకినే సంతాజీ, గోలి రాజేశ్వరరావు యువ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్, యువజన కాంగ్రెస్ హుస్నాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్య, యువజన కాంగ్రెస్ సిద్దిపేట మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి మండ సుమన్ గౌడ్, నాయకులు శనగరపు వెంకటేష్, గొడిశాల యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్, గూడెల్లి నవీన్, గొర్రె ఆదాం, కడారి సురేందర్, పూర్ణచందర్, శ్రావణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ప్రజాప్రయోజన భద్రతను కాపాడడంలో ప్రావీణ్యం చూపుతున్న ఎస్సై ప్రవీణ్

### జీలుగులజగన్నాథపూర్ మూలమలుపులో ప్రమాదకర రహదారి స్పష్టత

### ఎస్సై ధైర్యమైన నిర్ణయం, వేగమైన చర్య

### ఎల్కతుర్తి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అక్కినేపల్లి ప్రవీణ్

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 19:**




ఎల్కతుర్తి మండలంలోని జీలుగుల మరియు జగన్నాథపూర్ గ్రామాల మధ్య ఉన్న ప్రమాదకర మూలమలుపు ఇరు గ్రామాల ప్రజలను నెలలుగా భయభ్రాంతులకు గురి చేస్తున్న విషయం తెలిసిందే రోడ్డుకు ఇరు వైపులా దట్టంగా పెరిగిన చెట్లు పొదలు డ్రైవర్లకు అసౌకర్యంగా ఉండి ప్రమాదాలు సంభవించే పరిస్థితి ఏర్పడింది ప్రజలు పలుమార్లు సమస్యను ప్రస్తావించినప్పటికీ పరిష్కారం లేకుండానే కొనసాగింది ఇలాంటి సమయంలో ఎల్కతుర్తి స్థానిక ఎస్సై అక్కినేపల్లి ప్రవీణ్ స్వయంగా ముందుకు వచ్చి సమస్యను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవడం విశేషంగా నిలిచింది ఎస్సై తక్షణమే తన సిబ్బందితో కలిసి ప్రమాదకర ప్రాంతాన్ని పరిశీలించి రహదారికి స్పష్టత కల్పించే నిర్ణయం తీసుకున్నారు ప్రజల ప్రాణాలు కాపాడాలనే నిబద్ధతతో ఎల్కతుర్తి ఎస్సై జేసీబీ ఏర్పాటు చేసి చెట్లుపొదలను తొలగించే పనులను స్వయంగా పర్యవేక్షించారు కొద్ది గంటల్లోనే రహదారి పూర్తిగా శుభ్రపరిచినట్లు కనిపించడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు వాహనదారులు సురక్షితంగా ప్రయాణించేందుకు అవసరమైన పరిస్థితులను సృష్టించినందుకు గ్రామస్తులు స్థానిక ఎస్సై ఎ ప్రవీణ్ పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు ప్రజల సమస్యలపై ఇంత సత్వర ప్రతిస్పందన చూపిన పోలీసు అధికారిని అభినందిస్తూ ఇలాంటి అధికారులు ఉండటం గ్రామాల అదృష్టమంటూ హర్షం వ్యక్తం చేస్తున్నారు ఈ ప్రజాప్రయోజన కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సారంగపాణి కానిస్టేబుల్ భాస్కర్ రెడ్డి హోమ్ గార్డ్ శ్రీధర్ పాల్గొన్నారు.



# 40 వ డివిజన్లో కార్తీక మాస వన సమారాధన వైభవంగా వేడుకలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

కార్తీక మాసపు వనభోజన కార్యక్రమం సందర్భంగా40 డివిజన్లోని మంకీ ఫుడ్ కోర్ట్ లో అతి వైభవంగా పూజలు నిర్వహించినారు బుధవారం రోజున ఉర్సు గుట్ట మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల 800 మంది విద్యార్థులు ఉర్సు రోడ్ లోని ఆదర్శ మహిళా సంఘం వారు మంకీ ఫుడ్ కోర్ట్ లో ఉన్న ఉసిరి చెట్ల వద్ద దీపములు వెలిగించి నైవేద్యం సమర్పించి టెంకాయలు కొట్టి స్వామివారిని తలుచుకుంటూ పాటలు పాడుకుంటూ భజనలు చేసినారు కార్తీక మాసం రోజులలో వృక్షముల కింద భోజనం చేసినచో అట్టివారికి పరమేశ్వరుడు వారి జీవితంలో వెలుగు నింపుతాడని కోరుకున్న కోరికలు నెరవేరుతాయని బ్రాహ్మణులు తెలియజేయడం వలన అనేకమంది ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఇట్టి వనభోజన కార్యక్రమంలో 40 డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి మహాత్మ జ్యోతిరావు పూలే ప్రిన్సిపాల్ అంజిరెడ్డి హార్టికల్చర్ ఆఫీసర్ లక్ష్మారెడ్డి అనూహ జి సుధాకర్ ఉపాధ్యాయులు మహిళలు విద్యార్థులు పాల్గొన్నారు.



# నా ఊపిరి ఉన్నంతవరకు హిందుత్వమే.. నా శ్వాస



### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

### జీహెచ్ఎంసీలో హిందుత్వంవల్లే 4 నుండి 48 సీట్లు గెలిచాం

### ముస్లిం, క్రిస్టియన్ అనే తేడా లేకుండా మోదీ ప్రభుత్వం అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తోంది

### ముస్లింలు బీజేపీకి ఎందుకు ఓట్లు వేయడం లేదు

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

ఎన్నికలొస్తే... మసీదుల్లో ముస్లింలంతా ఒక్కటై ప్రతిజ్ఞ తీసుకుని బీజేపీకి వ్యతిరేకంగా ఓటు వేస్తున్నారు. 12 శాతం ముస్లింలంతా ఒక్కటైతే తప్పు లేనిది 80 శాతం హిందువులంతా ఓటు బ్యాంకుగా మారితే తప్పేంది హిందుత్వ వాదంతోనే గడపగడపకూ తిరుగుతా... తెలంగాణలో రామరాజ్యాన్ని తీసుకొచ్చి తీరుతాం సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటేస్తే పంచాయతీలకు నయాపైసా రాదుపంచాయతీల్లో జరుగుతున్న అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే కేంద్ర నిధుల కోసమే పంచాయతీ ఎన్నికలు నిర్వహి స్తున్నారు. బీజేపీకి ఓటేసి గెలిపిస్తేనే పంచాయతీలు బాగుపడుతుంది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు కాంగ్రెస్ 2ఏళ్ల వైఫల్యాలపై కాషాయ సమరభేరీకి శ్రీకారంకాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ రూపొందించిన కరపత్రాన్ని విడుదల చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్, చంద్రశేఖర్ తివారీ కాషాయ సైనికుడు బండి సంజయ్ పై రూపొందించిన గీతాన్ని విడుదల చేసిన చంద్రశేఖర్ తివారీబలిరా...భళి భళిరే అంటూ సాగిన గీతానికి ఉత్సాహంతో చిందులేని బీజేపీ కార్యకర్తలు ఎవరేమనుకున్నా హిందుత్వం మాట్లాడుతూనే ఉంటానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కుండ బద్దలు కొట్టారు. నా నోటి నుండి హిందుత్వం ఆగిపోయిందంటే అదేరోజు నా శ్వాస ఆగిపోయినట్లేనని స్పష్టం చేశారు. హిందుత్వ నినాదాన్ని గడప గడపకూ తీసుకెళ్లి తెలంగాణలో రామరాజ్యాన్ని తీసుకొచ్చి తీరుతామని స్పష్టం చేశారు. "పహల్గాంలో అవయవాలు చూసి హిందువులను కాల్చి చంపారు. హైదరాబాద్ లో ముత్యాలమ్మ, పెద్దమ్మ ఆలయాలను కూల్చివేశారు. గోరక్షకులపై ముస్లింలు కాల్పులు జరిపారు. నిజామాబాద్ లో ముస్లిం వ్యక్తి కానిస్టేబుల్ ను చంపారు. డీసీపీ చైతన్యపై దాడి చేసింది ముస్లిం. మరి అట్లాంటప్పుడు హిందుత్వం మాట్లాడకుండా ఎందుకు ఉండాలి? తెలంగాణలో గత ఎన్నికల ముందు వరకు అధికారంలోకి దాదాపు వచ్చేసినంత వాతావరణ ఏర్పడిందంటే దానికి కారణం హిందుత్వమే. జీహెచ్ఎంసీలో 4 కార్పొరేటర్లుంటే... 48 స్థానాలను గెలిచామంటే దానికి కారణమూ హిందుత్వమే. కరీంనగర్ లోనేను ఎంపీగా గెలిచానంటే హిందుత్వమే కారణమని గల్లా ఎగరేసుకుని చెబుతా"అని తెలిపారు. నరేంద్రమోదీ ప్రభుత్వం హిందూ, ముస్లిం, క్రిస్టియన్ అనే తేడా లేకుండా అందరికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందిస్తున్నారని చెప్పారు. అయినప్పటికీ ఎన్నికలొస్తే మసీదుల్లో ఇమామ్, మౌలానాలంతా ముస్లింలందరితో ప్రతిజ్ఞ తీసుకుని బీజేపీకి వ్యతిరేకంగా ఎందుకు ఓటు వేయిస్తున్నారో ఆత్మ విమర్శ చేసుకోవాలని కోరారు. యూత్ డిక్లరేషన్'ప్రకటించారు. చేవెళ్లలో మీటింగ్ పెట్టి 'ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్' ను అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. కామారెడ్డిలో మీటింగ్ పెట్టి బీసీలకు 6 నెలల్లోపే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని "కామారెడ్డి డిక్లరేషన్" అని ప్రకటించారు. మరి వీటిలో ఏ ఒక్క డిక్లరేషన్ అయినా అమలు చేశారా? జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల్లో గెలిచారని కాంగ్రెస్ సంబురపడుతున్నారు. ముస్లింల ఓట్లతో డబ్బులను నీళ్లలా ఖర్చు చేసి గెలిచారే తప్ప తెలంగాణలో కాంగ్రెస్ పట్ల తీవ్రమైన వ్యతిరేకత ఉంది.



# సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ సమక్షంలో ఒప్పందం

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

సింగరేణి సంస్థ పునరుద్వాదక ఇంధన రంగంలో విద్యుత్ ప్రాజెక్టులను పెద్ద ఎత్తున చేపట్టబోతున్నట్లు ప్రకటన ద్వారా తెలిపారు. జాతీయ విద్యుత్ ఉత్పాదక సంస్థ ఎన్టీ.పీ.సీ అనుబంధ కంపెనీ ఎన్.జీ.ఈ.ఎల్ ఎన్టీ.పీ.సీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ తో కీలక ఒప్పందం కుదుర్చుకుంది. బుధవారం హైదరాబాద్ లో జరిగిన ఒప్పంద సమావేశంలో సింగరేణి సీ.ఎండీ ఎన్. బలరామ్ సహా సంస్థ డైరెక్టర్లు ఎన్.జీ.ఈ.ఎల్ ఉన్నత అధికారులు ఆర్. మౌర్య, బిమల్ గోపాల చారి పాల్గొన్నారు. ఒప్పంద వివరాలను సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎన్.బలరామ్ వివరిస్తూ సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా పలు పునరుద్వాదక ఇంధన రంగంలో ప్లాంట్లను నెలకొల్పాలని నిర్ణయించిందని, జాతీయ స్థాయిలో విద్యుత్పాదనలో దశాబ్దాల అనుభవం ఉన్న ఎన్టీ.పీ.సీ సహకారాన్ని తీసుకోనున్నట్లు, ఎన్టీ.పీ.సీ సంస్థ గ్రీన్ ఎనర్జీ ఉత్పాదన కోసం ఏర్పాటు చేసిన ఎన్టీ.పీ.సీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ సంస్థతో కీలక ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. సింగరేణి సంస్థ మేడి పల్లి ఓపెన్ కాస్ట్ గని వద్ద 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని అన్నారు. సోలార్ విద్యుత్తును 5 వేల మెగా వాట్లకు పెంచడం, మణుగూరు వద్ద జియో థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నట్లు, గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ కూడా నిర్మించాలన్న లక్ష్యంగా ముందుకు వెళ్ళడం జరుగుతుందని అన్నారు. ఈ నేపథ్యంలో విద్యుత్ ఉత్పత్తి రంగంలో అపార అనుభవం గల ఎన్టీ.పీ సీ అనుబంధ సంస్థ అయిన ఎన్.జి.ఈ.ఎల్ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకోవడం ఒక శుభ పరిణామం అన్నారు. గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ ల ఏర్పాటులో సాంకేతిక సహాయం లేదా ఉమ్మడి భాగస్వామ్యం అంశం కూడా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్ లో సింగరేణి గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ ల ద్వారా ఉత్పత్తి అయిన విద్యుత్తును విక్రయంలో ఎన్టీ.పీ.సీ సహకారం తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బిమల్ గోపాలాచారి, ఆర్.ఆర్.మౌర్య మాట్లాడుతూ సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తితో పాటు గ్రీన్ ఎనర్జీ రంగంలోకి కూడా ప్రవేశించడం శుభ పరిణామం అన్నారు. తాము కూడా గ్రీన్ ఎనర్జీ వైపు వేగంగా అడుగులు వేస్తున్నామని ఇరువురి పరస్పర సహకారం, భాగస్వామ్యంతో మునుముందు దేశ విదేశాల్లో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ లు ఏర్పాటు చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. 13 దశాబ్దాల సుదీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణి సంస్థతో కలిసి నడవడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ తిరుమలరావు, ఈ.డీ చిరంజీవులు, జీఎం తాడబోయిన శ్రీనివాస్, జీఎం విశ్వనాథ రాజు తదితరులు పాల్గొన్నారు.



# రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ పనులను పరిశీలించిన

### వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య.భూములు కోల్పోయిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలి.

### మార్చి నెలలో మ్యాను ఫ్యాక్టరింగ్ యూనిట్ లో పనులు ప్రారంభం.

### ఏడాదికి 600 కోచ్ లు ఇక్కడ తయారవుతాయి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

కాజీపేటలోని రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ను స్థానిక శాసనసభ్యులు కేఆర్ నాగరాజు గారితో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సందర్శించారు. రైల్వే మ్యాను ఫ్యాక్చరింగ్ యూనిట్లో జరుగుతున్న పనుల పురోగతి, మౌలిక వసతుల అభివృద్ధి, విభాగాల వారీగా జరుగుతున్న నిర్మాణ కార్యకలాపాలపై రైల్వే అధికారులతో ఎంపీ డాక్టర్ కడియం కావ్య సమీక్షించ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ 30 ఏళ్ల కల నెరవేరబోతుందని అన్నారు. కాంగ్రెస్ పాలనలోనే ఇది సాధ్యమైందని, ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇది నిదర్శనం అన్నారు. భూములు కోల్పోయిన వారికి అన్యాయం జరగకుండా చూస్తామని అన్నారు. భూ బాధితులతో పాటు స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. గతంలో ఇదే అంశంపై కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కలిసి కోరనని వెల్లడించారు. రైల్వే యూనిట్ లో స్థానికుల ఉద్యోగాలు కల్పించే అంశంపై పార్లమెంట్ లో సైతం తన గళం వినిపిస్తానని స్పష్టం చేశారు. ప్రస్తుతం మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ మార్చి నెలలో ప్రారంభమవుతుందని అన్నారు. ప్రతి ఏడాది 600 ల కోచ్ లను ఇక్కడ సిద్ధం చేస్తారని పేర్కొన్నారు. ఏక్కడ పనులు జాప్యం జరగకుండా చూడాలని అధికారులకు ఎంపీ సూచించారు. అనంతరం రైల్వే అధికారులు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ నమూనా వివరాలను ఎంపీకి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, మురళీకృష్ణ,శర్మ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రోగికి సీఎంఆర్ఎఫ్ చెక్కును పంపిణీ చేసిన

### కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు.

**నీలగిరివార్త జిల్లా ప్రతినిధి సుందర్**



కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 44వ వార్డుకు చెందిన బాదం రాము ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. ఈ విషయాన్ని గమనించిన మాజీ మంత్రి, ప్రభుత్వ సలహాదారులు శబ్బీర్ అలీ గారి ద్వారా, బాధితుడికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కైలాస్ లక్ష్మణ్, చాట్ల రాజేశ్వర్, రవీందర్ గౌడ్ , ఆకుల రవికుమార్, గజవాడ శంకరయ్య, లక్కపత్ని గంగాధర్, పంతులు శ్రీనివాస్, గందే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బిసి పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ జన్మదిన వేడుకలు

**భావితరాల భవిష్యత్ కోసం అనునిత్యం కృషి చేస్తా**
**సమాజంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలను చైతన్యం చేయడమే తమ లక్ష్యం అన్యాయం ఎక్కడ జరిగినా అక్కడ నిలబడి పోరాటం చేసి సమస్యను పరిష్కరిస్తాం**
**బిసి పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్**

నీలగిరి వార్త నవంబర్ 19
వనపర్తి జిల్లా ప్రతినిధి

బుధవారం రాచాల జన్మదినాన్ని పురస్కరించుకుని పెబ్బేరు పట్టణంలోని సాయిరాం ఫంక్షన్ హాలులో నిస్వార్థ ఆర్గనైజేషన్ మరియు రాచాల యుగంధర్ బీసీ పొలిటికల్ జెఏసి సంయుక్తంగా మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.రక్తదాన శిబిరంలో రాచాల అభిమానులు యువకులు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా పాల్గొని 114 యూనిట్లు రక్తదానం చేశారు.జిల్లా వ్యాప్తంగా యువత మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి రాచాల యుగందర్ గౌడ్ కు శాలువాలతో సన్మానించి పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా అభిమానులను ఉద్దేశించి రాచాల మాట్లాడుతూ బిసి పొలిటికల్ జెఏసి సమాజంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని, భావి తరాల భవిష్యత్ కోసం అనునిత్యం కృషి చేస్తానన్నారు.పేద ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగినా రాకెట్ స్పీడుతో వాలిపోతానని,సమాజంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలను చైతన్యం చేయడమే తన లక్ష్యమన్నారు. అన్యాయం ఎక్కడ జరిగినా అక్కడ నిలబడి పోరాటం చేసి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు.ప్రజల మద్దతుతో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని ఏదో ఒక నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు మరింత సేవ చేస్తామని స్పష్టం



చేశారు.స్వచ్ఛందంగా వేలాదిగా తరలివచ్చి తనను ఆశీర్వదించిన అభిమానులకు, శ్రేయోభిలాషులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం నిస్వార్థ ఆర్గనైజేషన్ సిబ్బందిని నిర్వాహకులు సన్మానించారు. అదేవిధంగా ఆయన స్వగ్రామం వడ్డెవాట గ్రామంలో తల్లి నాగేంద్రమ్మ ఆశీర్వాదం తీసుకుని అనంతరం బీచుపల్లి ఆంజనేయస్వామిని దర్శించుకుని అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నిస్వార్థ ఆర్గనైజేషన్ సిబ్బందితో పాటు నిర్వాహకులు వివి గౌడ్, రాఘవేందర్, దేవర శివ,అంజన్న యాదవ్,మహేందర్ నాయుడు, ధర్మేంద్ర సాగర్, బత్తుల జితేందర్ , సూగూరు రాజశేఖర్,సితార వెంకటేశ్వర్లు,శ్రీనివాస్ గౌడ్,రంగస్వామి వివిధ పార్టీల నాయకులు,కుల సంఘాల నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జెడ్పిటిసి పూర్ణచందర్ రాజు ను సన్మానించిన జిల్లా కలెక్టర్ హన్మంత్ రావు

నీలగిరి ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:

కలెక్టర్ కార్యాలయ సమావేశంలో ఆత్మకూరు మాజీ జేడ్పిటీసీ సభ్యులు ప్రతికంఠం పూర్ణచందర్ రాజు ను సీనియర్ సిటిజన్స్ కు జిల్లాలో విశేష సేవలు అందించినందుకు తెలంగాణ ప్రభుత్వ వయోధికుల విభాగం నుండి జిల్లా కలెక్టర్ యం.హన్మంత రావు ఘనంగా సన్మానించారు.వీరు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆత్మకూరు మండల అధ్యక్షుడిగా,జిల్లా అధ్యక్షులు గా సేవలు చేసారు.ప్రస్తుతం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గా పనిచేస్తున్నారు.వీరు ఆత్మకూరు సర్పంచ్ గా,జెడ్పీటీసీ గా,సింగిల్ విండో చైర్మన్ గా సేవలందించారు. ఆత్మకూరు మండల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ గా కొనసాగుతున్నారు.టగ్ ఆఫ్ వార్,త్రో బాల్ జిల్లా అధ్యక్షులు గా కొనసాగుతున్నారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ జయమ్మ,డిడబ్ల్యుఓ ఇతర అధికారులు ఆత్మకూరు టాస్కా అధ్యక్షులు యాస పద్మారెడ్డి,జెట్ట యాదగిరి,పర్కాల నర్సయ్య,మాద నర్సయ్య, సుల్తాన్, పురుషోత్తం,మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ఝాన్సీరాణి లక్ష్మీ బాయి 197వ జయంతి వేడుకలు

**ధైర్యసాహసాల ప్రతీక రాణి ఝాన్సీ లక్ష్మీబాయి**

నీలగిరి వార్త నవంబర్ 19
వనపర్తి జిల్లా ప్రతినిధి

వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోని మోడల్ కాలేజీలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పెబ్బేర్ శాఖ ఆధ్వర్యంలో ఝాన్సీరాణి లక్ష్మీ బాయి 197వ జయంతిను 'స్త్రీ శక్తి దివస్' గా బుధవారం మోడల్ కళాశాల మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివకుమారు మాట్లాడుతూ భారత వీర నారి,అసమాన ధైర్యసాహసాల ప్రతీక రాణి ఝాన్సీ లక్ష్మీబాయి జీవితం,ఆమె నాయకత్వం,త్యాగం,మాతృభూమి పట్ల ఉన్న అపార భక్తిని స్మరించుకున్నారు. అమ్మాయిలలో ఉన్న ధైర్యం,ఆత్మవిశ్వాసం, నాయకత్వ గుణాలను వెలికితీయడం సమాజం బాధ్యతగా పేర్కొన్నారు.ప్రతి అమ్మాయి ఝాన్సీ రాణి లక్ష్మి బాయి లా ముందడుగు వేస్తే అణచివేత,వివక్ష,అన్యాయం అన్నీ తుడిచిపెట్టుకుపోతాయని తెలిపారు. అమ్మాయిల విద్య,రక్షణ, స్వీయాభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.అలాగే, భారత దేశం ఎందరో వీరులను, వీరమాతలను ప్రసవించిన పవిత్ర భూమి అని,ఆ గౌరవనీయులలో రాణి ఝాన్సీ లక్ష్మీబాయి అత్యున్నత స్థానంలో నిలిచిన వీరనారి అని పేర్కొన్నారు.1857 స్వాతంత్ర్య సమరంలో ఆమె పోషించిన పాత్ర, బ్రిటిష్ అణచివేతకు ఎదురొడ్డి ప్రాణాలర్పించిన త్యాగం నేటి యువతకు శాశ్వత స్ఫూర్తి ,రాణి లక్ష్మీబాయి ధైర్యం,నాయకత్వం, స్ఫూర్తి



దేశభక్తి ప్రతి భారత యువతి,యువకుడు ఆకళింపు చేసుకోవాల్సిన విలువలు అని, స్వీయ బలం,స్వీయ రక్షణ,సమాజ సేవ పట్ల అవగాహన పెంపొందించడం స్త్రీ శక్తి దివస్ యొక్క ముఖ్య లక్ష్యం అని పేర్కొన్నారు.భారత సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అపురూపమైందని,ఝాన్సీ రాణి లక్ష్మి బాయి,రుద్రమదేవి,చెన్నమ్మ, అహ ల్యాబాయి హెూల్కర్,రాణి దుర్గావతి వంటి వీరనారులను స్మరించుకుంటూ మహిళా శక్తి అపారమని అమ్మాయిలు రుద్రమాదేవిలా ఎదిగితే అణచివేత కు ఎక్కడ చోటు వుండదు అని అన్నారు.ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి ఇటిక్యాల శివ ఓంకార్ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు దేశభక్తి నినాదాలతో ప్రతిధ్వనింపజేశారు.

# హాస్టల్ నుండి పారిపోయిన ఇద్దరు విద్యార్థులు తక్షణమే పట్టివేత

**తాండూర్ డీఎస్పీ ఎన్. యాదయ్య**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి



తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల నుండి పారిపోయిన ఇద్దరు విద్యార్థులను తాండూర్ టౌన్ పోలీస్ అధికారులు గంటల వ్యవధిలో పట్టుకున్నారు. వారిని సురక్షితంగా వెనక్కి తీసుకురావడంలో తాండూర్ పోలీసులు వేగవంతంగా స్పందించారు. ఈ వివరాలను తాండూర్ డీఎస్పీ ఎన్. యాదయ్య తెలిపారు.సమాచారం ప్రకారం, పెద్దేముల్ గురుకుల పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు బుధవారం ఉదయం హాస్టల్ నుండి పారిపోయారు. విషయం తెలుసుకున్న తాండూర్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ తక్షణమే రంగంలోకి దిగి టీం ను ఏర్పాటు చేయడం జరిగింది. డీఎస్పీ ఎన్. యాదయ్య పర్యవేక్షణలో పోలీసులు సీసీ కెమెరా ఫుటేజీలు, ఇతర సాంకేతిక ఆధారాలను సేకరించారు. సమన్వయంతో కూడిన గాలింపు చర్యల ఫలితంగా, పారిపోయిన విద్యార్థులను ఇదే రోజు సాయంత్రంలోపు పట్టుకోవడం జరిగింది.విద్యార్థులను సురక్షితంగా తల్లిదండ్రులకు, పాఠశాల యాజమాన్యానికి అప్పగించినట్లు డీఎస్పీ ఎన్. యాదయ్య తెలిపారు. ఈ విషయంలో పోలీసులు వేగవంతంగా స్పందించి విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడంపై తాండూర్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్, తాండూర్ పోలీస్ అధికారులను డీఎస్పీ అభినందించడం జరిగింది.

# 40వ డివిజన్లో ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

40 డివిజన్ రామస్వామి గుడి కరీమాబాద్ నందు ఇందిరాగాంధీ పుట్టినరోజు వేడుకలు కేక్ కట్ చేసి ఇందిరాగాంధీ మన దేశానికి చేసిన కృషి సేవ గుణాన్ని 40వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీర్జా అత్తర్ జన్మదిన వేడుకల సందర్భంగా స్మరించుకున్నరు అంగన్వాడీ సెంటర్లను సందర్శించి శుభాకాంక్షలు తెలియజేశారు పిల్లలకుపండ్లు, స్నాక్స్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడీ సెంటర్లకు ఫ్యాన్ ఎల్ఈడి ట్యూబ్ లైట్లు అందజేస్తానని భరోసా ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలోకోదాటి.అనిల్ దయ్యాల వీరేశం,రాముల అయ్యప్ప,తోట.సతీష్,రాజు మరియు అంగన్వాడీ సెంటర్ టీచర్స్ స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉన్నారు.



# నిజాంపేట్ సర్వేనెంబర్ 334 లోఅక్రమ నిర్మాణాలపై రెవిన్యూ అధికారుల కూల్చివేతలు

నీలగిరి ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని నిజాంపేట్ మున్సిపాలిటీలో ని సర్వేనెంబర్ 334 నందు గతంలో ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలపై అప్పటి ఎమ్మార్వో పోల్ సింగ్ కూల్చివేతలు చేసిన మళ్లీ యధావిధిగా ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేపట్టడం జరిగింది. బిజెపి నాయకులు మరియు ఆకుల సతీష్ బృందం ఫిర్యాదు చేయగా ప్రస్తుతం కొత్తగా బాధ్యతలు చేపట్టిన వాణి రెడ్డి బుధవారం కూల్చివేతలు చేపట్టడం జరిగింది. దాదాపు పదినిర్మానాలు నేలమట్టం చేయడం జరిగింది.అంతేకాకుండా ఇంకా కొన్ని నిర్మాణాలు వదిలేసినట్టుగా సమాచారం. అదేవిధంగా బాచుపల్లి సాయి నగర్ సర్వే నెంబర్ 186 లో ఒక నిర్మాణం కూల్చి వేసినట్టు సమాచారం. సర్వే నెంబర్ 346, 343,90 సర్వే నెంబర్లు నందు కూల్చివేతలు కూడా చేయాల్సినవి ఉన్నాయని ఎప్పుడు చేస్తారు అని రెవెన్యూ అధికారులను ప్రజలు ప్రశ్నిస్తున్నారు.



# శారీరక దృఢత్వానికి క్రీడలు దోహదం

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

మొయినాబాద్ మునిసిపాలిటీ పరిధిలోని హిమాయత్ నగర్ లో గల శ్రీ స్వామి నారాయన్ గురుకుల్ ఇంటర్నేషనల్ పాఠశాలలో నిర్వహించిన జీవో 2025 గురుకుల్ ఒలంపిక్స్ ఆటల పోటీలను ప్రారంభించిన రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ "దుద్దిళ్ల శ్రీధర్ బాబు" ప్రభుత్వ చీఫ్ విప్ "పట్నం మహేందర్ రెడ్డి" చేవెళ్ల శాసనసభ్యులు "కాలే యాదయ్య" యూనియన్ మాజీ మంత్రి "వేణుగోపాల చారి". హైదరాబాద్లోని అతి పెద్ద, ప్రతిష్టాత్మకమైన ఇంటర్-స్కూల్ క్రీడల పోటీ, శ్రీ స్వామినారాయణ గురుకుల ఆధ్వర్యంలో జరుగుతుంది. ఈ వార్షిక క్రీడా మహోత్సవం విస్తృతమవుతూ, ఈ సంవత్సరం 153 పాఠశాలలు, 14,162 మందికి పైగా విద్యార్థులు పాల్గొంటున్నారు.ఈ గురుకుల ట్రస్ట్ గత 77 సంవత్సరాలుగా దేశపు వారసత్వం, సంస్కృతి, మరియు విలువలను కాపాడుతూ సేవలందిస్తున్న గౌరవనీయ లాభాపేక్షలేని సంస్థ. దేశవ్యాప్తంగా మరియు విదేశాల్లో 65౦ క్యాంపస్‌లలో, 1,25,000 కంటే ఎక్కువ మంది విద్యార్థులను విద్య , నైతిక విలువలతో తీర్చిదిద్దుతోంది. భారతదేశంలో హైదరాబాద్, బెంగళూరు, ముంబై, ఢిల్లీ, విజయవాడ, విశాఖపట్నం, నాగ్‌పూర్, రాయ్‌పూర్, అహ్మదాబాద్, సూరత్ తో పాటు యు ఎస్ ఏ యు కె కెనడా, ఆస్ట్రేలియాలలో కూడా గురుకుల్ శాఖలు ఉన్నాయి.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ఉపాధ్యాలుయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# బీజాపూర్ హైదరాబాద్ జాతీయ రహదారి పనులను ప్రత్యక్షంగా పర్యవేక్షించిన

**చేవెళ్ల శాసనసభ్యులు "కాలే యాదయ్య"**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

బీజాపూర్%-%హైదరాబాద్ నేషనల్ హైవే నిర్మాణ పనుల పురోగతిని స్వయంగా పరిశీలించిన లిచేవెళ్ల నియోజకవర్గ శాసనసభ్యులు "కాలే యాదయ్య" లి రహదారి నాణ్యత, పని వేగం, కాంట్రాక్టర్ల సమన్వయం వంటి అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష జరిపి, పనుల్లో మరింత వేగం తీసుకురావాలని ఆదేశించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే "కాలే యాదయ్య " మాట్లాడుతూ..."ఈ హైవే పూర్తికావడం వల్ల చేవెళ్ల, వికారాబాద్, తాండూర్, పరిగి పరిసర ప్రాంతాల అభివృద్ధికి పెద్ద ఊతం లభిస్తుంది. ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఈ రహదారి పనులు త్వరితగతిన పూర్తి కావడానికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో కృషి చేస్తోంది" అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు,



# ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

గట్టుప్పల్, నీలగిరి వార్తా పతినిధి, నవంబర్ 19:

గట్టుప్పల్ మండల కేంద్రంలోని శివాలయ ప్రాంగణంలో బుధవారం అయ్యప్ప స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బ్రహ్మ శ్రీ మాడా వెంకటరమణ శర్మ ,వెంకటరమణ రావు, రమణప్రసాద్ మంత్రోచ్చారణతో గణపతి, గౌరి,లక్ష్మి, సుబ్రహ్మణ్యం స్వామీ అభిషేకలు మహపడి పూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప... శరణం శరణం అయ్యప్ప, అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో గట్టుప్పల్ మార్మోగింది. భక్తులు నామస్మరణ.. భజన సంకీర్తనలు ఆలకించారు.మహా పడి పూజలో కాంగ్రెస్ మాజీ సర్పంచ్ లు వీరమల్ల శ్రీశైలం, కంచుకట్ల సంపత్, యువనేత దోర్నాల భరద్వాజ్, ఈ ఎల్వి భాస్కర్ ఫౌండేషన్ డైరెక్టర్ ఇరుగు దిండ్ల అశోక్ ప్రత్యేక పూజలో పాల్గొన్న వారు.. పూజా కార్యక్రమానికి విరాళాలు అందజేశారు. అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు.కార్యక్రమంలో శివాలయ దేవస్థాన అధ్యక్షుడు గంజి కృష్ణయ్య, గురుస్వాములు గంజి గణేష్, ,పగడాల రాజు,బోయపెల్లి వెంకటేష్, గంజి పెద్దులు, చిలువేరు నాగరాజు,చేరుపల్లి ఆంజనేయులు, పున్న చంద్రశేఖర్, వివిధ గ్రామాల స్వాములు పాల్గొన్నారు.



# అక్రమ ఇసుక తరలింపు నాలుగు లారీలు పట్టివేత

నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం..

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం ఆంధ్ర ప్రదేశ్ సరిహద్దు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారనే విశ్వసనీయ సమా చారం మేరకు ఎస్సై సంతోష్ తన సిబ్బందితో కలిసి చెరువు మాదారం క్రాస్ రోడ్డు వద్ద తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో ఎటువంటి అనుమతులు లేని మూడు ఇసుక లారీలను పోలీసులు పట్టుకున్నారు. ఆ లారీలను సీజ్ చేసి, పోలీస్ స్టేషన్కు తరలించి, వాటిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.



## జాగృతి జనం బాటలో భాగస్వామ్యం కండి

**జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి**

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:



రజాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న 'జనం బాట' పర్యటనకు రంగారెడ్డి జిల్లాలో ఏర్పాట్లు ఊపందుకున్నాయి. ప్రజల్లోకి నేరుగా వెళ్లి వారి సమస్యలను అర్థం చేసుకోవడమే లక్ష్యంగా కవిత ఈ నెల 20, 21 తేదీల్లో జిల్లాలోని కీలక నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. 20న శేరిలింగంపల్లి, మదల, రాజేంద్రనగర్, చేవెళ్ల, షాద్‌నగర్ నియోజకవర్గాల్లో 21న మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, ఎల్బీ నగర్ నియోజకవర్గాల్లో పర్యటన నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ నాయకులు రూట్‌మ్యాప్‌ను సిద్ధం చేస్తూ ఏర్పాట్లపై పర్యవేక్షణ చేస్తున్నారు. ఈ సందర్భంగా జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ, జనం బాట ప్రజల వాస్తవకమైన జీవన పరిస్థితులను తెలుసుకునే వేదికగా మారిందన్నారు. గ్రామాలు, బస్తీలు తిరుగుతూ ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుంటూ కవిత ముందుకు వచ్చిన తీరు ప్రశంసనీయం అని ఆయన పేర్కొన్నారు. జనం బాట కార్యక్రమం ద్వారా ప్రజల్లో జాగృతి, అవగాహన మరింత పెరుగుతోందని, ప్రజల స్పందన ఉత్సాహభరితంగా ఉందని తెలిపారు. ఈ పర్యటనతో జిల్లాలోని సమస్యలు స్పష్టంగా బయటపడతాయని, వాటి పరిష్కారానికి జాగృతి ప్రయత్నాలు కొనసాగుతాయన్నారు.

## డ్రైనేజీ సమస్యకు పరిష్కారం కోసం 99 లక్షలు మంజూరు చేసిన ఎం పి ఈటెల రాజేందర్

**కృతజ్ఞతలు తెలిపిన కాలనీ వాసులు**

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ 130 సురారంకాలని ఓం జెండా వద్ద గల చిరకాల డ్రైనేజీ సమస్యకు పరిష్కారం కోసం యంపి పండ్ నుండి 99 లక్షలు మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ మంజూరు చేశారు. కుత్బుల్లాపూర్ డివిజన్ లోని సీనియర్ నాయకులు మారి గణేష్, బైండ్ల రాము, అంగిడి మల్లేష్, భీమరాజు, పులి బలరాం, రాచకొండ రాజు, మంద మహేష్ హైదరాబాద్ వాటర్ వర్క్స యండి అశోక్ రెడ్డి కి, యంపి మంజూరి పత్రాలను ను వారి ప్రధాన కార్యాలయం ఖైరతాబాద్ నందు యండి పిఏ కి ఇవ్వడం జరిగింది. వెంటనే పనులు చేపట్టాలని కోరడమైనది. పై సమస్య వల్ల కాలనీ ప్రజలు, స్కూల్ పిల్లలు, విధులకు వెళ్లే మహిళలు రోడ్డు పై పారే డ్రైనేజీ వాటర్ వల్ల ప్రతిరోజు అనేక ఇబ్బందులు పడుతున్నారు, కావున దయచేసి వెంటనే పనులు చేపట్టాలని కోరడమైనది.



## ప్రజల గుండెల్లో అందెశ్రీ చిరస్మరణీయుడు

**అందెశ్రీ స్మరణ సభలో నివాళులు అర్పించిన ప్రజా కళాకారుడు జయ రాజ్ తో పాటు,మల్లారెడ్డి నగర్ కాలనీ ఉపాధ్యక్షులు ఓంకార్ రెడ్డి**

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:

ఘట్కేసర్ లోని డి జి ఆర్ కన్వెన్షన్ లో బుధవారం నిర్వహించిన అమర జీవి ప్రజా కవి అందెశ్రీ స్మరణ సభలో ప్రజా కళాకారుడు జయ రాజ్ తో పాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని గాజులరామారం డివిజన్ మల్కారెడ్డి నగర్ కాలనీ ఉపాధ్యక్షులు ఎన్ ఓంకార్ రెడ్డి పలువురు అందెశ్రీ సమాధిని సందర్శించి నివాళులు అర్పించిన అనంతరం నిర్వహించిన సంస్మరణ సభలో వారు పాల్గొని ప్రజాకావి అందెశ్రీ కి నివాళులు అర్పించారు. అందెశ్రీ మన నుండి శరీరకంగా దూరం అయిన ప్రజల గుండెల్లో ఆయన పాట రూపంలో ఆయన చిరస్మరణీయడని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో పి. రామాచారి, శ్రీకృష్ణ దేవరాయలు,రమేష్, సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరా గాంధీ జన్మదినోత్సవం సందర్భంగా విద్యార్థినిలకు సానిటరీ ప్యాడ్స్, కార్పెంట్ లు , బిస్కెట్స్ పంపిణీ

**రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు జ్యోతి బీమ్ భరత్**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

ఈ రోజు మాజీ ప్రధాని శ్రీమతి లిఇందిరా గాంధీ లి జయంతి సందర్భంగా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపల్లి మండల ప్రైమరీ స్కూల్ , జిల్లా పరిషత్ గర్ల్స్ హైస్కూల్ లో ఇందిరాగాంధీ కి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన లిరంగా రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ లి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం సర్వస్వం ధారపోసిన మహనీయురాలు రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయీకరణ వంటి విప్లవాత్మక నిర్ణయాలతో దేశ ప్రగతికి, పేదల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేసిన భారత దేశ తొలి మహిళా ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ ఇందిరా గాంధీ అని కొనియాడారు.. ఈ సందర్భంగా కేశంపల్లి మండలం ప్రైమరీ స్కూల్ విద్యార్థినిలకు బ్లాంకెట్స్ మరియు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు బిస్కెట్స్ , సానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేశారు.... ఈ కార్యక్రమంలో వీరితో పాటు గా పాల్గొన్న షాద్ నగర్ నియోజకవర్గం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రజిత , మండల అధ్యక్షులు వీరేష్ , ఎ. బ్లాక్ అధ్యక్షులు అనసూయమ్మ , తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు....



## "చీప్ అండ్ బెస్ట్" పేరుతో నెలకొల్పుతున్న కార్పొరేట్ హెయిర్ సెలున్ల పై నిషేధం విధించాలి

**నాయి బ్రాహ్మణ కుల వృత్తులను కాపాడుదాం**

**బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి....**

**నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ధర్నా**

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని పైప్‌లైన్ రోడ్ వద్ద "చీప్ అండ్ బెస్ట్" పేరుతో కార్పొరేట్ హెయిర్ సెలున్లు స్థానిక నాయి బ్రాహ్మణుల సంప్రదాయ కులవృత్తిని తీవ్రంగా దెబ్బతీస్తున్న నేపథ్యంలో, వారి జీవనోపాధి రక్షణ కోసం నాయి బ్రాహ్మణ సంఘం నిర్వహించిన ధర్నాలో పాల్గొని సంఘీభావం వ్యక్తం చేస్తూ, స్థానిక వృత్తిదారుల హక్కులను కాపాడేందుకు తెలంగాణ ప్రభుత్వం వెంటనే ప్రత్యేక జి.ఓ జారీ చేయాలని మరియు కార్పొరేట్ చీప్ అండ్ బెస్ట్ సంస్థపై నిషేధం విధించాలని గట్టిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో సంఘ అధ్యక్షులు గడల వెంకటేశ్వర్లు, బీజేపీ 132 జీడిమెట్ల డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు,సిద్దిరాములు,చీఫ్ సెక్రటరీ వి.ఎస్.ఆర్.వెంకట్,చైర్మన్ గడ్డం రవీందర్, హరికృష్ణ,ప్రసాద్,రవి,రేణయ్య,కే.పరమేష్,నదీమ్ రాయి,బండారి తిరుపతి




దాసు,శ్రీనివాస్,బాచుపల్లి శ్రీనివాస్, బిక్షపతి, నాగరాజు, సతీష్, కాశిరం, బాలు, ఉమాశంకర్, తులసిరం, నాగరాజు రవి,సూర్య చంద్రరావు, కుమార్, బాలాజీ, ఎస్.ఆర్.వెంకటేష్,ఏ.సాయి కుమార్, పి.సాయి కుమార్,యాకోబ్, మహేష్, పి.సాయి, ద్వారక పరమేష్,సి.ఎచ్.నందు, అరవింద్,సతీష్,ఎశ్వంత్,పాపయ్య,శ్రవణ్ బోస్,శ్రీకాంత్,శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఉన్నతి-తెలంగాణ ప్రగతి

**ఆడబిడ్డ లకు సారె గా ఇందిరమ్మ చీర**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమం పై సచివాలయం నుండి బుధవారంఅన్ని జిల్లాల కలెక్టర్లు, మహిళా సమాఖ్య సభ్యులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,సీతక్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకాటి శ్రీహరి, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ....ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీని ప్రారంభించుకున్నామన్నారు. ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయం ఇందులో భాగంగా ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రతీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించా లన్నారు. నియోజకవర్గాల్లోని అన్ని మండల కేంద్రాల్లో విడతల వారీగా ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాలన్నారు. ఒక పండగ వాతావరణంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టా లన్నారు. మహిళల ఉన్నతి- తెలంగాణ ప్రగతి కార్యక్రమం పేరుతో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టలన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడమే కాదు.. వాటికి మహిళలను యజమానులను చేశామన్నారు. స్కూల్స్ లో యూనిఫారం కుట్టే కుట్టుపని బాధ్యత మహిళా సంఘాలకే అప్పగించామన్నారు. ఇందిరమ్మ క్యాంటీన్లు, శిల్పారామంలో 3 ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేశాం,ఆన్ లైన్ మార్కెట్ కోసం అమెజాన్ తో సంప్రదింపులు చేస్తున్నాం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. కోటి మంది మహిళలలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతోందన్నారు. పూర్తి వివరాలతో ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు అందేలా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈరోజు నుంచి డిసెంబర్ 9 వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందన్నారు. మార్చి 1 నుంచి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందన్నారు. కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులు,మహిళా సమాఖ్య వారితో మాట్లాడుతూ... ముందుగా గ్రామీణ ప్రాంతాల్లో జరిగే ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమాన్ని పండుగ వాతావరణం లో జరుపుకోవాలన్నారు. మండల స్థాయి, గ్రామ స్థాయి లో ఒక కమిటీ ని ఏర్పాటు చేసి చీరల పంపిణి సజావుగా జరిగేలా చూడాలన్నారు. చీరల పంపిణీ చేయగానే సంబంధిత మహిళ అక్విటెన్స్ ను, ఫేషియల్ రికగ్నైజేషన్ వివరాలని పంపించాలని జిల్లా, మండల మహిళా సమాఖ్య అధ్యక్షులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సుధీర్, ట్రైని కలెక్టర్ హార్స్ చౌదరి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, మున్సిపల్ కమీషనర్ లు, సంబంధిత అధికారులు, జిల్లా , మండల సమాఖ్య అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి

**ఇందిరా గాంధీ కుటుంబం పూర్తిగా ప్రజాసేవకై ప్రాణాలర్పించారు**

**ఇందిరా గాంధీ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరం పాటుపడాలి**

**వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తూడి మెఘా రెడ్డి**

నీలగిరి వార్త నవంబర్ 19 వనపర్తి జిల్లా ప్రతినిధి

భారతదేశపు మొట్ట మొదటి మహిళా ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ దేశ అభివృద్ధి కోసం ఎన్నో సంస్కరణలు చేపట్టి నిరుపేదల అభ్యున్నతికి వెన్నుదన్నుగా నిలిచి ఉక్కు మహిళగా పేరుగాంచారని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం వనపర్తి పట్టణం ఇందిరా పార్క్ లో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు గరీబి హటావో అని నినందించి సీలింగ్ యాక్ట్ ను తీసుకువచ్చి భూమిలేని నిరుపేదలకు సాగు భూమిని అందించి నిరుపేదల అభ్యున్నతికి పాటు బడ్డారని ఎమ్మెల్యే పేర్కొన్నారు బ్యాంకులను జాతీయకరణ చేసి నిరుపేదలకు బ్యాంకు సేవలను అందుబాటులో తెచ్చారన్నారు. హరిత విప్లవం తీసుకొచ్చి పంటలు దిగుబడి పెంచి అన్నదాతల శ్రేయస్సు కోసం పాటుపడిన వ్యక్తి ఇందిరాగాంధీని ఆయన అన్నారు. ఇందిరా గాంధీ కుటుంబం పూర్తిగా ప్రజాసేవకై ప్రాణాలర్పించారని ఆయన అన్నారు. ధీరశాలి అయిన ఇందిరా గాంధీ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరం పాటుపడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, మాజీ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గాజులరామారం పద్మశాలి కార్తీకమాస వనభోజన మహోత్సవం విజయవంతం






**పద్మశాలి కార్తీకమాస వనభోజన మహోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ**

నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని గాజులరామారం డివిజన్ లో జరిగిన పద్మశాలి కార్తీకమాస వనభోజన మహోత్సవం నకు సూరారం కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారికి నిర్వాహకులు స్వాగతం పలికారు. కార్యక్రమ నిర్వాహకులు, ప్రజలు వారిని సాదరంగా ఆహ్వానించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం నిర్వాహకులు శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యనారాయణ మాట్లాడుతూ, పూర్వీకులు మన ప్రయోజనాలను కోరి అనేక ఆచారాలను, సంప్రదాయాలను ఏర్పరిచారని, సామూహిక జీవన విధానాన్ని అలవాటు చేసే వన భోజన కార్యక్రమం అలాంటిదేనని అన్నారు. వన భోజనాలకు వచ్చిన వారికి పేరుపేరునా మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఆ రోజుల్లో ప్రజలు ఆధ్యాత్మిక, సామాజిక ప్రయోజనాలను ఆశించి వన భోజనాలు జరుపు కునేవారని అన్నారు. కానీ కాల క్రమంలో కులాల వారీగా వన భోజనాలు జరుపు కునే ఆచారం వచ్చిందని తెలిపారు. ఒకరి కోసం అందరూ, అందరి కోసం ఒకరూ సహకరించుకుంటూ పోతే ప్రజల మధ్య సహృద్భావ సంబంధాలు పెంపొంది వసుదైక కుటుంబంగా వర్ధిల్లుతాతమనీ, సత్సంబంధాలు పెరిగి ఉన్నతంగా ఎదగడానికి తోడ్పడుతుందని స్పష్టం చేశారు. వన భోజనాలతో ప్రజల మధ్యసాన్నిహిత్యం పెరిగి, వైవాహిక సంభందాలతో కుటుంబ బంధాలు మరింత బలపడతాయని మంత్రి సత్యనారాయణ అన్నారు. వన భోజనాలను నిర్వహించుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. తనను ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పద్మశాలి సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షులరాలు గుంటుక రూప, పద్మశాలి సంఘం మహిళా పట్టణ అధ్యక్షురాలు పరండ్ల శారదా, పద్మశాలి సంఘం యూత్ రాష్ట్ర అధ్యక్షులు గుండేటి శ్రీధర్, గాజుల రామారం పద్మశాలి సంఘం నాయకులు సాయినాథ్ నేత, కస్తూరి బాలరాజు, తెలంగాణ సాయి, సినీయర్ జర్నలిస్ట్ లు ఈనాడు శ్రీనివాస్, టి రమేష్, బూరెలా ముకేశ్, దూలప్ప, శ్రీదేవి నాగభూషణం, పాండు, జి రాజశేఖర్,టాక్స్ శ్రీనివాస్, గోసిక్ శ్రీనివాస్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధి జయంతి వేడుకలు

**నివాళులు అర్పించిన ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు**

నీలగిరి వార్త, సూర్యాపేట:-

మాజీ ప్రధాని ఇందిరాగాంధీని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు అన్నారు. మాజీ ప్రధాని దివంగత ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం నందు పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఇందిరాగాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఇందిరాగాంధి తీవ్రవాదుల తూటాలకు బలైపోయారని , దేశం కోసం తన ప్రాణాలను అర్పించారని అన్నారు. పేదరిక నిర్మూలన కోసం గరిబి హటావో నినాదం ఇచ్చారని, దేశంలో పంటల ఉత్పత్తి పెంచడం కోసం హరిత విప్లవం, ఉద్యోగాల కల్పన కోసం పరిశ్రమల స్థాపన, బ్యాంకుల జాతీయకరణ భూసంస్కరణలు వంటి అనేక పథకాలు తీసుకొచ్చారని అన్నారు. బంగ్లాదేశ్ విముక్తి కోసం పాకిస్తాన్ తో యుద్ధం చేసిన ధీర వనిత ఉక్కుమహిళ ఇందిరాగాంధి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు



అంజద్ అలి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీరన్న నాయక్, దండు మైసమ్మ టెంపుల్ చైర్మన్ తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు చింతమల్ల రమేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, నాగుల వాసు, పందిరి మల్లేష్, కుందమల్ల శేఖర్,రావుల రాంబాబు,ఆలేటి మాణిక్యం, తన్వీర్, గండూరి రమేష్, సిరివెళ్ల శబరినాథ్, పంతంగి దశరథ, అన్నమయ్య రాము, బొజ్జ సంజయ్, ఉట్కూరు దివ్య, కనుకు వెంకన్న, సాజిద్, ఆయుబ్ ఖాన్, దైదా రవి తదితరులు పాల్గొన్నారు.

# వెల్ఫేర్ బోర్డు నిధులను దారి మళ్లించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**సి ఐ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు యల్క సోమయ్య గౌడ్.**

నీలగిరి వార్తహుజూర్ నగర్

రాష్ట్ర ఐక్య భవన నిర్మాణ కార్మిక సంఘాల పిలుపు మేరకు నవంబర్ 28న, సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద,డిసెంబర్ 5న,హైదరాబాద్ లేబర్ కమిషనర్ కార్యాలయం ఎదుట జరగనున్న ధర్నాలకు మద్దతుగా సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో బుధవారం సి ఐ టి యు కార్మికుల ఆధ్వర్యంలో భారీ బైక్ నిర్వహించారు.ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం సి ఐ టి యు అనుబంధ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యల్క సోమయ్య గౌడ్ మాట్లాడుతూ నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని తన ఆందోళన వ్యక్తం చేశారు. వెల్ఫేర్ బోర్డు నిధులను 346 కోట్ల రూపాయలను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చారని,కార్యాలయ సుందరీకరణ, ఫర్నిచర్,ఇతర అవసరాల పేరుతో బోర్డు నిధులను దారి మళ్లించిన అధికారులపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో సెస్సు పగడ్బందీగా వసూలు చేసి కార్మికుల సంక్షేమ కార్యక్రమాలకే వినియోగించాలని సోమయ్య గౌడ్ డిమాండ్ చేశారు.ఇటీవల బోర్డు నుండి వెలువడిన జీఓ నెంబర్ 12ను సవరించి ప్రమాద మరణానికి 10 లక్షల రూపాయలు,సహజ మరణానికి 5 లక్షల రూపాయలు, కార్మికుల పిల్లల పెళ్లి,ప్రసవం వంటి సందర్భాలకు ఒక్కో సాయంగా 1 లక్ష రూపాయలు అందించలని,నిధులన్నీ ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా కాకుండా వెల్ఫేర్ బోర్డు ద్వారా నేరుగా సంక్షేమ పథకాలు కార్మికులకు అందించాలని, కార్మి కులకు ప్రయోజనం లేని సి ఎస్ సి



సంస్థ హెల్త్ పరీక్షలను వెంటనే రద్దు చేయాలని అన్నారు. కార్మికులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని,60 సంవత్సరాలు నిండిన ప్రతి నిర్మాణ కార్మికుడికి 9,000 వేల రూపాయలు పెన్షన్ అమలు చేయాలని,పెండింగ్ క్లెయిమ్‌లకు వెంటనే నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు యల్క సోమయ్య గౌడ్.ఈ ర్యాలీలో ఎ ఐ టి యు సి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జెట్టి ప్రసాద్,బండి భాస్కర్,సి ఐ టి యు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు లకావత్ బాలాజీ నాయక్, జిల్లా కమిటీ సభ్యులు జంజనం కోటేశ్వరరావు,ధనావత్ నెహ్రూ,షేక్ నాగుల్ మేరా,షేక్ ముస్తఫా, పల్లపు రామకృష్ణ,షేక్ నాగుల మీరా, నకరికంటి అంజయ్య, కంచుపాటి రాంబాబు, డి.శ్రీను,అస్సాం సాయిబు, ఏడుకొండలు, రుతమ్మ, పార్వతి, సక్కు, నాగేంద్రబాబు, రాజేష్, రంగా తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాల సహకారంతో మహిళలు ఉద్యోగ సాధనలో విజయం సాధించాలి

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు**

నీలగిరి వార్త, సూర్యాపేట:-

గ్రంథాలయాల సహకారంతో మహిళలు ఉద్యోగ సాధనలో విజయం సాధించాలని అందుకు పట్టుదలతో కృషి చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. జిల్లా గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా జిల్లా గ్రంథాలయంలో బుధవారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా పాఠకులు గ్రంథాలయ ఆవరణలో ముగ్గురు వేశారు. మహిళల విద్య, మహిళా సాధికారికత మహిళల హక్కులను ప్రతిబింబించే విధంగా ముగ్గులను వేశారు. ఈ కార్యక్రమంలో సరస్వతి మాత మరియు ఇందిరాగాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, కార్యదర్శి బాలమ్మ మాట్లాడుతూ నేడు ప్రభుత్వం పురుషులతో సమానంగా మహిళలకు విద్య ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని కాబట్టి మహిళలు తాము ఎంచుకున్న రంగంలో ఎదగాలని వారు ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాఠకులు మాట్లాడుతూ గ్రంథాలయం ఉద్యోగ నియామక పరిక్షలు వ్రాసే వారికి చదువుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని, తాము రోజుకు 12 గంటలు గ్రంథా లయంలో పుస్తకాలు చదువుతూ, ఉద్యోగ సాధన కోసం ప్రయత్నం చేస్తున్నామని ఈ విధంగా అనేక వసతులు కల్పిస్తున్న గ్రంథాలయ చైర్మన్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పదవి విరమణ చేసిన గ్రంథాలయ ఉద్యోగులు ఎల్లమ్మ అటెండర్, లలితాదేవి లైబ్రేరియన్, వీరస్వామి లైబ్రేరియన్ లను ఘనంగా సన్మానించారు. మహిళా దినోత్సవం సందర్భంగా ముగ్గురు పారిశుధ్య కార్మికులను సన్మానించారు. అనంతరం నిర్వహించిన కుర్చీ ఆటలో గ్రంథాలయ పాఠకులు ఉత్సాహంతో పాల్గొన్నారు. కార్యక్రమంలో స్ఫూర్తి క్లబ్ సభ్యులు అడ్వకేట్ రమాదేవి, ఆండాళ్, ప్రమీల, లైబ్రేరియన్లు శ్యాంసుందర్ రెడ్డి విజయభాస్కర్, రంగారావు, సృజన, ఉపాధ్యాయురాలు సుమతి పుష్పలీల, రోజా రమణి తదితరులు పాల్గొన్నారు





# ప్రపంచం చూపు కమ్యూనిజం వైపే

# బస్సు ప్రచార జాత కార్యక్రమంలో మాట్లాడిన

## ఎమ్మెల్సీ నెల్లికంటిసత్యం

గట్టుప్పల్ ,నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 19::

ప్రపంచంలోని ప్రజల చూపు కమ్యూనిజం వైపు చూస్తుందని ఎమ్మెల్సీ, సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. దేశంలో అనేక పోరాటాల త్యాగాలతో పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగా పేద ప్రజల పక్షాన నిలబడిన పార్టీ సిపిఐ పార్టీనని ఆయన అన్నారు. ఈనెల 15న, గద్వాల నుండి ఖమ్మం వరకు ప్రారంభమైన ప్రచార బస్సు జాత బుధవారం మునుగోడు నియోజకవర్గం లోని మునుగోడు గట్టుపల్ మీదుగా కొనసాగింది. ఆయా మండలాల్లో మండల సమితి ఆధ్వర్యంలో బైకు ర్యాలీతోస్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన చట్టాల కోసం నిరంతరం సిపిఐ పోరాటాలు నిర్వహించిందని అన్నారు. రాష్ట్రంలో సాగునీరు ప్రాజెక్టుల కోసం సిపిఐ చేసిన అలుపెరుగని పోరాటాలతోనే సాగునీటి ప్రాజెక్టులు సాధించామని, డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా చేపట్టిన ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా మునుగోడు, గట్టుప్పల్ లో నిర్మించ తలపెట్టిన ఫార్మా కంపెనీల అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతు కష్టపడి పండించిన పత్తిని ఎకరానికి 12 క్వింటాల అమ్మవలసి ఉండగా.. కేంద్ర ప్రభుత్వం 7 క్వింటాళ్లకే పరిమితం చేసి మిగిలిన పత్తిని పరోక్షంగా



దళారులకు అమ్మేలా చేస్తూ వారిని ప్రోత్సహిస్తుందని ఆరోపించారు. కష్ట జీవుల సమస్యల పరిష్కారానికై సిపిఐ గర్జించే గొంతుక నిలబడుతుందని అన్నారు. సిపిఐ100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఖమ్మంలో నిర్వహించి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ, ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షుడు కె.శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురుజ రామచంద్రం, బుల్గురి నరసింహ,తీర్పారి వెంకటేశ్వర్లు, సురిగి చలపతి,మండల కార్యదర్శి భీమనపల్లి రమేష్, చాపల శ్రీనివాస్, రాపోలు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈఎల్వి భాస్కర్ ఫౌండేషన్ అండగా ఉంటుంది

## - డైరెక్టర్ ఇరుగుదెండ్ల అశోక్

గట్టుప్పల్ ,నీలగిరి వార్త ప్రతినిధి ,నవంబర్ 19:

గట్టుప్పల్ మండల కేంద్రానికి చెందిన పగిళ్ల శంకరయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చైర్మన్ ఇరుగు దిండ్ల భాస్కర్ నిరుపేద కుటుంబానికి చెందిన వీరికి బుధవారం సంస్థ డైరెక్టర్ అశోక్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. పిల్లల చదువులకు, ఇంటి నిర్మాణానికి ఫౌండేషన్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అదేవిధంగా క్వింటాల్ బియ్యాన్ని అందజేశారు. వీరి వెంట గోరిగే శంకర్, బండమీది కిరణ్, పెదగాని మనోజ్, పగిల్లశంకరయ్య,వెంకటయ్య,పెదగాని నాగరాజు ప్రవీణ్ రెడ్డి, మాధగని సందీప్, మకం అజయ్,బొట్ట శ్రవణ్,బండారు నరేష్,దుబ్బాక వెంకట్, డీజె మహేష్ సాయిబాబా,వెంకటేశం తదితరులు ఉన్నారు.



# ఎండిఆర్.డి యూఎస్ఏ సాధించిన బుడగబోయిన వెంకన్నకు ఘన సన్మానం

**స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపి అభినందించిన బ్రాంచ్ పలు యూనియన్ నాయకులు మరిన్ని విజయాలు సాధించాలని కోరిన ఎల్ఐసి ఏజెంట్లు ఎస్బిఎమ్**

దేవరకొండ నీలగిరి వార్త

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా దేవరకొండ బ్రాంచ్ లో 2026 సంవత్సరానికి బ్రాంచి లో మొట్టమొదటి ఎం డి ఆర్ టి (యు ఎస్ ఏ) సాధించినబుడిగబోయిన వెంకన్నని బుధవారం బ్రాంచ్ కార్యాలయంలో ఘనంగా శాలువాతో సన్మానించి అభినందిస్తూ స్వీట్లు పంచారు.యూఎస్ఏ లో జరిగే కన్వెన్షన్ కు అర్హత సాధించిన బుడిగబోయిన బి వెంకన్న సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ రాము చౌహన్ ,బ్రాంచి సిబ్బంది మరియు ఏజెంట్ మిత్రులు ,నాయకులు సన్మానించారు. వెంకన్న సాధించిన విజయానికి అందరూ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇలాంటి విజయాలు భవిష్యత్తులో ఇంకా ఎన్నో సాధించాలని కోరుకున్నారు. డెవలప్మెంట్ ఆఫీసర్ పి.శంకర్ ని కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సిబ్బంది,డెవలప్మెంట్ ఆఫీసర్లు,ఏజెంట్ మిత్రులు తదితరులు పాల్గొనడం జరిగింది.




# లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థుల సౌకర్యార్థం వీల్ చైర్లు అందజేత

**ప్రిన్సిపాల్ తండ్రి జ్ఞాపకార్థం వీల్ చైర్స్ అందజేత**

దేవరకొండ నీలగిరి వార్త

దివ్యాంగ విద్యార్థులు అందరితో సమానంగా విద్యను అభ్యసించి నిటారుగా నిలబడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ నల్ల మాద నారాయణరెడ్డి అన్నారు. దేవరకొండ పట్టణంలోనిఎం కె ఆర్ డిగ్రీ కళాశాల (అటానమస్) లోని దివ్యాంగ విద్యార్థుల సౌకర్యార్థం వీల్ చైర్ లను కళాశాల ప్రిన్సిపాల్ లయన్ రామావత్ రవి గారి తండ్రిగారైన పిత్య నాయక్ జ్ఞాపకార్థం ఆయన అందించారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు విద్యతో పాటు ఇలాంటి సేవా కార్యక్రమాలను లయన్స్ క్లబ్ ద్వారా నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లకుమారపు మల్లయ్య జెడ్ సి వనం శ్రీనివాసులు,లయన్ కంటి ఆసుపత్రి చైర్మన్ లయన్ సముద్రాల ధనంజయ ,ఎం జె ఎఫ్ గాజుల రాజేష్ ,చీదెళ్ళవెంకటేశ్వర్లు ,ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహన్, సముద్రాల ప్రభాకర్, నీల బుచ్చయ్య, బొడిగ వెంకటయ్య ముదిరాజ్, దినేష్, శివకృష్ణ, పగిడిమర్రి శ్రీనివాసులు అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి

**చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ రావు,టి పి సి సి రాష్ట్ర మాజీ జాయింట్ సెక్రటరీ ఎండి.అజీజ్ పాషా.**

నీలగిరి వార్తహుజూర్ నగర్

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని బుధవారం భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున రావు, ఇతర ప్రముఖులు మాట్లాడుతూ ఇందిరా గాంధీ భారత రాజకీయాల్లో ధైర్యానికి ప్రతీకని,దేశ ప్రయోజనం కోసం కఠినమైన నిర్ణయాలు తీసుకున్న నాయకురాలు ఇందిరా గాంధీ అని అన్నారు.సాధారణ ప్రజల జీవితం మెరుగుపడాలనే సంకల్పంతో పనిచేసిన భారతదేశ తొలి ప్రధాని ఇందిరా గాంధీ అని,దేశాన్ని ఒక దిశలో నడిపించడానికి అవసరమైన నిబద్ధత,స్పష్టత,క్రమశిక్షణ ఆమె దగ్గర ఉండేవని,ఇందిరా గాంధీ చూపిన ధైర్యం,నిర్ణయ సామర్థ్యం మనందరికీ మార్గదర్శకం కావాలని కోరారు.ప్రజల తరపున ఇందిరా గాంధీకి ఘన నివాళులు అర్పించారు.ఎన్నో నూతన సంస్కరణలు తీసుకు వచ్చి దేశ అభ్యున్నతికి దోహదపడిన ఉక్కు మహిళ ఇందిరాగాంధీ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జక్కుల మల్లయ్య,బొడ్డు గోవిందరావు,మజీద్ భాయ్,గంజి శివ,కోల మట్టయ్య,ముషం సత్యనారాయణ,ఉప్పల వెంకటేశ్వర్లు, చిట్యాల అమర్నాథ్ రెడ్డి,మేళ్లచెరువు ముక్కంటి,ెండ్డి, వీరయ్య,రాయల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐ మాస్ లైన్ పార్టీ అధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ శ్రీజకు వినతి పత్రం

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం...**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి కమ్యూనిటీ హెల్త్ కేర్ సెంటర్ నందు స్కానింగ్ వంటి సేవలు అందించాలని సిపిఐ మాస్ లైన్ పార్టీ అధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ శ్రీజకు వినతి పత్రం అందజేయడం జరిగింది. ప్రతి రోజువేయ్యి మందికి పైగా రోగులకు వైద్య సేవలు అందుతున్నయి ఇక్కడ వైద్యసేవలుపొందుటకు గాను సూర్యాపేట జిల్లా పక్కమండలలనుండి కూడారోగులు వచ్చి ఈ హాస్పిటల్ నందు మెరుగైన వైద్య సేవలు పొందుతున్నారు.కావున ఇలాంటి పరిస్థితిలలో కలిసిఉండడంవలన డాక్టర్స్ కి కూర్చొవాడినికి కూడా సరిగ్గా రూం వసతులు లేక నిల్చొని రోగులను పరీక్షలు చేయావలిసివస్తుంది. నందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సెంటర్ కలిసి ఉండడం వలన వైద్యులు సమయం పాటించకుండా డ్యూటీ కి హాజరైతున్నారు దీనివలన రోగులకు ప్రసూతి మహిళలు తీవ్రంగాఇబ్బందులుఎదుర్కొంటూన్నారు కావున ఈరెండు కేంద్రం లను విడివిడిగా ఏర్పాటు చేసి స్కానింగ్ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయగలరని కోరినారు ఈ కార్యక్రమం లో మాస్ లైన్ డివిజన్ నాయుకులు పగిడికత్తుల రామదాస్, నామాల ఆజాద్, చిర్రబిక్ష పగిడికత్తుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు..



## ఎలక్ట్రికల్ బస్ లకు స్థల కేటాయింపునకు చర్యలు

నగర మేయర్ గుండు సుధారాణి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఎలక్ట్రికల్ బస్ లకు స్థల కేటాయింపునకు చర్యలు చేపట్టనున్నట్లు నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు.బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో ఆర్ టి సి అధికారులు ఇంజనీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పాల్గొని సమర్థవంతం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ పీఎం ఈ-బస్ సేవ లో భాగంగా వరంగల్ నగరానికి 100 ఎలక్ట్రికల్ బస్సులు మంజూరు చేయడం జరిగిందని వాటి నిర్వహణ కు ఒక డిపో అవసరం అని ఇందుకోసం సుమారు 10 ఎకరాల స్థలం ,వాహనాలను నిలపడానికి (పార్కింగ్), ఛార్జింగ్ స్టేషన్ ల ఏర్పాటు కు అవసరం అని అంతే కాకుండా ఇట్టి నిర్వహణకు రూ.10 కోట్లు అందజేస్తుందని ఇందుకోసం గతం లో ఆర్ టి సి వారు బల్దియా కు లెటర్ రాయడం జరిగిన నేపథ్యం లో సమావేశం ఏర్పాటు చేసి చర్చించడం జరిగిందని నగరం లో ఇందుకు అనువైన స్థలం కోసం క్షేత్ర స్థాయి లో పర్యటించి గుర్తిస్తామని ఈ సందర్భం గా మేయర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎస్ ఈ సత్యనారాయణ ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఆర్ టి సి ఆర్ఎం విజయ భాను డిపో మేనేజర్ ధరం సింగ్ ఈ ఈ మాధవి లత ఏ ఈ సరిత డిప్యూటీ ఆర్ ఎం భాను కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ ను అభినందించిన జిల్లా ఇంచార్జి మంత్రి

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.

జల సంరక్షణ కేటగిరి- 2 లో అవార్డు స్వీకరించిన కలెక్టర్...

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

దక్షిణ భారతదేశంలో జల సంరక్షణ కేటగిరి- 2 లో వరంగల్ జిల్లా కు మొదటి స్థానం దక్కిన నేపథ్యం లో డిల్లీ లో నిర్వహించిన కార్యక్రమం లో అవార్డు తో పాటు రూ. కోటి దక్కించుకొని అవార్డు స్వీకరించిన తరుణం లో బుధవారం హైదరాబాద్ లో ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు, రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రి జిల్లా కలెక్టర్ ను అభినందించి శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడుతూ జిల్లాలో జల సంరక్షణ చర్యలను విజయవంతం గా చేపట్టి రాష్ట్రానికి ప్రతిష్ఠ తెచ్చారని ప్రశంసించారు.జల వనరుల పరిరక్షణకు మరింత కృషి చేస్తూ ఆదర్శంగా నిలవాలని మంత్రి ఆకాంక్షించారు.



# సామినేని హత్య'పై దశలవారీ పోరాటాలు

నిందితుల అరెస్ట్ కు 25న నిరసన దీక్ష - ఇది ముమ్మాటికీ రాజకీయ హత్యే..!

రాష్ట్రవ్యాప్త ఉద్యమాలకు పార్టీల నిర్ణయం - సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

హాజరైన బీఆర్ఎస్, సీపీఐ, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్, న్యూడెమోక్రసీ నేతలు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 19:**

చింతకాని మండలం పాతర్లపాడు గ్రామ మాజీ సర్పంచ్, సీపీఐ(ఎం) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు సామినేని రామారావు హత్యకేసు విచారణ పక్కదోవ పట్టేలా సాగుతోందని, ఘటన జరిగి 20 రోజులైనా నిందితులను అరెస్టు చేయటంలో పోలీసుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ 25వ తేదీన దీక్ష చేపట్టాలని వివిధ పార్టీలు, ప్రజాసంఘాల నేతలు పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) మధిర డివిజన్ కమిటీ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు అధ్యక్షతన ఖమ్మంలోని సుందరయ్య భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి (బీర్ఎస్, సీపీఐ, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్, న్యూడెమోక్రసీ, వివిధ ప్రజాసంఘాల నేతలు హాజరయ్యారు. రామారావు హత్యపై దశలవారీ పోరాటాలు చేపట్టాలని నిర్ణయించారు. రాష్ట్రవ్యాప్తంగా సమష్టి ఉద్యమానికి పిలుపునిచ్చారు.

**కుట్రపూరిత కోణంలో విచారణ: పోతినేని సుదర్శన్ రావు**

కుట్రపూరిత కోణంలో రామారావు హత్య కేసు విచారణ సాగుతోందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ఆరోపించారు. హత్య జరిగిన అక్టోబర్ 31వ తేదీన రామారావు సతీమణి స్వరాజ్యం ఫలానా వారు ఈ హత్యకు పాల్పడ్డారని పోలీసులకు ఫిర్యాదు చేసినా హంతకులను, కుట్రపన్ని హత్య చేయించిన వారిని ఇంతవరకూ అరెస్టు చేయలేదన్నారు. పోలీసు విచారణ హంతకులను, హత్యకు కుట్రదారులను పట్టుకునే పద్ధతిలో కాకుండా రామారావు కుటుంబం పైనో, ఆయన జీవితకాలం విశ్వసించిన పార్టీపైననో నేరం మోపే పద్ధతిలో సాగుతోందన్నారు. పిటిషన్ లో పేర్కొన్న నేరస్తులను ఇప్పటి వరకూ ఒక్కసారి కూడా విచారించలేదన్నారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఒత్తిడి వల్ల నిందితుల నిర్ధారణలో జాప్యం జరుగుతోందన్నారు. నిందితులు అధికార పార్టీకి చెందిన వారు కావటంతో కేసు విచారణ సరిగా చేయకుండా పోలీసులు నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రామారావు హంతకులను వెంటనే అరెస్టు చేయని పక్షంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు పిలుపునిస్తామని, ఈ నిరసనలకు కలిసి రావాల్సిందిగా ఆయా పార్టీల నేతలకు పోతినేని విజ్ఞప్తి చేశారు.

**కిరాయి హత్యల సంస్కృతి ప్రమాదకరం : తాతా మధుసూదన్**

కిరాయి హత్యల సంస్కృతిని ఆదిలోనే తుంచకపోతే మిగతాపార్టీల నాయకులకూ ప్రమాదమని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ ఆందోళన వ్యక్తం చేశారు. రామారావు హత్యను రాష్ట్ర సమస్యగా పరిగణించి తీవ్రంగా ఖండించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ భావ ఘర్షణకు మాత్రమే ప్రాధాన్యం ఇస్తుంది తప్ప భౌతిక దాడులకు తమపార్టీ మద్దతు ఉండదన్నారు. హత్య జరిగి 20 రోజులైనా నిందితులను అరెస్టు చేయకపోగా.. పక్కదోవ పట్టేలా విచారణ సాగిస్తున్న పోలీసు అధికారులను బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. మధిర, పాలేరు నియోజకవర్గంలో అక్రమ పద్ధతుల్లో కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. ఉపముఖ్యమంత్రి సతీమణి మల్లు నందిని షాడో ఎమ్మెల్యేగా వ్యవహరిస్తున్నదన్నారు. విచారణలో జాప్యం ప్రభుత్వ, పోలీసుయంత్రాంగానికి సిగ్గు చేటన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులుండి ఓ మంచి మనిషిని పొట్టన పెట్టుకున్న నిందితులను అరెస్టు చేయలేకపోతుండటాన్ని తప్పు బట్టారు. రామారావు హత్యోదంతంపై చేసే ఎలాంటి కార్యక్రమాలకైనా బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు.

**ఇదీ ముమ్మాటికీ రాజకీయహత్యే: సండ్ర వెంకటవీరయ్య**




రామారావుది ముమ్మాటికీ రాజకీ యహత్యేనని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. కిరాయి హత్యల సంస్కృతిని ఖండించాల్సిందేనన్నారు. మధిర నియోజకవర్గంలోనే మరో హత్యో దంతం గోవిందాపురం కేసు విచారణ ట్రయల్ రన్ జరుగుతుంటే పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను తప్పించటాన్ని బట్టి అధికారపార్టీ కేసుల విచారణను ఏరకంగా పక్కదోవ పట్టిస్తుందో అర్థం చేసుకోవచ్చన్నారు.

**న్యాయబద్ధ విచారణ చేయాలి : లింగాల కమలరాజ్**

రాజకీయ హత్య కాదేమో..! అని ప్రజలను నమ్మించే ధోరణిలో కాంగ్రెస్ తీరు ఉందని జక్సీ మాజీ చైర్మన్ లింగాల కమలరాజ్ ఆరోపించారు. ఈ కేసు విచారణ న్యాయబద్ధంగా సాగటం లేదన్నారు. తలైవీ (భట్టి సతీమణి) మెప్పు కోసం పోలీసు యంత్రాంగం పని చేస్తోందన్నారు. ఉన్నత రాజకీయ నాయకునిగా వేషం ఉంటే సరిపోదు... దాని వెనుక ఉన్న ద్వేషానికి నిదర్శనమే మధిర నియోజకవర్గంలో సాగుతున్న హత్యల పరంపర అని వ్యాఖ్యానించారు.

**పక్కదారి పట్టేలా విచారణ: దండి సురేష్**

రామారావు హత్యకేసు పక్కదారి పట్టేలా విచారణ సాగుతోందని సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఆరోపించారు. రామారావు హత్యను తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. కేసు విచారణలో పోలీసు, ప్రభుత్వయంత్రాంగం తీరు అనుమానించేలా ఉందన్నారు.

**విచారణలో ఉద్దేశపూర్వక జాప్యం: గోకినేపల్లి వెంకటేశ్వర్లు**

అధికారపార్టీ ఒత్తిడికి తలొగ్గి నిందితులను పట్టుకోవటంలో పోలీసులు ఉద్దేశపూర్వక జాప్యం చేస్తున్నట్టుగా కనిపిస్తోందని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు ఆరోపించారు. ఆధిపత్యం కోసం హత్యచేసినట్టు స్పష్టంగా కనిపిస్తున్నా.. ఇలా రాజకీయ హత్యకాదని అంటే మరి ఎలాంటి హాల్యో నిరూపించాల్సిన బాధ్యత ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క పైనే ఉందన్నారు.

**హత్యలతో కమ్యూనిస్టుల వెనక్కు నెట్టలేరు : లక్ష్మీనారాయణ**

రాజకీయ హత్యకాకపోతే మకేంటనేది? నిరూపించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని సీపీఐ(ఎంఎల్ ) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ ప్రశ్నించారు. హత్యలతో కమ్యూనిస్టులను వెనక్కునెట్టలేదని అన్నారు. మధిర నియోజకవర్గంలో ఇరుగుతున్న హత్యలకు భట్టి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సామినేని రామారావు కుమారుడు విజయ్, టీడీపీ జిల్లా నాయకులు కేతినేని హరీశ్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాచెర్ల భారతి, బండి రమేశ్, కళ్యాణం వెంకటేశ్వరరావు, వై.విక్రమ్, బొంతు రాంబాబు, మాదినేని రమేశ్. యర్రా శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, సీనియర్ నాయకులు ఎం. సుబ్బారావు. ఎన్డీ నేతలు పరకాల లక్ష్మి, ముత్యాలు, జాన్ రెడ్డి, బచ్చలకూర రఘాన్సీ, కొల్లేటి నాగేశ్వరరావు, పీడీఎస్ యూ నాయకులు వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ గుమ్మంలో శతాబ్ది సంబురం

బూటకపు ఎన్ కౌంటర్లను నిలిపి వేయాలి

21న జిల్లాకు శతాబ్ది ఉత్సవ ప్రచార జాతా

నగర సమావేశంలో బాగం హేమంతరావు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి రినవంబర్ 19:**

ప్రజా ఉద్యమాల గుమ్మం ఖమ్మంలో శతాబ్ది ఉత్సవ ముగింపు సంబురాలు జరుగుతున్నాయని ఇవి కమ్యూనిస్టు పార్టీ పురోభివృద్ధికి, భవిష్యత్తు ప్రజా ఉద్యమాలకు దోహదం కానున్నాయని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. సభలకు సంబంధించి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఖమ్మం నగర సమితి సమావేశం బుధవారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో జానిమియా అధ్యక్షతన జరిగింది. సభలో హేమంతరావు మాట్లాడుతూ లక్షలాది మంది ప్రజలను కదిలించేందుకు శ్రేణులు పని చేస్తున్నాయని ఇంటింటికి సభ సందేశాన్ని అందజేస్తున్నామన్నారు. దేశంలో జరుగుతున్న బూటకపు ఎన్ కౌంటర్లను వెంటనే నిలిపి వేయాలని ఆయన డిమాండ్ చేశారు. దశాబ్దాల పాటు ప్రజల కొరకు పని చేసిన వారిని పట్టుకొచ్చి కాల్చి చంపుతున్నారని హేమంతరావు ఆరోపించారు. మావోయిస్టు ఏరివేత పేరుతో కేంద్ర ప్రభుత్వం హింసాపూరిత చర్యలకు పాల్పడి మానవత్వాన్ని మంటగలుపుతుందన్నారు. ప్రభుత్వ వ్యతిరేక చర్యలకు పాల్పడిన వారు దొరికితే విచారించి చట్టం ద్వారా శిక్షించాలని అంతే కానీ అడవుల్లోకి తీసుకెళ్లి ఎన్ కౌంటర్ల పేరుతో హతమార్చే హక్కు ఎవరిచ్చారని హేమంతరావు ప్రశ్నించారు. కార్పొరేట్ల కనుసన్నల్లో మోడీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రకృతి సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టే నేపంతో అడవుల నుంచి మావోయిస్టులను తరిమేస్తున్నారన్నారు. మడివి హిడ్మా సహా ఇటీవల జరిగిన ఎన్ కౌంటర్లన్నింటిపైన న్యాయ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. అపరిపక్వతతో కొందరు బిజెపి నాయకులు రెచ్చగొట్టే ప్రకటనలు చేస్తున్నారని సమాజం పట్ల మావోయిస్టు ఉద్యమం పట్ల అవగాహన లేని మాటలు




మాట్లాడుతున్నారని ఎర్రజెండాలను తుల నాడే ప్రయత్నం చేయడం మానుకోకపోతే ప్రజలే తగు రీతిలో బుద్ధి చెబుతారని ఆయన అన్నారు.

**21న ప్రచార జాతా :**

ఈనెల 21న సిపిఐ ప్రచార జాతా ఖమ్మంలోకి రానుందని హేమంతరావు తెలిపారు. ఈనెల 15న మహబూబ్ నగర్ జిల్లా గద్వాల్లో ప్రారంభమైన రెండవ జాతా, నవంబర్ 21న ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలోకి ప్రవేశించనుందన్నారు. నేలకొండపల్లి, ముదిగొండ, ఖమ్మం, వివిపాలెం, కొణిజర్ల, వైరా, తల్లాడ, ఏన్కూరు మీదుగా కొత్తగూడెం జిల్లాలోకి ప్రవేశిస్తుందన్నారు. దారి పొడవునా ప్రధాన కేంద్రాల్లో సభలు జరుగుతాయని హేమంతరావు తెలిపారు. ఈ జాతాకు శాసన మండలి సభ్యులు నెల్లికంటి - సత్యం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నర్సింహా నేతృత్వం వహిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు మహ్మద్ సలాం, జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, ఏనుగు గాంధీ, యానాలి సాంబశివరెడ్డి, ఏరియా కార్యదర్శులు నూనె శశిధర్, వరదా నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## "చలో" హైదరాబాద్

# గీత పనివారల రాష్ట్ర సదస్సు జయప్రదం కోరుతూ పోస్టర్ ఆవిష్కరణ

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 19:**

గీత వృత్తిదారుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర గీత పనివారల సంఘం ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీన నిర్వహించే రాష్ట్రస్థాయి సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ ఖమ్మం జిల్లా గీత పనివారల సంఘం ఆధ్వర్యంలో బుధవారం పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గీత పనివారల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తొండల సత్యనారాయణ, దూసరి శ్రీరాములు మాట్లాడుతూ గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయక ప్రభుత్వం మోసం చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు చెల్లించాల్సిన రు. 13 కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, గీత వృత్తి రక్షణ, వృత్తిదారుల సంక్షేమం, ఆధునికరణ వన పెంపకానికి పది ఎకరాల భూమిని కేటాయించాలని వారు పేర్కొన్నారు. గీత వృత్తిదారులందరికీ సేఫ్టీ కిట్స్ పంపిణీ చేయాలని, రాష్ట్రంలోని గీత సహకార సంఘాలన్నిటికీ సహకారం అందించాలని, రాజ్యాంగ సవరణ ద్వారా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తక్షణమే అమలు చేయాలని తదితర సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్రస్థాయి సదస్సును నిర్వహిస్తున్నట్లు ఈ సదస్సుకు ముఖ్య అతిధులుగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం



ప్రభాకర్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బొమ్మగాని ప్రభాకర్, డి.జి సాయిలు గౌడ్, పల్లె లక్ష్మణ్ గౌడ్, సదానంద గౌడ్, టి. వెంకట్ రాములు, అంబాల నారాయణ గౌడ్ తదితరులు పాల్గొంటారని జిల్లా వ్యాప్తంగా గీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గీత పనివారల సంఘం జిల్లా నాయకులు చేబ్రోలు ఇంద్రసేన, బంధం నాగేశ్వరరావు,చింతల వాసు మట్టా కాలేష్, మట్టా సైదా తదితరులు పాల్గొన్నారు.

# భారత దేశ తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ

### ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి**

**నవంబర్ 19:**

దేశంలో తొలి మహిళా ప్రధాని గా ఇందిరా గాంధీ ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గాప్రసాద్ అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఇందిరా గాంధీ జయంతిని పురస్కరిం చుకుని ఆమె చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరా గాంధీ సేవలను కొనియాడారు. నాటి నుండి కూడా కాంగ్రెస్ పార్టీ మహిళా సాధికారతకు కట్టుబడి ఉందని అందులో భాగంగానే నేడు మన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని పథకాలకు మహిళా పేరుతోనే పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. అంతే కాకుండా ఇందిరమ్మ జయంతి సందర్భంగా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మహిళకు ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, శాసనమండలి మాజి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, నగర కాంగ్రెస్ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, రాష్ట్ర ఓబీసీ సెల్ నాయకులు వడ్డేబోయిన నరసింహారావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, పి సి సి సభ్యులు వడ్డే నారాయణరావు, పుచ్చకాయల వీరభద్రం, ఏ ఐ సి సి సేవాదళ్ కో ఆర్డినేటర్ చోటా బాబా, జిల్లా కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, రాపర్తి శరత్, కన్నం వైష్ణవిప్రసన్న కృష్ణ, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, నగర కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ అబ్బాస్ బేగ్, గడ్డం వెంకటయ్య, బీరెడ్డి రమేష్, నూకారపు వేంకటేశ్వరరావు, కాళంగి కనక రాజు, జహీర్, జాకీర్ హుస్సేన్, యాస బోయిన శ్రీశైలం, రాంబాబు, కొంటె ముక్కల నాగేశ్వరరావు, కిలారి అనిల్, భూక్యా సురేష్ నాయక్, వసీం, మహమూద్, బెజ్జం గంగాధర్, లింగాల రవికుమార్, జాని, ఫరీద్ ఖాద్రి, భవానీ, సుకన్య, లక్ష్మీ, ఉమాదేవి, శ్రీధర్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# శ్రీ భద్రకాళి అమ్మవారి దేవస్థానం హుండీ లెక్కింపు





### 65,93,481 ఆదాయం.

**వరంగల్,నీలగిరి వార్త ప్రతినిది**

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానం హుండీలు విప్పి లెక్కింపు జరుపగా రూ.ఎం 65, 93,481=00 ఆరవై ఐదు లక్షల తొంభై మూడు వేల నాలుగు వందల ఎనభై ఎక్క రూపాయలు ఆదాయం సమకూరినది. అట్టి ఆదాయము యూనియన్ బ్యాంక్, కె.ఎం.సి బ్రాంచినందు జమచేయనైనది. విదేశీ కరెన్సీ 2483 యూ.ఎస్.ఏ డాలర్లు, 55 ఆస్ట్రేలియా డాలర్లు, 10 సింగపూర్ డాలర్లు, 15 యూ.ఏ. ఈ దిరమ్స్ మరియు 3 ఖతర్ సెంట్రల్ బ్యాంక్ రియాల్స్ లభించారు. హుండీలో వెళ్ళినటు వంటి మిశ్రమ బంగారం వెండి తిరిగి హుండీలో వేయనైనది. ఈ హుండీ కార్యక్రమానికి పర్యవేక్షకులుగా శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం, కురవి కార్యనిర్వహణాధికారి శ్రీ సత్యనారాయణ, దేవాలయ చైర్మన్ డా.ఎం బి. శివసుబ్రహ్మణ్యమ్, ధర్మకర్తలు శ్రీ టి. వీరన్న, కటకం రాములు, నార్ల సుగుణ, మోతుకూరి మయూరి, జారతి వెంకటేశ్వర్లు, తొగరు క్రాంతి, మూగ శ్రీనివాస్ రావు, ఈ.ఓ ఏ.సి రామల సునీత ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు శ్రీ లక్ష్మి శ్రీనివాస సేవా ట్రస్ట్ అధ్యక్షులు జి. కృష్ణారెడ్డి శ్రీ లక్ష్మి వెంకటేశ్వర సేవా సమితి అధ్యక్షులు శ్రీ జి. నవీన్ ఆధ్వర్యంలో సభ్యులు 100 మంది దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు బుధవారం అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ తదితరులున్నారు. సాయంకాలం కార్తీక దీపోత్సవం కార్యక్ర మం సందర్భంగా ఈ. ఓ నారీమణులు దీపోత్సవం నిర్వహించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా భక్తులను ఎంతగానో ఆకర్షించింది.

# నగరాన్ని ఆరోగ్య నగరంగా తీర్చిదిద్దడమే ధ్యేయం

### నగర మేయర్ గుండు సుధారాణి.

### వరల్డ్ టాయిలెట్ డే సందర్భం గా

### ఏర్పాటు చేసిన ర్యాలీ నీ

### ప్రారంభించిన మేయర్ కమిషనర్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ నగరాన్ని ఆరోగ్య నగరంగా తీర్చిదిద్దడమే ధ్యేయం నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. బుధవారం వరల్డ్ టాయిలెట్ డే (నవంబర్ 19)ను పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో సెప్టిక్ ట్యాంక్, పబ్లిక్ టాయిలెట్ నిర్వాహకులు శానిటేషన్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పాల్గొని ఉత్తమ సేవలు అందించిన సెప్టిక్ ట్యాంక్, పబ్లిక్ టాయిలెట్ నిర్వాహకులను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భం గా సెప్టిక్ ట్యాంక్ శుభ్రత పై ప్రజలలో అవగాహన కోసం సెప్టిక్ ట్యాంక్ నిర్వాహకులు ఏర్పాటు చేసిన ర్యాలీ నీ మేయర్ కమిషనర్ లు సంయుక్తం గా ప్రారంభించారు. అంతకు ముందు ఏర్పాటు చేసిన సమావేశం లో మేయర్ మాట్లాడుతూ సమగ్రం గా బహిరంగ మల మూత్రాల విసర్జన రహిత నగరం గా తీర్చిదిద్దడానికి కృషి చేయడం జరుగుతుందని ఇందు కోసం చట్టం లో సూచించిన విధం గా ప్రతి 3 సం. ఒకసారి తప్పని సరిగా ఇంటి లో ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ సైతం సెప్టిక్ ట్యాంక్ ను శుభ్ర పరచుకోవాలనీ ఇందు కోసం గతం లో అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఆస్కి) వారి సహకారంతో హన్మకొండ లోని ఆదర్శ కాలనీలో ప్రయోగాత్మకం గా చేపట్టి విజయవంతం అయ్యామని ప్రజలు బహిరంగంగా మల మూత్ర విసర్జనకు చేయకుండా పబ్లిక్ టాయిలెట్స్ ను వినియోగించుకోవాలని




సేకరించిన మలాన్ని అమ్మవారి పేట లో గల ఎఫ్ ఎస్ టి పి కి తరలిం చబడుతుందని మేయర్ అన్నారు. సెప్టిక్ ట్యాంక్ నిర్వాహకులు ఏర్పాటు చేసిన ర్యాలీ బల్దియా ప్రధాన కార్యాలయం నుండి కాకతీయ మెడికల్ కళాశాల వరకు బైక్ ర్యాలీ కాకతీయ మెడికల్ కళాశాల నుండి ఖాజీపేట వరకు కొనసాగింది. ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ చంద్రశేఖర్ సి ఎం హెచ్ ఓ డా. రాజారెడ్డి ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఎం హెచ్ ఓ డా. రాజేష్ సానిటరీ సూపర్ వైజర్ లు గోల్కొండ శ్రీను నరేందర్ భాస్కర్ తో పాటు సూపరిండెంట్ దేవేందర్ ఆస్కీ ప్రతినిధి రాజ్ మోహన్ రెడ్డి సానిటరీ ఇన్స్పెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

# యువత రాజకీయాల్లో రాణించాలి

### ప్రజా ప్రతినిధులుగా ఎదగాలి.

### స్థానిక సమస్యలపై పోరాడాలి.

### యువతే దేశానికి వెన్నెముక.

### బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు

### గంట రవికుమార్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

బుధవారం హంటర్ రోడ్ సత్యం కన్వెన్షన్ హాల్ లో వరంగల్ పార్లమెంట్ బీజేవైఎం కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం బీజేవైఎం వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎర్రగొల్ల భరత్ వీర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కుండే గణేష్, మాజీ శాసనసభ్యులు మార్తనేని ధర్మారావు, బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే యువశక్తి కలిగిన దేశం మన భారతదేశం, యువత రాజకీయాల్లో రాణించడం అనేది సమాజానికి చాలా ముఖ్యం, ఎందుకంటే వారు దేశ భవిష్యత్తును ప్రభావితం చేయగలరు. యువత తమ అభిప్రాయాలను ఏర్పరచుకోవడం, విద్యార్థుల సమస్యలపై, నిరుద్యోగులకు బాసటగా, ప్రజా సమస్యలపై అవగాహన కలిగి ఉండటం, మరియు చురుగ్గా రాజకీయ ప్రక్రియల్లో పాల్గొనడం ద్వారా ఇది సాధించవచ్చని అన్నారు. కాంగ్రెస్ అడ్డగోలు హామీలు ఎన్నికల్లో గెలవాలని కాంగ్రెస్ అడ్డగోలుగా హామీలు ఇచ్చిందని, ఆ హామీలను ప్రాక్టికల్‌గా అమలు చేసే పరిస్థితి లేదని గంట రవికుమార్ స్పష్టం చేశారు. ఆదాయ వనరులు పెంచుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వైఖరితో రాష్ట్రానికి రావాల్సిన పెట్టుబడులు ఇతర రాష్ట్రాలకు తరలి వెళ్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీర్ఘకాలిక లక్ష్యాలతో యువత రాజకీయాల్లోకి రావాలని, ఎన్నికలప్పుడే కష్టపడితే రాజకీయాల్లో రాణించలేమని చెప్పారు. ప్రజాప్రతినిధులకు హాలీడేస్ ఉండవని, నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటేనే ప్రజలు ఆదరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్, వరంగల్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, హన్మకొండ జిల్లా బీజేవైఎం అధ్యక్షులు పిట్టల భరత్ బీజేవైఎం రాష్ట్ర, జిల్లా పదాధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## బీజేపీ సీనియర్ కార్యకర్తకు వైద్య చికిత్స నిమిత్తం

### వాక్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం

### అందించిన డాక్టర్ వన్నాల వెంకట రమణ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ జిల్లాకు చెందిన సీనియర్ బీజేపీ నాయకురాలు బండి సుజాత భర్త బండి నగేష్ కి ఇటువలా కాలుకి శాస్త్ర చికిత్స జరగగా, ఈ విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి వారి వైద్య ఖర్చుల నిమిత్తం వాక్ ఫౌండేషన్ ద్వారా 12000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించిన వాక్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి – బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ. డాక్టర్ వన్నాల వెంకటరమణ సోదరుడు డాక్టర్ వన్నాల అరవింద్ కుమార్ స్థాపించిన వాక్ సమైక్య ఫౌండేషన్ ద్వారా గత 16 సంవత్సరాల నుండి పేదల సహాయం కొరకు స్థాపించి, సుమారు 600 పై చిలుక కుటుంబాలకు వర్ధన్నపేట నియోజకవర్గం లోని పలు గ్రామాలలో నెలకు 10 కిలోల ఉచిత బియ్యం, ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, వారి కంటి చూపు కొరకు ఆపరేషన్లు చేయించడం జరిగింది. అంతేకాకుండా తల్లిదండ్రులను కోల్పోయిన అనాధ పిల్లలు, పేద పిల్లలు చదువుల కొరకు ఆర్థిక సహాయం, ప్రభుత్వ పాఠశాలలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ, అనారోగ్యం తో ఉన్న పేదవారికి వారి చికిత్స కొరకు ఆర్థిక సహాయం వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది.




## వైరా ఎమ్మెల్యే చొరవ ఆర్మీ జవాన్ భార్యకు ఉద్యోగం

**నీలగిరి వార్త వైరాబీ/**

ఇటీవల కాలంలో కాశ్మీర్ సరిహద్దులలో ప్రమాదం శాతం వైరా నియోజకవర్గం సూర్య తండా కి చెందిన ఆర్మీ జవాన్ మరణించడంతో వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే రామ్ దాస్ నాయక్ ఆర్మీ జవాన్ భార్యకు అతను చనిపోయిన టైంలో అతని ఇంటికి వచ్చి పరమాశించి నువ్వు భయపడవద్దు నేనున్నా నీకు జవాన్ భార్య హామీని నెరవేర్చేందుకు నువ్వు ఏమి బాధపడొద్దు అని మా ప్రభుత్వం తరఫున నీకు ఉద్యోగం ఇప్పిస్తానని హామీ ఇచ్చాడు స్వయంగా ఆర్మీ జవాన్ భార్య భానోత్ రేణుకకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఇచ్చిన హామీని నెరవేర్చుకున్నారు. జవాన్ కుటుంబం ఆదుకునేందుకు కలెక్టర్ తో స్వయంగా మాట్లాడి జవాన్ భార్య బానోతు రేణుకకు ఉద్యోగం కల్పించారు. ఎమ్మెల్యే చూపిన చొరవకు తండావాసులు, జవాన్ కుటుంబ సభ్యులు, ధన్యవాదాలు తెలిపారు.



## వైరా మున్సిపాలిటీ సమస్యలు పరిష్కరించాలి బీ సిపిఎం

**నీలగిరి వార్త వైరాబీ/**

వైరా మున్సిపాలిటీ లో నెలకొన్న వైరా ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం వైరా డివిజన్ డిమాండ్ చేసింది .బుధవారం డివిజన్ సమస్యలను డివిజన్ కార్యాలయంలో జరిగిన ముఖ్య సమావేశంలో ఈ మేరకు .తీర్మానించారు. వైరా డివిజన్ కార్యదర్శి , భుఖ్య వీరభద్రం ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని పెద్ద ఎత్తున ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని అధికారులు హెచ్చరించారు.



## కొనిజర్ల లో రోడ్డు ప్రమాదం వ్యక్తి మృతి

**నీలగిరి వార్త వైరాబీ/**



కొణిజర్ల మండలం లోని పల్లిపాడు-వైరా జాతీయ రహదారిపై ఊప్పుడు మిల్లు వద్ద మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో అతనికి తీవ్ర గాయాలు అక్కడ పడి ఉండడంతో అటువైపు పోతున్నవాళ్లు 108 కి ఫోన్ చేస్తే అంబులెన్స్ రావడం జరిగింది ,వెంటనే అతన్ని అంబులెన్స్ ఎక్కించి ఖమ్మం, ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వ్యక్తి చికిత్స పొందుతూనే మరణించినట్లు.వైద్యులు తెలిపారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# రోటరీ క్లబ్ సహకారంతో కుట్టు శిక్షణ పొందిన మహిళలకు

## కుట్టు మిషన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాగరాజు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హన్మకొండ జిల్లా ఐనవోలు మండల పరిధిలోని కక్కిరాలపల్లె గ్రామాల్లో ఇచ్చిన హామీ మేరకు, కుట్టు శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందిన పలువురు మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేస్తానని చెప్పిన వాగ్దానాన్ని నేడు అమలు చేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు రోటరీ క్లబ్ వారి సహకారంతో మొత్తం 10 కుట్టు మిషన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ కక్కిరాలపల్లె గ్రామాల్లో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రం ద్వారా మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించడం ఆనందకరమని చెప్పారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ రోటరీ క్లబ్ సహకారంతో 10 కుట్టు మిషన్లను పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా కుటుంబాభివృద్ధి, గ్రామాభివృద్ధికి దోహదం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలతో గ్రామాల పురోగతికి కట్టుబడి ఉంటామని ఎమ్మెల్యే నాగరాజు హామీ ఇచ్చారు. అలాగే రోటరీ క్లబ్ సహాయంతో వర్ధన్నపేట నియోజకవర్గంలో విద్యార్థులకు బంక్ బెడ్స్, పిల్లలకు ఆట వస్తువులు తదితర వంటివి రోటరీ ద్వారా చేయూతనందించామన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు కోరే చంద్రమౌళి, గణేష్ కుమార్, హరినాథ్, కుమారస్వామి తో పాటు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక సంక్షోభంలోను అమలవుతున్న సంక్షేమ పథకాలు

పేదలపాలిట పెద్ద దిక్కుగా నిలిచిన సీఎం సహాయనిధి.

పార్టీలకు అతీతంగా చెక్కులను పంపిణీ చేస్తున్నాం.

62 మంది లబ్ధిదారులకు రూ.42 లక్షల చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాయిని.

వరంగల్ హీరో నీలగిరి వార్త.

గత పాలకుల హయాంలో జరిగిన ఆర్థిక సంక్షోభం వల్ల ప్రజలు ఇబ్బంది కలగకూడదని సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో జాప్యం చేయడం లేదని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం రోజున నగర మేయర్ గుండు సుధారాణి గారితో కలిసి 11 వ మరియు 29 డివిజన్ వరంగల్ మండలానికి చెందిన 31 మంది లబ్ధిదారులకు రూ. 42,59,096/-ల కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను మరియు మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. సహాయం అని కోరి క్యాంపు కార్యాలయం వచ్చిన ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా సీఎం సహాయనిధి,ఇతరత్రా సహాయం అందిస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. గతంలో పర్సంటేజ్ లేకుంటే పనులు కాకపోయేవి కానీ పారదర్శకంగా ప్రజా ప్రభుత్వంలో పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు,మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు లబ్ధిదారుల కుటుంబసభ్యులు పాల్గొన్నారు.



# మేకల అక్షయ్ కుమార్ పై ఆరోపణలు అవాస్తవం

11వ డివిజన్ రంగంపేట కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి వివరణ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బుధవారంరోజున వివిధ దినపత్రికలలో ప్రచురితమైన వార్త పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల సంఘం నాయకుడు మేకల అక్షయ్ కుమార్ విద్యారణ్య ప్రభుత్వ మ్యూజిక్ డ్యాన్స్ కళాశాల ప్రిన్సిపాల్ నాడ్గొడ సుధీర్ కుమార్ ని బెదిరించి డబ్బులు ఫర్నిచర్ బిల్డింగ్ మరమ్మత్తు పనుల కాంట్రాక్ట్ అడిగాడనే విషయం అవాస్తవమని, రంగంపేట ప్రాంతంలోని పూర్వ ప్రభుత్వ మహిళా వృత్తి విద్యా కళాశాలలో చెట్ల నరికివేత, తరలింపు చట్టప్రకారం నిబంధనలమేరకే జరిగిందని ఈ విషయంపై సమాచారలోపంతో మేకల అక్షయ్ కుమార్ ప్రిన్సిపాల్ సుధీర్ కుమార్ పై చెట్ల నరికివేత, తరలింపు గురించి జిల్లా ఫారెస్ట్ అధికారికి, మట్టెవాడ పోలీస్ స్టేషన్ యందు ఫిర్యాదులు చేసాడని, ఆ ఫిర్యాదుల నేపథ్యంలో ప్రిన్సిపాల్ అవగాహన లోపంతో విద్యార్థి నాయకుడు అక్షయ్ కుమార్ పై నిరాధారమైన ఆరోపణలతో ఫిర్యాదు చేసారని, ఇరువురి మధ్య అవగాహనలోపంతో ఈ ఫిర్యాదులు జరిగాయని బుధవారం రోజున ప్రిన్సిపాల్ సుధీర్ కుమార్, అక్షయ్ కుమార్ లు ఇరువురూ తమ పరస్పర అంగీకారంతో ఫిర్యాదులు ఉపసంహరించుకుంటున్నట్లు ఇరువురు పెద్దమనుషులు చిన్న, సురేందర్ సమక్షంలో సంబంధిత మట్టెవాడ పోలీసులకు తెలిపారని, ఈమేరకు విద్యార్థి నాయకుడు మేకల అక్షయ్ కుమార్ పై ప్రిన్సిపాల్ చేసిన ఆరోపణలు అవాస్తవమైనవని, నిరాధారమైనవని స్థానిక 11వ డివిజన్ రంగంపేట కార్పొరేటర్ విజయలక్ష్మి బుధవారంరోజున పత్రికా ప్రకటనను విడుదల చేశారు.



# ఘనంగా మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ 108 జన్మదినాన్ని పురస్కరించుకొని వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని దేశాయిపేట గ్రామంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగినది జన్మదిన సందర్భంగా పూలమాలలు వేసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోవడం జరిగినది ఏదైతే భారతదేశం లో అనగారిన వర్గాలకు అండగా నిలిచిన మహనీయురాలు భారతదేశంను అన్ని విభాగాల్లో అగ్ర భాగనా నిలిపిన రాజకీయ దక్షితురాలు ఇందిరాగాంధీ అని కార్యక్రమ ముఖ్యఅతిథిగా విచ్చేసిన అయూబ్ కొనియాడారు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఇందిరా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని తెలంగాణలోని ఆడపడుచులందరికీ కోటి చీరలు పంచాలని చెప్పి నిర్ణయించుకోవడం శుభపరిణామము మొదటి విడుదల పల్లె ప్రాంతంలోని మహిళా సోదరీమణులకు. మలివిడతగా పట్టణ ప్రాంత మహిళా సోదరీమణులకు కోటి చీరలు పంచాలి అని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న ధర్మీల రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క కి ఉత్తంకుమార్ రెడ్డి కి రాష్ట్ర మంత్రి వర్గానికి కృతజ్ఞతలు తెలపడం జరుగుతుంది . కాంగ్రెస్ పార్టీ ఆనాడు స్వర్గీయ ఇందిరాగాంధీ వారి కుమారుడు రాజీవ్ గాంధీ వారి మనవడు రాహుల్ గాంధీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై అహర్నిశలు కృషి చేయడం బలహీన వర్గాల ఇండ్లలో వెలుగు కాంతిరేఖలను నింపడం కాంగ్రెస్ పార్టీ యొక్క ముఖ్య ఉద్దేశం రానున్న రోజుల్లో బడుగు బలహీన వర్గాల కోసం బృహత్తరమైన కార్యక్రమాలు ఎన్నో తీసుకొని ప్రజల కోసం మమేకమై ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేస్తారని చెప్పి ఆశిస్తూ ఇందిరాగాంధీ ఆశయాలకు అనుగుణంగా ప్రతి కార్యకర్త అనుసరించాల్సిన అవసరం ఉందని చెప్పరు మొహమ్మద్ అయూబ్ పిలుపునియ్యడం జరిగినది . ఈ కార్యక్రమాన్ని డివిజన్ అధ్యక్షులు బొట్ల ప్రసాద్ ఆధ్వర్యంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జన్ను ప్రసన్న, గిన్నారం రాజు , చెన్ను ఆదామ్, సుధాకర్, ప్రమీల, శ్రీనివాస్, రాజశేఖర్, నూతన్ బాబు, బొట్ల నితిన్ తదితరులు పాల్గొన్నారు.



# విశ్వ ఆయుర్వేద పరిషత్ వరంగల్ విభాగం ఆధ్వర్యంలో

## ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బుధవారం 8వ జాతీయ ఆయుర్వేద దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ శ్రీ ఎర్రబెల్లి ప్రదీప్ రావు. బుధవారం విశ్వ ఆయుర్వేద పరిషత్ వరంగల్ విభాగం ఆధ్వర్యంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం శంభునిఎట ప్రాంతంలో మాధవ హాస్పిటల్ లో డాక్టర్ రాజగోపాల్, మహేష్, జి రాము నిర్వహించిన ధన్వంతరి జయంతి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ శ్రీ ఎర్రబెల్లి ప్రదీప్ రావు గారు సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ సంప్రదాయ వైద్య విధానమైన ఆయుర్వేదం భారతీయ సంస్కృతి యొక్క మూలస్తంభం అని,ఆధునిక యుగంలో ఆరోగ్య పరిరక్షణలో ఆయుర్వేదం మరింత ప్రాధాన్యం సంతరించుకుంటోందని, ఈ జ్ఞానం ప్రజల ఆరోగ్యానికి చేరువయ్యేలా ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. మాధవ హాస్పిటల్ డాక్టర్ రాజగోపాల్ దంపతులను శాలువాతో సత్కరించి తదినంతరం డాక్టర్లు, వైద్య నిపుణులు, నిర్వాహకులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ధన్వంతరి ప్రార్థనతో అందరికీ ఆరోగ్యం, ఆయురారోగ్యం కలగాలని కోరుకుంటున్నాం వీరితో పాటు రంగసాయిపేట కాలనీల అధ్యక్షులు కర్నే రవీందర్ డాక్టర్స్ సాంబమూర్తి, అనసూయ ప్రిన్సిపల్, డాక్టర్ సుధా రిటైర్డ్ ఏడి, డాక్టర్ సామిరెడ్డి, డాక్టర్ జ్ఞానేశ్వర్, డాక్టర్ విజయ్ గణేష్ రెడ్డి, డాక్టర్ భాస్కర్, స్థానిక నాయకులు చల్ల మల్ల సత్యనారాయణ, వలుపదాస్ కృష్ణ, వాసుదేవ్, సదానందం, సంపత్, షేర్ల అనిల్ కుమార్, పొడిశెట్టి ప్రసాద్ హరి తదితర స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పై అసత్య ప్రచారాలు మానుకోవాలి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ సారయ్య, మేయర్ గుండు సుధారాణి, కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, గార్లతో కలిసి పాల్గొన్న గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మీడియాతో మాట్లాడుతూ బిల్లా, రంగలు నిన్న వరంగల్, ఆదిలాబాద్ జిల్లాలోని మార్కెట్లను సందర్శించి రైతులపై ముసలి కన్నీరు కారుస్తున్నారని, కాంగ్రెస్ రైతులను మోసం చేస్తున్నన్ని దుష్ప్రచారాలు చేస్తున్నారని కేటీఆర్, హరీష్ రావులపై ఎమ్మెల్యే ఫైరయ్యారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాతి అని, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా ఒక రైతు అని, సీసీఐ వారితో మంత్రి సంప్రదింపులు చేస్తున్నారని తెలిసే మార్కెట్ల పర్యటనలు చేసి మేము పర్యటనలు చేస్తేనే కొనుగోలు చేస్తున్నారని, కాంగ్రెస్ స్పందించిందని అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. స్వయంగా మీ ఇంటి ఆడబిడ్డ కల్వకుంట్ల కవితే మీపై ఆరోపణలు చేస్తూ మీ అక్రమాలపై రోజుకో పేజీ విడుదల చేస్తుందని, ముందు కవిత చేసిన ఆరోపణలపై స్పందించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ఖమ్మంలో రైతులకు బేడీలు వేసిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీది అని, బి.ఆర్.ఎస్ పార్టీ రైతులపై ముసలి కన్నీరు కారుస్తుందని అన్నారు .కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి నువ్వు మగాడివా అంటూ వ్యాఖ్యలు చేశారని, జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కేటీఆర్ కు ప్రజలు బుద్ధి చెప్పారని, పోలీసులపై కూడా కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేశారని, అధికారం పోయిన కేటీఆర్ అహంకారం తగ్గలేదని ఎమ్మెల్యే ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని కేటీఆర్, హరీష్ రావు జిల్లాలలో పర్యటిస్తూ మరోసారి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని, ప్రజలు విజ్ఞులని, రాబోయే అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగిస్తుందని, బి.ఆర్.ఎస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కలెక్టరేట్ సమావేశం మందిరం, వరంగల్ నందు జిల్లా స్థాయి అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలు జిల్లా సంక్షేమ శాఖ అధికారిని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ సత్య శారద ఐఏఎస్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వయోవృద్ధులను ఉద్దేశించి ఈ వయసులో ఎవరు అసహనానికి గురి కావద్దని కుటుంబంలో సమాజంలో ఉత్సాహంగా వారి సేవలను అందించాలని కోరడం జరిగింది. అలాగే ఆరోగ్యవంతమైన విలువలతో కూడిన సమాజాన్ని నిర్మించడం కోసం ఈ తరం పిల్లలకి వయోవృద్ధుల అనుభవాలని అందించాలని, జిల్లాలో పైలట్ గా చేస్తున్న స్ఫూర్తి కార్యక్రమం గురించి వివరిస్తూ ఆసక్తి కలిగిన వయోవృద్ధులు ఈ కార్యక్రమంలో పాల్గొని వారి జీవిత పాఠాలను పిల్లలకి అందివ్వాలని కోరారు. ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిలో దరఖాస్తులు ఎక్కువగా ఉండడంతో వయో వృద్ధుల కొరకు ప్రత్యేకంగా ఒకరోజు ప్రజావాణి నిర్వహిస్తున్నామని, అట్టి రోజును వయోవృద్ధులు వినియోగించు కో వాలని సూచించారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి శ్రీమతి బి రాజమణి మాట్లా డుతూ అంతర్జాతీయ వయోవృద్ధుల దినో త్సవం సందర్భంగా వారోత్సవాలు నిర్వహి ంచామని, ఆ కార్యక్రమాలలో వయోవృ ద్ధులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వయోవృద్ధులకు అందించే సేవలను వివరించడం జరిగింది. అలాగే వయోవృద్ధులు ఆరోగ్యకరమైన జీవనాన్ని కొనసాగించాలని ఉత్సాహంగా ఉండాలని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ అడ్వకేట్ సురేష్ , తల్లిదండ్రుల పోషణ సంరక్షణ చట్టం గురించి వారికి వివరించి వారికి వచ్చిన సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. ఎవరైనా వయోవృ ద్ధులు డబ్బులు లేక ఇబ్బందులకు గురైతే వారి తరఫున ఉచితంగా కేసు వాదిస్తామని తెలిపారు. అలాగే తల్లిదండ్రులు వారి ఆస్తులను పిల్లలకు గిఫ్ట్ డీడ్ ద్వారా మాత్రమే రిజిస్ట్రేషన్ చేయాలని సూచించడం జరిగింది. ఉచిత న్యాయ సలహాల కోసం 15100 కి సంప్రదించాలని కోరడం జరిగింది. బ్రహ్మకుమారీస్ నుండి సరితా సిస్టర్ మాట్లాడుతూ, నేటి సమాజం ముందుకు వెళ్లాలంటే టెక్నాలజీ మాత్రమే కాకుండా వయోవృద్ధుల యొక్క సహకారం వారి యొక్క జ్ఞానం చాలా అవసరం అని తెలిపారు. ఎవరు ఎలా ఉన్నా వయోవృద్ధులు తమ తమ జీవితంలో ముందుకు వెళ్లాలని సూచించారు. గతాన్ని గుర్తుచేసుకొని బాధ పడకుండా ప్రస్తుతాన్ని ఆనందించాలని కోరారు. వృద్ధాప్యం అనేది రెండవ బాల్యమని, కావున ఎప్పుడు ఆనందంగా సంతోషంగా గడపాలని సూచించారు. జిల్లా వయోవృద్ధుల కమిటీ సభ్యుడు మల్లారెడ్డి మాట్లాడుతూ కలెక్టర్ ఆధ్వర్యంలో వయోవృద్ధుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలపడం జరిగింది. వయోవృద్ధులు తమ గతాన్ని మరిచి ప్రస్తుత జీవనాన్ని సుఖ సంతోశాలతో కొనసాగించాలని కోరడం జరిగింది. తదనంతరం వయవృద్ధులతో ప్రతిజ్ఞ చేపించి, జిల్లాలో మంచి సేవలందించిన వృద్ధులకు జిల్లా కలెక్టర్ అడిషనల్ కలెక్టర్ సన్మానించి వారికి జ్ఞాపిక అందజేయడం జరిగింది. అలాగే వారోత్సవాలలో భాగంగా క్రీడల్లో గెలిచిన వారికి బహుమతుల ప్రధానం చేయడం జరిగింది. అలాగే జిల్లా కలెక్టర్ వయోవృద్ధుల సమస్యల పట్ల ప్రత్యేక దృష్టి సారించి వాటి పరిష్కారం కోసం నిరంతరంగా కృషి చేస్తున్నారని జిల్లా సంక్షేమ శాఖ అధికారినితో, జిల్లా వయోవృద్ధుల కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ ని సన్మానించి జ్ఞాపికను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది, సిడిపిఓలు, సూపర్వైజర్లు, జిల్లా వయోవృద్ధుల కమిటీ సభ్యులు, జిల్లాలోని పలు వయోవృద్ధుల అసోసియేషన్ ప్రతినిధులు వయోవృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



# ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

పలువురు లబ్ధిదారులకు చీరలను అందించి ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభించిన సీఎం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ, ఇతర మంత్రులు. కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయనున్న ప్రభుత్వం అర్హులైన ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలను అందిస్తున్న ప్రభుత్వం తొలి దశలో ఇవాళ్టి నుంచి డిసెంబరు 9 తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం వరకు గ్రామీణ ప్రాంతాల్లో చీరల పంపిణీ. రెండవ దశలో మార్చి 1నుంచి మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం వరకు పట్టణ ప్రాంతాల్లో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేయనున్న ప్రభుత్వం వర్గాలు తెలిపాయి.



# వల్లే కర్రె రాజశేఖర్ కుల దురహంకర హత్య

## తిప్పారపు సురేష్‌కే వి పి ఎస్ జిల్లా కార్యదర్శి

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

కులోన్మాదులుగా వ్యవహరించిన కొందరు వ్యక్తులు అత్యంత అమానవీయంగా ఒక దళితుడిని హత్య చేయడం వెనుక ప్రభుత్వ వైఫల్యం.. పోలీసుల నిర్లక్ష్యం ప్రధాన పాత్ర పోషించాయని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాది నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం ఎల్లంపల్లి గ్రామంలో రాజశేఖర్ అనే దళితుడిని హత్య ఖండిస్తూ కేవీపీఎస్ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి టి.సురేష్ మాట్లాడుతూ దళిత యువకుడు రాజశేఖర్ ను అర్ధరాత్రి కిడ్నాప్ చేసి హత్యకు పాల్పడి అత్యంత దారుణంగా దహనం చేయడం ఘోరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.నెలరోజుల క్రితమే ఈ కేసు వ్యవహారం పోలీసులు దృష్టిలో ఉందని కానీ బాధితుడి కుటుంబాన్నే టార్గెట్ చేసిన పోలీసులు వారిని బెదిరించడం, పెళ్లికి నిరాకరించడం జరిగిందని అన్నారు. వెంకటేష్(అమ్మాయి తండ్రి) మృతుడి ఇంటికి వెళ్లి రాజశేఖర్ ను బయటికి తీసుకు వెళ్లినప్పుడే అతని భార్య పోలీసులకు ఫిర్యాదు చేసిందని, అయినప్పటికీ విచారణలో నిర్లక్ష్యం చేయడం వల్ల రాజశేఖర్ మరణించాడని పేర్కొన్నారు. తమ్ముడు ప్రేమకు సంబంధించి అన్నను ఒకవైపు పోలీసులు వేధించడం,మరోవైపు యువతి తండ్రి హత్యకు పాల్పడడం అత్యంత దారుణం అన్నారు.రాష్ట్రంలో కుల దురహంకార హత్యలు రోజురోజుకీ పెరుగుతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.కుల దురాహంకర హత్య ల పై శాసనసభలో చర్చించి కులాంతర వివాహాల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. పుటికైనా నిందితులను కఠినంగా శిక్షించకపోతే పోలీసు కార్యాలయాలను ముట్టడిoచడానికి కూడా వెనుకాడమని స్పష్టం



చేశారు. రాజశేఖర్ కుటుంబానికి పోలీసులు రక్షణ కల్పించాలని అన్నారు. అదేవిధంగా వారి కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.రాజశేఖర్ భార్య కు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోలీసులు ఇకనైనా దళితులకు రక్షణ కల్పించకపోతే పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ప్రత్యేకంగా కులాంతర వివాహిత రక్షణ చట్టం కోసం నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు కొంపెల్లి సాగర్,జిల్లా సహాయ కార్యదర్శి కండె రాజు,దాసరి కనకేష్,నగర అధ్యక్షుడు పులిపాక సాయికుమార్.నాయకులు కే సుమంత్ గంధం వంశీకృష్ణ,బొల్లి స్వామి, గంగాచారి,తదితరులు పాల్గొన్నారు.

# కోట జూనియర్ కళాశాల విద్యార్థి సాత్విక్ కు రెండవ సిల్వర్ మెడల్

## జాతీయస్థాయి పోటీలకు ఎంపిక
## 51.12 సెకండ్లలో రాణించిన
## కరీంనగర్ యువ స్విమ్మర్
## అభినందించిన కోటా రెసొనెన్స్
## జూనియర్ కళాశాలల చైర్మన్
## డాక్టర్ డి అంజిరెడ్డి

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

యాదాద్రి భువనగిరి జిల్లాలోని న్యూ డైమెన్షన్స్ స్కూల్లో ఈ నెల 16న నిర్వహించిన రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో కరీంనగర్ లోని కోట రెసొనెన్స్ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థి జక్కోజు సాత్విక్ అద్భుత ప్రతిభ కనబరిచి రెండవ సిల్వర్ మెడల్స్ సాధించాడు. ఈ విజయంతో ఈ నెల 30న ఢిల్లీలో జరగనున్న జాతీయస్థాయి స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్ కు సాత్విక్ ఎంపిక కావడం గర్వ కారణమని కోట జూనియర్ కళాశాల చైర్మన్ డాక్టర్ డి. అంజిరెడ్డి తెలిపారు.ఆరు జిల్లాల నుంచి వచ్చిన స్విమ్మర్లు పోటీ పడిన ఈ రాష్ట్రస్థాయి ఈవెంట్‌లో 50 మీటర్ల బ్యాక్ త్రో విభాగంలో మొత్తం 110 మంది స్విమ్మర్లు పాల్గొనగా, సాత్విక్ కేవలం 51.12 సెకండ్లలో ఈ రేస్‌ను పూర్తి చేసి ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకున్నాడు. ఈ ఫలితం అతనికి రెండవ సిల్వర్ మెడల్‌తో పాటు జాతీయస్థాయికి అర్హత తెచ్చిపెట్టిందని డాక్టర్ అంజిరెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా జాతీయ స్థాయికి ఎంపికైన సాత్విక్‌ను అభినందిస్తూ బుధవారం కళాశాల ప్రాంగణంలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల చైర్మన్ డాక్టర్ అంజిరెడ్డి మాట్లాడుతూ "రాష్ట్రవ్యాప్తంగా గట్టి పోటీ ఉన్నప్పటికీ సాత్విక్ చూపిన ప్రతిభ ప్రశంసనీయం. స్విమ్మింగ్ రంగంలో భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధించగల సామర్థ్యం అతనిలో ఉంది. విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకు కోట జూనియర్ కళాశాల ఎల్లప్పుడూ అండగా ఉంటుంది" అని అన్నారు.ఈ విజయానికి కృషి చేసిన కోచ్ శ్రీకాంత్ సంపత్ ల సేవలను ఆయన ప్రశంసించారు. విద్యార్థికి అందించిన శిక్షణ, మార్గదర్శకత అతని విజయంలో కీలక పాత్ర పోషించిందని గుర్తుచేశారు. అభినందన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుదర్శన్ బద్దం నరసింహారెడ్డి




అజయ్ రెడ్డి రమ్య అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని సాత్విక్‌ను అభినందించారు.

# గ్రామీణఉపాధిహామీచట్టానికిఉరి వేస్తున్నకేంద్రప్రభుత్వం

## కేవైసీ పేరుతో 27 లక్షల మంది
## కూలీలను తొలగించిన ప్రభుత్వం
## పేదల పొట్ట కొట్టే ప్రభుత్వ
## చర్యలను వెనక్కి తీసుకోవాలి
## తెలంగాణ వ్యవసాయ కార్మిక
## సంఘం జిల్లా ప్రధాన
## కార్యదర్శి వడ్లరాజు

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

కేవైసీడిజిటలైజేషన్ పేరుతో 27 లక్షల మంది కూలీలను తొలగించడం గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడవటమే వేయడమే,ఉపాధి చట్టాన్ని కాపాడుకోవడానికి గ్రామాలలో ఉద్యమాన్ని చేపట్టాలని తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల రాజు పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం ఉపాధి హామీమౌలికచట్టానికి కొర్రీలు పెడుతూ కూలీలకు100 పని పెట్టే బాధ్యతనుండి తప్పుకో చూస్తున్నదని చెప్పారు. అధికారంలోకి వచ్చిన దగ్గర నుండినేషనల్ మొబైల్ మోనిటర్ రింగ్ సిస్టంతీసు కొచ్చి ఆధార్ కార్డు ఉపాధి జాబ్ కార్డుబ్యాంకు ఎకౌంటు లింకు పేరుతో పేర్లు సరిగాలేవని 7.8 లక్షల జాబు కార్డులనుతొలగించింది. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న బ్యాంకు లను క్లబ్ పేరుతో మూసివేశారు.ఆధార్ కార్డులు కూడాచాలామందికి జనరేట్ కాలేదు వచ్చిన కార్డులలో పేర్లు తప్పులు సరి చేసుకోవడానికి ఆధార్ సెంటర్లు అందుబాటులో లేకపోవడం వంటి వాటి గురించి ప్రభుత్వంమాట్లాడటంలేదు పని ప్రదేశంలో రెండుసార్లు ఫోటోలు ఉదయంసాయంత్రం ఆన్లైన్లో అప్లోడ్ చేయాలనినిబంధన తెచ్చింది కానీ ఆచరణలోఅటవీ ప్రాంతాలు, మారు మూలగ్రామాలుఇంటర్నెట్ సౌకర్యమేలేదు.ఉపాధి సిబ్బందికి కంప్యూటర్ నెట్ సౌకర్యం వంటి కనీస సౌకర్యాలు కూడా అందుబాటులో లేవు. ఫలితంగా పనికి వచ్చినా కూలీలనుఆన్లైన్లో అప్లోడ్ చేయకపోవడం వలన కూలీలు పనికి రావడం లేదని అబద్ధపు ప్రచారం చేస్తున్నారు.చేసిన పనికి వారం రోజుల్లో వేతనాలు చెల్లించాలని చట్టం చెప్తుంటే సంవత్సరాల తరబడి వేతనాలను కేంద్ర ప్రభుత్వం పెండింగ్లో పెట్టింది. వేతనాలు కూడా 30, 50 రూపాయలలోపుమాత్రమే పడుతున్నాయి ఫలితంగా ఉపాధి పనికి పోతే వేతనాలుపడవు రావు అనే ఒక భద్రతభావంప్రజల్లో పెరిగింది. పనులను పరిశీలన చేయడానికి డ్రోన్ యంత్రాలను ప్రభుత్వం తీసుకొచ్చింది. డ్రోన్ సాయంతో ఫోటోలు తీస్తూనే మరొకవైపుఆన్లైన్లో అప్లోడ్ చేయాలని చెప్పటం ఆందోళన కలిగించే అంశం. ఉపాధి హామీచట్టాన్ని ఎత్తివేయాలని చూస్తున్న కేంద్ర ప్రభు త్వానికి సాధ్యం కాకపోవడంతోదొడ్డి దారిన బలహీనపరిచేకుట్రచేస్తున్నది వ్యవ సాయ పనులులేని కాలంలో గ్రామీణ ప్రాంత ప్రజలకు వందరోజుల పనిని ప్రభుత్వం కల్పించాలని నిబంధనను నేరుగార్చడం కోసమే దొడ్డిదారిన ప్రభుత్వం కొత్త నిబంధనలనువముందుకుతెస్తున్నది. పెద్దఎత్తుననిధులకేటాయింపులో కోత



విధించిందిగ్రామీణపేదలురైతాంగానికి ఉపయోగపడే పనులను ఎంపిక చేయకుండా ఎత్తివేసింది. వ్యవసాయ పొలాల అభివృద్ధి పనులను వ్యక్తిగత ఆస్తుల అభివృద్ధికి ఉపయోగపడే పనులను తీసివేసింది అభివృద్ధి పేరుతో అనేక గ్రామాలను పట్టణాలలో కలిపి పనిని తీసివేసింది. తక్షణమే ఈ ఆలోచన నుండి ప్రభుత్వం వెనక్కి రావాలని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో దేశవ్యాప్త ప్రతిఘటనను కేంద్ర ప్రభుత్వం ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాం.

# కేబినెట్లో పంచాయతీ ఎన్నికలు పార్టీపర రిజర్వేషన్లతో జరుపుటకు నిర్ణయానికి నిరసనగా ఈ నేల 21 నుండి పలు ఆందోళనలు

## ఈ నెల 21న అంబేద్కర్
## జ్యోతిబాపులే విగ్రహాలకు వినతి
## పత్రాల సమర్పణ 23న అఖిలపక్ష
## సమావేశం,25 న ధర్నా
## హామీ విస్మరిస్తే అసెంబ్లీనీ జాతీయ
## పార్టీల ఎంపీల ఇండ్లను
## ముట్టడిస్తాం ఢిల్లీని దిగ్బంధిస్తాం
## పొలాస నరేందర్ జిల్లా అధ్యక్షులు
## బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి
## కరీంనగర్-ఉత్తర తెలంగాణ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

పంచాయతీ ఎన్నికలను డిసెంబర్ నెలలో పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు జరుపుటకు సోమవారం రోజున జరిగిన కేబినెట్లో నిర్ణయం తీసుకోవడాన్ని బీసీ సాధికారిత సంఘం వ్యతిరేకిస్తూ వేములవాడ మొదటి బైపాస్ రోడ్డు లోని ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ ఆధ్వ ర్యంలో జిల్లా బీసీ ముఖ్య నేతల సమావేశం జరిగింది. సమావేశంలో బీసీ సాధికారిత సంఘం జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో బీసీలకు స్థానిక ఎన్నికల్లో విద్యా రాజ్యా ంగబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లను కల్పించి తీరుతామని వాగ్దానాలు చేశారని, కార్యక్రమాలు చేపడతామని పొలాస నరేందర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే ఈ నెల 21 న భారత రత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కి మహాత్మా జ్యోతిభా పులే విగ్రహాలను వినతి పత్రాలు సమర్పిస్తామని,23 న అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తామని,25 న పెద్ద ఎత్తున ధర్నా రాస్తా రోకో వంటి ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అసెంబ్లీని జాతీయ పార్టీల ఎంపీల ఇండ్లను ముట్టడిస్తామని రాజీనామాలకు ఒత్తిడి తెస్తామని అవసరమైతే బీసీ జేఏసీ ఆధ్వర్యంలో సామాజిక వేత్తలు కవులు కళాకారులు రచయితలు మేధావులతో ఢిల్లీని దిగ్బంధిస్తామని నరేందర్ అన్నారు. పార్టీ పర రిజర్వేషన్లతో పంచాయతీ ఎన్నికలు జరపాలన్న ఆలోచనను విరమించుకుని అసెంబ్లీ సాక్షిగా అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తానని ప్రధానిని రాష్ట్రపతిని కల్పిస్తానని ఇచ్చిన మాట ప్రకారం ఢిల్లీకి తీసుకెళ్ళి ఒత్తిడి పెంచి డిసెంబర్ 1 నుండి జరుగనున్న పార్లమెంటు సమావేశాల్లో రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో పార్లమెంటును స్తంభింపజేసి బిల్లులు చట్టబద్ధంగా ఆమోదం పొందేలా సిఎం రేవంత్ రెడ్డి కృషి చేయాలని నరేందర్ విజ్ఞప్తి చేశారు.లేని ఎడల తెలంగాణ రాష్ట్ర సాధనలా తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ కొత్తపల్లి



జయశంకర్ సార్,బిందేశ్వరీ మండల్ ప్రసాద్ కమీషన్ స్ఫూర్తితో బీసీ ఉద్యమం ఉధృత మవుతుందని నరేందర్ అన్నారు సమావేశంలో పట్టణ బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు తుపుకారి సత్తయ్య ,ప్రధాన కార్యదర్శి ఇల్లందుల వెంకటేష్, జిల్లా బీసీ సాధికారిత సంఘం నేతలు ఉయ్యాల బూమయ్య గౌడ్,చింతలకోటి రామస్వామి గౌడ్, ముద్రాకోల గణేష్, కనపర్తి సుధాకర్,ఉడుతల లింగయ్య,బుర్ర లక్ష్మి రాజం గౌడ్,. కత్రౌజు ప్రభాకర్, లింగంపల్లి బీంరావ్,ఎండిగే రాజు,అన్నారు శ్రీనివాస్, మ్యాన రాజేష్,కుంభం రవీం దర్,ముద్రాకోలా నర్సయ్య, ముద్రాకోళ లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ మరియు పిఎఫ్ ఐ ఆధ్వర్యంలో వీల్ చైర్స్, బెడ్స్‌కుట్టు మిషన్ల పంపిణీ

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త...**

పీపుల్ ఫర్ ఇండియా వారి సహకారంతో రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో నేడు గర్గుల్ సమీపంలోని పిఎఫ్ఐ సెంటర్ వద్ద వికలాంగ విద్యార్థులకు వీల్ చైర్స్ మరియు బెడ్స్ అదే విధంగా మహిళలకు కుట్టు మిషన్స్ మరియు కంప్యూటర్ నేర్చుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కామారెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్ దినేష్ ప్రత్యేక ఆహ్వానితులుగా టి యు ప్రొఫెసర్ లలిత రోటరీ అసిస్టెంట్ గవర్నర్ జైపాల్ రెడ్డి విచ్చేశారు. అతిథులు మాట్లాడుతూ రోటరీ మరియు పిఎఫ్ ఐ సంయుక్త సహకారంతో వికలాంగ పిల్లలు, మహిళలు మరియు విద్యార్థుల కోసం అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు చేపడుతున్నామని గతంలో కూడా చాలా పంపిణీ చేసామని అదే విధంగా నేడు కూడా వికలాంగ విద్యార్థుల కోసం వీల్ చైర్స్ మరియు బెడ్స్ అదేవిధంగా




మహిళా సాధికారతకై కుట్టుమిషన్లు మరియు రైతులకు టార్పాలిన్ కవర్లు అదేవిధంగా స్కూల్ విద్యార్థులకు కంప్యూటర్ కోర్సులు ఉచితంగా నేర్పిస్తున్నామని దీనివల్ల వాళ్ళు స్వశక్తితో పైకి ఎదగడానికి వీలు కలుగుతుందని గ్రామీణ ప్రాంత పేద మధ్యతరగతి మహిళలకు విద్యార్థులకు సహకారంగా ఉంటుందని తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థినుల కోరిక మేరకు పిఎఫ్ఐ సెంటర్ వద్ద గర్గుల్‌సమీపంలో ఆర్టీసీ రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటుకు కూడా డిఎమ్ దినేష్ అంగీకరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షుడు వై. శంకర్, కార్యదర్శి కృష్ణ హరి రోటరీ సభ్యులు సుధాకర్ మరియు పిఎఫ్ఐ నుంచి అరవింద్ జోసెఫ్ , అనిల్, నవీన్ మహిళలు విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ 27 రోజుల హుండీ ఆదాయం

## రూ 2 కోటి,03 లక్షల,25 వేల,676రూపాయలు.
## (2,03,25,676 రూపాయలు)
## మిశ్రమ బంగారం: 228 గ్రాముల మిశ్రమ వెండి:
## 14 కిలోల 300 గ్రాములు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రాజన్న సన్నిధిలో హుండీ లెక్కింపు నందు కార్యనిర్వహణాధికారి రమాదేవి ఏసీ కార్యాలయ పరిశీలకులు రాజమౌళి ఏఈఓ లు పర్య వేక్షకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు ఎస్పీఎఫ్ మరియు హెూమ్ గార్డు అవుట్సోర్సింగ్ సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చూసారుఇట్టి హుండీ కౌంటింగ్ నందు శ్రీ రాజరాజేశ్వర సేవాసమితి పాల్గొన్నారు ఆలయ అధికారులు సిబ్బంది తదితరులు ఉద్యోగులుపాల్గొన్నారు



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

## బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ
## ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ నియోజకవర్గం కథలాపూర్ మండల గంభీర్ పూర్ గ్రామ బీఆర్ఎస్ నాయకుడు బుస రమేష్ తండ్రి బుస చిన్న గంగా రెడ్డి ఇటీవల అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి వెంట మాజీ ఎంపీపీ రేవతి సీనియర్ నాయకులు మామిడిపల్లి రవి, కిరణ్ రావు, భూమ రెడ్డి, శేఖర్, జవ్వాజి శ్రీనివాస్, సత్యం, సాగర్ రావు, గండి తిరుపతి, గంగాధర్, కిరణ్, రామాంజనేయులు, దశ గౌడ్, ముజీబ్, రాజు తదితరులు ఉన్నారు.



# ఇందిరా గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు మార్కెట్ కమిటీ అధికారులు ఇచట కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్బంగా ఘనంగా నివాళులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన కామారెడ్డి తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి.కామారెడ్డి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో దివంగత భారతదేశపు మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.. ఈ ఈ సందర్భంగా గడ్డం ఇందుప్రియ మాట్లాడుతూ.. దేశ అభ్యున్నతి కోసం చేసిన అపూర్వ సేవలను దేశ నిర్మాణంలో ఆమె పాత్ర అమోఘమైందని..ప్రజల సంక్షేమమే ఆమె రాజకీయ జీవితం యొక్క ప్రధాన ధ్యేయమైందని అన్నారు. ఇందిరా గాంధీ నాయకత్వంలో జాతీయ భద్రత బలోపేతం కావడంతో పాటు, వ్యవసాయ రంగం సహా పలు కీలక రంగాల్లో భారతదేశం స్వావలంబన దిశగా అడుగులు వేసిందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు,ఉర్దొండ రవి,పంపరి శ్రీనివాస్, శంకర్ రావు, చాట్ల వంశీ, సాయిబాబా, సలీం,గడ్డమీది మహేష్, మామిళ్ళ రమేష్,పిట్ల రాములు,రంగ రమేష్,నర్సోళ్ళ మహేష్, ఇమ్రాన్, కిరణ్, నిరంజన్,పందు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



# యాభై వేల ఆశ చూపి యాభై ఆరు వేల మోసం

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**




యాభై వేల ఆశ చూపి యాభై ఆరు వేల మోసపోయిన ఘటన మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో జరిగింది. మందమర్రి ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతు కేరళ లక్కీ డ్రాలో లాటరీ వచ్చిందని సైబర్ నేరగాళ్లు వలలో చిక్కున్న బాధితుడి నుండి పలుమార్లు కొంత కొత్తగా యాభై ఆరు వేల రూపాయలను తీసుకున్నట్లు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాజశేఖర్ కేసు నమోదు చేశారు.

# ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్

ఆదేశాల మేరక ఇందిరా గాంధీ జయంతి వేడుకలు.

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి:**

దేశానికి, పేద ప్రజలకు ప్రధానిగా ఎనలేని సేవలు చేశారని ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకట్రాంరెడ్డి, ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా ఇందిరాగాంధీ సేవలను కొనియాడారు. బుధవారం ఎల్లారెడ్డి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారతదేశానికి మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రి గా ఎన్నికై దేశానికి ఎనలేని సేవలు చేసి, దేశవ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల, స్థలాలు, భూమి లేని నిరుపేదలకు భూములు పంచి నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు సంతోష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిబాబా గౌడ్, సుడ సంజీవులు, నాయక సాయిలు, నాగం శ్రీనివాస్, సర్దార్, తదితరులు పాల్గొన్నారు.



# మానాలలో కాంగ్రెస్ పార్టీ లో పెద్ద ఎత్తున చేరికలు

కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన విప్ ఆది శ్రీనివాస్ కార్పొరేషన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల గ్రామంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు,ముదిరాజ్ సంఘ నాయకులు,యూత్ సభ్యులు మహిళా సభ్యులు సుమారు 200 మంది బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలంగాణ యూనియన్ కో ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు..రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు



# రైతు బిడ్డ.. ప్రజా హృదయ విజేత: ఉమ్మన్న గారిమనోహర్ రెడ్డి

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి (నాగిరెడ్డిపేట్)**

నాగిరెడ్డిపేట జడ్పీటీసీ బరిలో మళ్ళీ బీఆర్ఎస్ అభ్యర్థిగా సేవకు సిద్ధం"నేను పదవి కోసం కాదు, పదవి ద్వారా ప్రజా సేవ చేయడానికే వచ్చాను." ఈ మాట ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి వ్యక్తిత్వానికి నిలువెత్తు నిదర్శనం. నిరాడంబరమైన రైతు కుటుంబంలో పుట్టి, ప్రజా సేవనే జీవిత లక్ష్యంగా స్వీకరించి, నేడు ప్రజల గుండెల్లో చెరగని స్థానం సంపాదించుకున్నారు. తొలి గురువు: తండ్రి బాటలో కుమారుడునాగిరెడ్డిపేట్ మండల్ ఆత్మకూరు గ్రామానికి చెందిన మనోహర్ రెడ్డికి ప్రజా సమస్యలతో పరిచయం చిన్ననాటి నుంచే. ఆయన తండ్రి, రైతు దంపతులు రాం రెడ్డి సాయమ్మ ఆశీస్సులతో, తండ్రే తొలి రాజకీయ గురువుగా అడుగులు వేశారు.తండ్రి రాం రెడ్డి గారి ప్రజా సేవ: 1978లో ఉప సర్పంచ్‌గా, 1982లో సర్పంచ్‌గా, ఆ తర్వాత ఎల్లారెడ్డి సహకార బ్యాంక్ డైరెక్టర్‌గా తండ్రి అందించిన నిస్వార్థ సేవ.. మనోహర్ రెడ్డి గారి రాజకీయ ప్రస్థానానికి బలమైన పునాది వేసింది.అంచెలంచెలుగా రాజకీయ ఎదుగుదల: నిబద్ధతకు నిదర్శనంసాధారణ కార్యకర్తగా ప్రయాణం మొదలుపెట్టి, ఒక్కో బాధ్యతను సమర్థవంతంగా మోస్తూ, నేడు నాగిరెడ్డిపేట నియోజకవర్గంలో ఒక బలమైన నాయకుడిగా ఎదిగారు. 1989: నాగిరెడ్డిపేట మండల కాంగ్రెస్ యువజన సంఘం అధ్యక్షుడిగా యువ నాయకత్వం. 1992-98: తాండూర్ కిచ్చెనపేట సహకార సంఘం డైరెక్టర్‌గా రైతులకు సేవ. 2008: జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా కీలక పదవి. 014: ఆత్మకూరు ఎంపీటీసీగా ఘన విజయం, ఆ వెంటనే ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాష్ట్ర స్థాయిలో గుర్తింపు. 2019: నాగిరెడ్డిపేట జడ్పీటీసీగా 2,023 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపు సాధించి, ప్రజల అపారమైన అభిమానాన్ని చాటుకున్నారు. 2019 ఆగస్టు: జడ్పీటీసీల ఫోరం ప్రధాన కార్యదర్శిగా రాష్ట్రంలోని స్థానిక సంస్థల బలోపేతానికి కృషి. 2021 అక్టోబర్ 2 (గాంధీ జయంతి): ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ పార్టీలో చేరిక. మరోసారి సేవకు సిద్ధం: బీఆర్ఎస్ అభ్యర్థిగా రంగంలోకిరాబోయే ఎన్నికల్లో ఎల్లారెడ్డి నియో జకవర్గంలోని నాగిరెడ్డిపేట జడ్పీటీసీ స్థానం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలోకి దిగడానికి పార్టీ అధిష్టానం నుంచి గ్రీన్ సిగ్నల్ లభించింది. "నేను చేసిన సేవకు ప్రజల అభిమానమే నాకు నిలువెత్తు నిదర్శనం. ప్రతి ఓటరి సమస్యలో నేను తోడుగా ఉంటాను. గ్రామాల అభివృద్ధి, ప్రజల శ్రేయస్సే నా లక్ష్యం. మరోసారి జడ్పీటీసీగా సేవ చేసే అవకాశం కల్పించాలని కోరుకుంటున్నాను." అని మనోహర్ రెడ్డి ధృడంగా చెబుతున్నారు.రైతు బిడ్డగా పుట్టి, ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుని, ప్రజా నాయకుడిగా ఎదిగిన ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి కి మరోసారి విజయాన్ని అందించి, నాగిరెడ్డిపేట అభివృద్ధికి బాటలు వేద్దాం అని తెలియజేశారు.



# పార్టీ పరంగా ఇచ్చే 42 శాతం బిక్షం మాకద్దు

ఎన్నికలు నిర్వహించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాం.

రిజర్వేషన్లు కొలిక్కి రాకుండా స్థానిక ఎన్నికలు నిర్వహించద్దు.

బీసీ జేఏసీ ఆధ్వర్యంలో పూలే కి వినతి పత్రం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం వద్దనున్న మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి వినతి పత్రం అందజేసిన బీసీ జేఏసీ నాయకులు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీల పరంగా ఇచ్చే 42 శాతం రిజర్వేషన్ల భిక్ష మాకద్దు.కాగ్రెస్ పార్టీ సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలన్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాం. బీసీ లను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెపుతాం.బీసీలకు మొదటి ముద్దాయి కాంగ్రెస్, రెండవ ముద్దాయి బీజేపీ. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి కుమ్మక్కై బీసీ రిజర్వేషన్ల అమలు జరగకుండా కుట్ర చేస్తున్నాయి.కిషన్ రెడ్డి పంచాయితీ ఎన్నికలు నిర్వహించాలని ఢిల్లీలో డిమాండ్ చెస్తే రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అమలు చేస్తున్నారని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసి ఢిల్లీకి తీసుకెళ్లాలి,కిషన్ రెడ్డి బాధ్యత తీసుకొని మోడీ తో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు.తెలంగాణ రాష్ట్రంలో రెడ్ల రాజ్యం రావాలని ఎన్నికలు నిర్వహిస్తున్నారని దీనిని యావత్ బీసీ సమాజం వ్యతిరేకించాలన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పార్లమెంట్ లో ఆమోదం పొందేలా చేసి రాజ్యంగా సవరణ ద్వారా 9వ షెడ్యూల్ లో చేర్చాలని త్వరలో ప్రారంభం అయ్యే పార్లమెంట్ సమావేశాల లోపు చట్టబద్ధత తీసుకురావాలని లేనిపక్షంలో లక్షలాది మందితో పార్లమెంట్ ముట్టడి చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు నీల నాగ రాజు, కుంబాల లక్ష్మన్ యాదవ్,సాప శివ రాములు, కొత్తపల్లి మల్లన్న,రాజీవ్, మంజుల,రాజేందర్,రమేష్,అజీజ్,శ్రీకాంత్,మల్లేష్,ప్రకాశ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ వైశ్య జాతి ఖ్యాతి ఖండాంతరాలకు

ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సెంటర్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉప్పల శ్రీనివాస్ గుప్తా నియామకం

రాష్టానికి దక్కిన అరుదైన గౌరవం

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఐవీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడికి అగ్ర పీఠం

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో, సామాజిక సేవారంగంలో క్రియాశీల పాత్ర పోషిస్తున్న ప్రముఖ నాయకులు ఉప్పల శ్రీనివాస్ గుప్తాకి అరుదైన గౌరవం దక్కింది. అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ సెంటర్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఆయన నియమితులయ్యారు. ఇప్పటికే తెలంగాణ పీసీసీ ప్రధాన కార్యదర్శిగా, ఐవీఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా విశేష సేవలందిస్తున్న శ్రీనివాస్ గుప్తా కి ఈ ఉన్నత పదవి దక్కడం రాష్ట్రానికి దక్కిన గౌరవంగా చెప్పవచ్చు.జాతీయ స్థాయి నుండి అంతర్జాతీయ వేదికకు...ఉప్పల శ్రీనివాస్ గుప్తా గారు కేవలం రాజకీయ నాయకుడిగానే కాకుండా, తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్‌గా, ఐవీఎఫ్ జాతీయ కార్యదర్శిగా వివిధ హోదాల్లో పనిచేసి తనదైన ముద్ర వేశారు. నిస్వార్థ సేవా నిరతి: సారథ్యంలో అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్, పేద ఆర్యవైశ్య విద్యార్థులకు, ముఖ్యంగా సివిల్స్ అభ్యర్థులకు ఆర్థిక సహాయం అందిస్తూ అండగా నిలుస్తోంది. ప్రభుత్వంతో సమన్వయం: ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు ఆమోదం తెలిపినప్పుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం ద్వారా, వైశ్యుల సంక్షేమం కోసం ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి ఆయనకున్న సంకల్పాన్ని చాటుకున్నారు.సెంటర్ వర్కి ంగ్ ప్రెసిడెంట్ పాత్రకు ప్రపంచవ్యాప్తంగా వైశ్య సమాజం యొక్క ఐక్యత, సంక్షేమం కోసం పాటుపడే అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలో సెంటర్ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి అత్యంత కీలకమైనది. ఈ పదవి ద్వారా, శ్రీనివాస్ గుప్తా ఇకపై వైశ్యుల సామాజిక, ఆర్థిక, విద్యాపరమైనా తెలంగాణ నుండి ఒక నాయకుడు ఈ స్థాయిలో ఎదగడం యువతకు, వర్తక వర్గానికి స్ఫూర్తిదాయకం.పార్టీలకు అతీతంగా, వైశ్య సమాజానికి చేస్తున్న ఆయన సేవలు, నిరంతర కృషికి గుర్తింపుగా ఈ పదవి లభించింది. ఉప్పల శ్రీనివాస్ గుప్తా నాయకత్వంలో అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ తన లక్ష్యాలను మరింత బలంగా ముందుకు తీసుకువెళ్తుందని ఆయన అభిమానులు ఆశిస్తున్నారు.



# సెల్ పాయింట్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా కోనమ్మగారి రాము ఏకగ్రీవం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో బుధవారం జరిగిన సెల్ పాయింట్ అసోసియేషన్ ఎన్నికలలో నూతన అధ్యక్షుడిగా కోనమ్మగారి రాము ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినదిప్రధాన కార్యదర్శిగా పబ్బా ప్రవీణ్ ఉపాధ్యక్షులుగా అంబటి మహేష్ నేరెళ్ళ సాయి కోశాధికారిగా నాగుల వెంకటేశం మరియు సంయుక్త కార్యదర్శులుగా తాటికొండ శ్రీనివాస్ చేపూరి ప్రణవ్, సాదిక్, బత్తిని సంతోష్ లను మరియు కార్యవర్గ సభ్యు లుగా ఏదిగా తిరుపతి డెబ్బెటి సంతోష్,సాయి సురేందర్ షఫీ పెంట రాజు సలహా దారులుగా మంచల శ్రీనివాస్, సిరిపురం శ్రీనివాస్, యెల్ల మల్లేశం లను ఎన్నుకోవడం జరిగింది

# కల్వకోట లో బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



వేములవాడ నియోజకవర్గం మేడిపల్లి మండలం కల్వకోట గ్రామంలో రఫాహాద్ సతీమణి మెహరున్నిస గుండెపోటు తో మృతి చెందగా ఆర్ఎంపి వైద్యులు మొహమ్మద్ భూరాన్ సతీమణి రహీంబీ అనారోగ్యం తో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట మండల అధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు లక్ష్మీరాజం,ఆది రాజన్న, నెల్లుట్లప్రభాకర్,అజిత్ రావు, రాజేశ్వర్ రెడ్డి, మకిలి దాసు, రవీందర్ రావు, గాజీ పాషా,ఆది రెడ్డి , రాజేందర్, కృష్ణ,రవి,జలపతి రెడ్డి, మహేష్, తదితరులు పాల్గొన్నారు

# ఇందిరా గాంధీ సేవలు చిరస్మరణీయం - మంత్రి వివేక్

కలెక్టర్ కుమార్ దీపక్ ను సన్మానించిన మంత్రి వివేక్..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

ఇందిరా గాంధీ 108వ జయంతి వేడుకలను బుధవారం మంచిర్యాల జిల్లా కిష్టంపేట గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు నివాళులు అర్పించారు కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం అని అందులో ఇందిరాగాంధీ రూపొందించిన సంక్షేమ, ఆర్థిక కార్యక్రమాలను మంత్రి గుర్తుచేశారు. మహిళా సాధికారతకు మార్గదర్శకురాలైన ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం అని పేర్కొన్నారు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం కోసం కృషి చేసినందుకు చెన్నూరు కాంగ్రెస్ నాయకులు మంత్రి వివేక్ కు గజమాలతో ఘనంగా సత్కారం నిర్వహించారు. అనంతరం కార్యకర్తలు బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకుని విజయోత్సవ వేడుకలు జరుపుకున్నారు. తదుపరి, కిష్టం పేటలోనే కోటి మంది మహిళలకు కోటి చీరల పంపిణీ అనే విస్తృత కార్యక్రమంలో మంత్రి వివేక్ పాల్గొన్నారు. ఎస్.హెచ్ జీ మహిళలకు చీరలను అందజేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ పథకాలను అమలు చేస్తోందని అన్నారు.

**కలెక్టర్ కుమార్ దీపక్ ను సన్మానించిన మంత్రి వివేక్..**

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ లను కార్మిక శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి సన్మానించారు. జల్ సంచయ్ జన్ భాగిదారి జాతీయ అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ సన్మానించి మంత్రి వివేక్ శుభాకాంక్షలు తెలిపారు. చెన్నూరు ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో అభివృధి పనుల పై జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి సమీక్ష సమావేశం నిర్వహించారు. చెన్నూరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృధి పనులపై పురోగతి జరగాల్సిన పనుల పై అధికారులను వివరాలు అడిగి మంత్రి వివేక్ తెలుసుకున్నారు.



# రైతు క్షేమం లాభమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

చాగల్లు మండలం లో ఎన్టీఆర్ కళ్యాణ మండపం వద్ద బుధవారం అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ నిధులు విడుదల కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వర రావు . ఈ కార్యక్రమంలో ఆర్టీవో రాణి సుస్మిత ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ నియోజకవర్గ పరిశీలకులు గొర్రెల శ్రీధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ.. రైతే రాజు, దేశానికి వెన్నెముఖ్య అన్న నినాదంతో దేశ ప్రజల కోసం నిరంతర కృషి చేస్తున్న గౌరవ ప్రధాని నరేంద్ర మోడి , రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రైతు సంక్షేమమే ప్రధమ లక్ష్యం అన్నారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యానికి ముగింపు పలుకుతూ, అన్నదాత సుఖీభవ–పీఎం కిసాన్ సాయంతో రైతుల జీవనోన్నతికి కొత్త దిశ చూపుతున్న ప్రస్తుత ప్రభుత్వం రైతు క్షేమమే మా ప్రభుత్వ ధ్యేయం అని మరోసారి స్పష్టం చేస్తోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతు కుటుంబాలకు సాగు వ్యయాల కోసం ఆర్థిక సహాయం అందించేందుకు అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రతి అర్హత కలిగిన రైతు కుటుంబానికి రూ. 20,000/– వార్షిక ఆర్థిక సహాయం అందిస్తారు. ఇందులో యజమాని రైతు కుటుంబాలకు రూ. 20,000/– లో, రూ. 6,000/– కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం, రూ. 14,000/– రాష్ట్రప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా అందిస్తుంది. పిఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పధకం రెండవ విడత– లో బాగంగా కొవ్వూరు నియోజకవర్గానికి రూ. 998.30 లక్షలు అందజేశారు. కొవ్వూరు మండలానికి చెందిన 4940 మంది రైతులకు రూ. 334.02 లక్షలు, చాగల్లు మండలానికి చెందిన 5463 మంది రైతులకు రూ. 364.89 లక్షలు, తాళ్లపూడి మండలానికి చెందిన 4481 మంది రైతులుకు రూ. 299.39 లక్షలు రైతుల ఖాతాలో



జమచేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దిపట్ల శివరామకృష్ణ సురపనేని చిన్ని, , బిజెపి జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, మాజీ ఏఎంసి ఆళ్ళ హరిబాబు, తెలుగు రైతు అధ్యక్షులు తాళ్లూరి హరిచంద్ర ప్రసాద్, సర్పంచ్ ఎండ్లపల్లి ఉమా రజిని, జనసేన పార్టీ గంట కృష్ణ, సొసైటీ అధ్యక్షులు బోలిన శివ నాగేంద్ర, మద్దిపాటి రాఘవులు, అబ్బూరి సీతారామాంజనేయులు, కరటూరి సతీష్, బొడ్డు కేశవ, తాళ్లూరి శ్రీను, నందిగం వీర వెంకట సత్యనారాయణ, బిజెపి మండల అధ్యక్షుడు తాలూరి ప్రసాద్, అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ చాగల్లు మండలం ఏవో వేణు గోపాల్ కొవ్వూరు మండలం ఏవో. గంగాధర్ . జెపిఈ వరలక్ష్మీ రైతులు కూటమి నాయకుడు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిది కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

ముఖ్య అతిథిగా విప్ అది శ్రీనివాస్ మాట్లాడుతూ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వేములవాడ అర్బన్ కి రూరల్ పట్టణ పరిధి లోని ముఖ్యమంత్రి సహానిధి,కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ ముఖ్య అతిథిగా హాజరై అర్హులైన వేములవాడ అర్బన్ మండలానికి చెందిన 19 రూరల్ మండలానికి చెందిన 15 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి,అర్బన్ మండల్ల పరిధిలో 23 మంది లబ్ధిదారులకు 9 లక్షల 10 వేల,పట్టణ పరిధిలో 27 మంది లబ్ధిదారులకు 12 లక్షల 87 వేలు,రూరల్ పరిధిలో 27 మంది లబ్ధిదారులకు 09 లక్షల 97 వేల రూపాయల చెక్కులను పంపిణీ చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజలకు అనేక పథకాలు అమలు చేస్తున్నారు దేశం కోసం ఇందిరమ్మ తన ప్రాణ త్యాగం చేశారు. రాష్ట్రంలో వారు అమలు చేసిన పథకాలు నేటికి అలాగే అమలు అవుతున్నాయి ఇందిర గాంధీ అలోనలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన చేస్తున్నారు ఆనాడు ఇచ్చిన హామీలు అమలు చేస్తూ ముందుకు పోతున్నాం అని ఆది శ్రీనివాస్ తెలిపారు ఇచట కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల కోసం పాలించిన నాయకులు వైయస్ రాజశేఖర్ రెడ్డి, జగన్

**మార్కాపురంనవంబర్ 18.**

**నీలగిరి వార్తా ప్రతినిధి.**

వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 104,108 కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు సేవ చేశారని, అదే బాటలో వైయస్ జగన్ రెడ్డి పేదల వైద్య విద్య, వైద్యం కోసం 17 మెడికల్ కళాశాలలను తీసుకువచ్చిన పేదల పక్షపాతి అని నియోజకవర్గ ఇన్చార్జి అన్నా రాంబాబు,వైఎస్ఆర్ సీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వెన్నా హనుమారెడ్డి,నెల్లూరు పార్లమెంట్ పరిశీలకులు జంకే వెంకటరెడ్డి అన్నారు. మార్కాపురం మండలం గోగులదిన్నె (కందివారిపల్లి) లో వైసిపి మండల కన్వీనర్ పోరెడ్డి చెంచిరెడ్డి అధ్యక్షతన వైఎస్ఆర్ సీపీ కోటి సంతకాల ప్రజా ఉద్యమం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసం గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కళాశాలలను రాష్ట్రానికి మంజూరు చేయి ంచి అందులో 5 కళాశాలలు నిర్మాణం పూర్తి చేయించారని, అయితే చంద్రబాబు స్వార్థంతో తన వారి కోసం వాటిని ప్రైవేట్ పరం చేసేందుకు కుట్రపన్నడం దారుణమని మండిపడ్డారు. పీపీపీ విధానాన్ని ప్రజలు వ్యతిరేకిస్తున్నా చంద్రబాబు ప్రైవేటీకరణ దిశగా జీఓలు తేవడం దారుణమన్నారు. కేవలం రూ.5 వేల కోట్లతో కళాశాలలను ఈ విద్యా సంవత్సరానికి



సిద్ధం చేసేందుకు అవకాశం ఉన్నా ఆదిశగా కూటమి నాయకులు ఆలోచన చేయడంలేదని మండిపడ్డారు. ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్పరం చేయడం చంద్రబాబుకు అలవాటేనని, తన అనుంగులుకు విద్యపై పెత్తనం ఇచ్చేందుకే ప్రైవేట్ పరం చేస్తున్నాడన్నారు. ఈ కార్యక్ర మంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్య కర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సనుగుల కిష్టంపేట గ్రామలలో బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్మెడ

బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



చందుర్తి మండలం సనుగుల గ్రామానికి చెందిన గొట్టే పరిమళ ఎండి మౌలానా లు ఇటీవల మరణించగా ఇరువురి బాధిత కుటుంబాలను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి గౌరవ చల్మెడ లక్ష్మీనరసింహారావు బుధవారం సాయంత్రం పరామర్శించారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపి భరోసా నింపారు. వారి వెంట మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు డప్పుల అశోక్, ఏనుగుల శ్రీనివాస్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి ఇస్మాయిల్, లింగంపల్లి రాజం, ఎండి హైమద్ పాషా, గొట్టే శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

**చందుర్తి మండల కిష్టంపేట గ్రామంలో**

చందుర్తి మండల కిష్టంపేట గ్రామంలో అంబిరి లింగం ఇటీవల విద్యుత్ షాకు గురై మరణించగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య సీనియర్ నాయకులు నరేష్, గోపాల్, రమేష్, ఇస్మాయిల్ తదితరులు ఉన్నారు.

# గ్రంథాలయంలో ఘనంగా మహిళ దినోత్సవం

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు : కొవ్వూరు ప్రధమ శ్రేణి శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవంలో భాగంగా గ్రంథాలయ శాఖ అధికారి కె సుగుణ కుమారి ఆధ్వర్యంలో బుధవారం మహిళా దినోత్సవం" మరియు" మహిళా సాధికారత " కార్యక్రమం నిర్వహించారుఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ భావనరత్నకుమారి హాజరయ్యారు ముందుగా ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్న కుమారి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి పదంలో నడుస్తున్నారు అని, ఇందిరాగాంధీ లాంటి మహిళలను మనం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మహిళలు సర్వతోముఖాభివృద్ధి చెందినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుంది అని తెలియజేశారు. ఏ దేశంలో మహిళలు ఆర్థిక,రాజకీయ,సామాజిక, స్వవలంభనం, కలిగి ఉంటుందో ఆ దేశం అభివృద్ధి పదంలో పయనిస్తుందని తెలియజేశారు. ఎందరో ఆదర్శవంతమైన మహిళా నాయకులను ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. ఉపాధ్యాయురాలు చెరుకూరి వెంకట శివ కుమారి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గ్రంథాలయాన్ని ఉపయోగించుకుని ఎందరో మహిళా దేశ నాయకుల జీవితాలు పుస్తకాలు గ్రంథాలయంలో ఉన్నాయని వాటిని చదివి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలియజేశారు. విచ్చేసిన అతిధులకు గ్రంథాలయ అధికారి కే సుగుణ కుమారి చిరు సత్కారం చేశారు. విద్యార్థులకు జూనియర్స్ మరియు సీనియర్స్ విభాగాలలో ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగినది. సుమారు 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# క్లీన్ అండ్ గ్రీన్ పై శిక్షణ కార్యక్రమం

కొవ్వూరు : గ్రామాలలో పారిశుద్ధ్యం మెరుగుతో పాటు పచ్చదనాన్ని అభివృద్ధి చేయాలని ఎంపీపీ కాకర్ల నారాయుడు అన్నారు.

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు పట్టణంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ లకు ఉప సర్పంచ్ లకు, పంచాయతీ కార్యదర్శులకు, బుధవారం మండల స్థాయిలో మండల పరిషత్ కార్యాలయం నందు బుధవారం క్లీన్ అండ్ గ్రీన్ విలేజస్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు శిక్షణ కార్యక్రమము నకు రిసోర్స్ పర్సన్స్ గా ఎంపీడీఓ టి. బి వి రమణ మరియు కె బాల నాగు శిక్షణ ఇచ్చారు. పరిసరాలు పరిశుభ్రత ప్లాస్టిక్ నివారణ పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. శిక్షణ కార్యక్రమమునకు మండల పరిషత్ అధ్యక్షులు కాకర్ల నారాయుడు , జడ్పీటీసి సభ్యులు బొంత వెంకట లక్ష్మి ఎంపీడీఓ టి. బి. వి రమణ గ్రామ సర్పంచ్ లు ఉప సర్పంచ్ లు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు....




# ప్రణాళికల తయారీ పై వెలుగు సిబ్బందికి శిక్షణ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : కొవ్వూరు పట్టణంలో మండల సమాఖ్య కార్యాలయంలో ఏపియం కె నిర్మల కుమారి ఆధ్వర్యంలో బుధవారం కొవ్వూరు,నల్లజర్ల,దేవరపల్లి, సీతానగరం,పెరవలి , ఐదు మండలాలకు సంబంధించి వెలుగు సిబ్బందికి 2026 – 27 సంవత్సర వార్షిక ప్రణాళిక శిక్షణ తరగతులు నిర్వహించారు. ముఖ్య అతిథిగా డిపిఎం సంపత్ కుమార్ హాజరై ప్రాజెక్ట్ సిబ్బందికి పలు సూచనలు చేశారు గ్రామ శాఖ అధ్యక్షులతో కలిసి సిబ్బందిని సమన్వయ పరుచుకునే వార్షిక ప్రణాళికలు రూపొందించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమానికి 5 మండలాల వెలుగు ప్రాజెక్ట్ సిబ్బంది ఏపీఎం సి సి లు ఎంఎస్ఏ లు ఎల్ సి లు పాల్గొన్నారు.



# మహిళలు పారిశ్రామిక వేత్తలుగా మారాలి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మహిళలు అంత ఔత్సహిక వ్యాపార వేత్తలుగాను, పారిశ్రామిక వేత్తలు గాను తయారు చేసేందుకు ప్రభుత్వం అవసరమైన నిధులు సమకూర్చడం, నిర్వహణ విషయాల పై అవగాహన కల్పిస్తూ జిల్లా పరిశ్రమల కేంద్రం జి.ఎం వాణిధర రావు తాళ్లపూడి మండలం వెలుగు కార్యాలయం లో మహిళ సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఏ.పి.ఎం మంగాయమ్మ అద్వర్యం లో నిర్వహించిన ఈ సదస్సు లో జి.ఎం మాట్లాడుతూ, ఆహార ప్రాధాన్యత కలిగిన వ్యాపారాలకు 1 నుండి 10 లక్షల రూపాయల వరకు సబ్సిడీ రుణాలు అందించే అవకాశం ఉందని, కుటీర పరిశ్రమల స్థాపన, నిర్వహణకు అవసరమైన విధానాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల ప్రతినిధి సూర్య ప్రకాష్, డి.ఆర్.పి. రాజశేఖర్ వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రంధాలయంలో మహిళ దినోత్సవం వేడుకలు

**కొవ్వూరు నీలగిరి వార్తాపదినిది**

తాళ్లపూడి శాఖా గ్రంధాలయం నందు 58వ జాతీయ గ్రంధాలయ వారోత్స వాల లో భాగంగా 6 వ రోజు మహిళా దినోత్సవం మరియు మహిళా సాధికారకతపై చర్చ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . గ్రంధాలయ అధికారి ఏ. నరేష్ అద్వర్యం లో చేపట్టిన ఈ కార్యక్రమాలకు అధ్యక్షులు గా జెడ్పి హై స్కూల్ పి.డి జి.ధనలక్ష్మి, శ్రీ విజేత స్కూల్ అసిస్టెంట్ ఎం.కరుణశ్రీ లు వ్యవరించారు. ముందుగా మహిళా దినోత్సవం సందర్భంగా ఇందిరా గాంధీ జయంతి సందర్భంగాచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మహిళా సాధికారిక పై అతిధులు ఉపన్యాసం చేశారు. ఈ నేపథ్యం లోనే విద్యార్థినీ లకు ముగ్గులు పోటీలు, మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించారు.



# పైడిమెట్టలో ఇందిరాగాంధీ జయంతి

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి భారతదేశపు ఉక్కుమహిళ ఇందిరాగాంధీ జయంతి మండల పరిషత్ బేసిక్ ప్రాథమిక పాఠశాల పైడిమెట్టలో బుధవారం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు దున్నా దుర్గారావు ఇందిరాగాంధీ గురించి వివరిస్తూ, ఇందిర గాంధీ భారత దేశపు ఏకైక మహిళా ప్రధానమంత్రి. వరకు వరుసగా 3 పర్యాయాలు ప్రధానమంత్రిగా పనిచేశారు. భారత దేశపు తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ ఏకైక కుమార్తె. నెహ్రూ మొదటిసారి ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు ప్రధానమంత్రి కార్యదర్శిగా జీతం లేకుండా పని చేశారు. ఆమె ధైర్యం, సమయస్ఫూర్తితో తీసుకొనే నిర్ణయాలు ఆమెను చాలా కాలం ప్రధాన మంత్రిగా ఉండేలా చేసింది.

